శ్రీ కామాక్షీ దేవ్యైనమః

గౌరవులు, ఆంధ్రులు, చంద్రవంశ క్షత్రియులు

అనెడి

బలిజ వంశేతిహాసము

గ్రంథకర్త. :

"దీపక్" పత్రికాధిపతులు

ఆలందూరు రాజమన్నారునాయుడు

గారిచే రచింపబడినది

1951

[వెల 2—8—0

ప్రభాత ప్రెస్
ముంగమూరువారివీధి - నెల్లూరు.

ఈ గ్రంథమున కాధారములగు ఇతర గ్రంథములు.

1. శ్రీమద్భాగవతము
2. విష్ణుపురాణము
3. వాయుపురాణము
4. బ్రహ్మాండపురాణము
5. మనుచరిత్రము
6. వసుచరిత్రము
7. నరసభూపాలీయము
8. నరపతి విజయము
9. రామరాజీయము
10. పారిజాతాపహరణము
11. శ్రీకృష్ణరాయవిజయము
12. ప్రౌఢప్రబంధకవిచరిత్రము
13. తంజావూరు చరిత్రము
14. మైసూరి చరిత్రము (బక్యానల్ దొర - 1 భా.)
15. మధుర చరిత్రము (2 వ భా.)
16. ఉత్తర ఆర్కాడుజిల్లా చరిత్రము (1 వ భా.)
17. కర్నూల్ చరిత్రము
18. కర్నల్ మెకంజీ ఇండియన్ రివ్యూ
19. రాబర్టు స్యూయల్ గ్రంథము
20. వైలర్ గ్రంథము
21. మధుర డిస్ట్రిక్టు కోర్టుమ్యాన్యుయల్
22. తంజావూరు డిస్ట్రిక్టు కోర్టుమ్యాన్యుయల్
23. ఏషియాటిల్ జర్నల్సు
24. ది గవర్నమెంట్ సెన్సెస్ మ్యాన్యుయల్ (1890 సం. అక్టో.)
25. 1901 సం॥ సెన్సెస్ మ్యాన్యుయల్
26. సదాశివ మహారాయల తామ్రశాసనములు నెం. 17.
27. దేవనహల్లిలో దొరికిన శాసనములు

మున్నగున వెన్నియో ఆధారములుగా నున్నవి.

అభిప్రాయము

అనార్ష వైష్ణవమత ఖండనాది గ్రంథకర్తలు
బ్రహ్మశ్రీ మామిడిపూడి లక్ష్మీకాంతశర్మగారు
(శ్రీదుర్గా ప్రసాదానంద)

బలిజ వంశేతిహాస ప్రశంస.

ఆర్యమహాశయులారా! విమర్శకులారా!


చంద్రవంశీయాంధ్ర క్షత్రియకులతిలకులైన మహారాజరాజశ్రీ ఆలందూరు రాజమన్నారునాయుడుగారు వ్రాసిన ఈ "బలిజ వంశేతిహాసము" అను గ్రంథము ప్రశంసింపఁదగినది. ఏలనన ప్రస్తుతము తమ తమ జాత్యుత్కృష్టతను చాటుకొనుచున్నవారు కొందరు అక్షరజ్ఞానమే లేనివారై, చంద్రవంశీయాంధ్ర క్షత్రియులగు బలిజలను గౌరవులను శూద్రులని చెప్పుచున్నారు. మరికొందరు సత్యమును తెలిసియు పక్షపాతవాతప్రేరిత ధూళిధూసరిత నయనులై పైమార్గమునే యనుసరించుచున్నారు. ఇట్టి సమయమున దాదాపు 30, 40 గ్రంథములన్ను, పురాణములను, శాసనములను చక్కగా పరిశీలించి వ్రాయఁబడిన ఈగ్రంథము ప్రశంసింపదగినదియే యగుచున్నది.

ఈ గ్రంథమువలన సూర్య చంద్ర వంశ క్షత్రియులగు విక్రమార్కుఁడు మున్నగు మహాచక్రవర్తులు ఆంధ్రులేయనియు, ఏసుక్రీస్తు జన్మించుటకు 2803 సంవత్సరములకు అనగా నేటికి 4753 సంవత్సరములకు పూర్వమే "బలిజలు" అను రాజవంశ సంతతివారు రాజ్యపరిపాలనము

చేయుచుండిరనియు; ఈ బలిజవారికి జాతకర్మ, నామకరణ, ఉపనయన, అగ్నికార్య, వివాహ, ఔపాసనాదులు కలవనియు, అవి వేదోక్తములే యనియు, తెలియుచున్నది. కాని ఈకాలమున నట్టివేవియు జరుగుచుండుటలేదు. యజ్ఞోపవీతములు కలవనియు తెలియుచున్నది. ముఖ్యముగా నీగ్రంథమునుచూచి పఠించి గౌరవులగు బలిజవారు తమయొక్క జాత్యుత్కృష్టతను తెలుసుకొన్నవారై చెప్పబడినవిధి ననుసరింతురుగాక. విమర్శకులకు, చరిత్ర పరిశోధకుల కియ్యది సహాయకారి యగును.

శ్రీమద్విక్రమ సింహపురి
25—12—1950

ఇట్లు,
మామిడిపూడి లక్ష్మీకాంతశర్మ.



ఉపోద్ఘాతము

శ్లో॥ యస్యాః స్మరణమాత్రేణ
సిద్ధిర్భవతి శాశ్వతీ।
చిదగ్ని కుండ సంభూతాం
కామాక్షీంతాం నమామ్యహమ్॥

శ్రీ కామేశ్వరీ కామేశ్వరులయొక్క విలాసమనఁదగు సమస్తబ్రహ్మాండంబులందును మేటియగు ఈబ్రహ్మాండమునందీ భూలోకనమునగల ఖండములయందు శృతిస్మృతి పురాణేతిహాసాదులచేతను, ప్రాచ్యవిజ్ఞానులచేతను, ఇపుడు పాశ్చాత్య విజ్ఞానులచేతను నిష్పక్షపాతముగ చెప్పఁబడిన గొప్పతనమునుకల ఈభరతఖండము భగవన్మహిమను ప్రసాదించుచున్నది. ఈ భరతఖండమున నివసించు మనయొక్క పూర్వులనుగూర్చి తెలుపునవి పురాణములు. ఆపురాణములనేకము లీకాలమున ముద్రింపబడియేయున్నవి. ఆ పురాణములవలన కొందరు బ్రాహ్మణులనియు, కొందరు విశ్వబ్రాహ్మణులనియు, కొందరు సౌరాష్ట్ర బ్రాహ్మణులనియు, కొందరు సూర్య, చంద్రవంశ క్షత్రియులనియు, కొందరు దేవాంగులనియు, కొందరు వేదోక్త కర్మానుష్ఠాతలగు వైశ్యులనియు, మరికొంద రుత్తమ వెలమలనియు, తెలియఁబడుచున్నారు. వీరు తమ తమ ఉచ్ఛస్థితిని చెప్పుకొనుచున్నారు.

కాని చంద్రవంశ క్షత్రియులలోచేరిన బలిజలయొక్క చరిత్ర విమర్శగా నింతవరకు నెవ్వరును వ్రాయలేదు. అథవా ఉన్నను అవి సందేహములను కలిగించుచున్నవి. కాని సందేహములను పోగొట్టుటలేదు. విజ్ఞానశూన్యులగు కొందరు వీరిని శూద్రులనియు, సేవకావృత్తిచేయువారనియు చెప్పుచున్నారు. ఆవిషయమును ఖండించుటయే నాముఖ్యోద్దేశ్యము.

అరవజిల్లాలయందు బలిజవారిని వడుగర్ (అనగా తెనువారు) అనియు, గారవులు అని పిలుచుచున్నారు. మధుర, తంజావూరు నాయకులు లేక బలిజరాజులయొక్క సంతతి క్షత్రియజాతియందుచేరిన కాశ్యపగోత్రీయులనియు, విజయనగరసింహాసనాధిపులగు రాయలుభారద్వాజగోత్రీయులనియు, మిగిలినవారు మహాభారతమున చెప్పఁబడిన కౌరవుల సంతతిలోనివారనియు తెలియవలయును. సత్యము ఈవిధముగానున్నను విజ్ఞానశూన్యులగు కొందరు వారిని క్షత్రియులుకారని చెప్పెదరు. ఆవిధమును తత్ప్రకరణములలో చర్చింపఁబడినది. మిశ్రమజాతివారనియు చెప్పుచున్నారు. అదియు పొసగదు.

నరపతుల వంశావళి.

అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుఁడగు శ్రీమన్నారాయణునకు బ్రహ్మయు, అతనివలన నత్రియు, నతనివలన

చంద్రుడును, ఆయనవలన బుధుడును, క్రమముగా పురూరవుడు, ఆయువు, నహుషుండు, యయాతి, పురు మున్నగువారు జన్మనించిరి. పురువంశీయులగు పాండవులం దొకఁడగు అర్జనుని 83 సంతతి నందమహారాజు. ఆ నందుని తొమ్మిదవ సంతతి చాళుక్యుఁడు. ఆచాళుక్యునకు విజ్జలుడు జన్మించెను.

విజ్జలుని సంతతియందు

|

హెమ్మల రాయలు

|

తాత పిన్నమరాయలు

|

రాఘవ దేవరాయలు

|

పిన్నశౌరి

|

ఆర్వీటి బుక్కరాయలు

|

సింగరాయలు

|

రామరాయలు

|

తిమ్మరాయలు

|

కోదండరాయలు

|

శ్రీరంగరాయలు

|

కోనరాయలు, తిమ్మరాయలు జన్మించి పరిపాలించిరి.

శ్రీకృష్ణరాయల యల్లుడే రామరాయలు, కృష్ణదేవరాయల తమ్ముడు అచ్యుతదేవరాయలు. తంజావూరు చేవప్పనాయుడుగా రీయనవంశములోనివారే. మరియు అచ్యుతప్పనాయుడు, విజయరాఘవులు నాయుడుగార్లును. ఇది నరపతులయొక్క స్త్రీసంతతి.

ఇక పురుషసంతతినిగూర్చి శాసనము ననుసరించి చెప్పుచున్నాడను.

విజయనగర పురుష వంశావళి.

1. శ్రీమన్నారాయణుడు	7. ఆయువు
2. బ్రహ్మ	8. నహుషుడు
3. అత్రి	9. యయాతి
4. చంద్రుడు	10. పురు
5. బుధుడు	11. జనమేజయుడు
6. పురూరవుడు	12. ప్రాచీనవాక్

13. శర్యాతి
14. అహంయాతి
15. సార్వభౌముడు
16. జయత్సేనుడు
17. అరాజు
18. మహాబాహు
19. అయుతాన్యధా
20. అక్రోధనుడు
21. దేవాతిధి
22. ఋచకుడు
23. ఋత్సరాజు
24. అనరణ్యుడు
25. దృషుడు
26. జనమేజయుడు
27. దుష్యంతుడు
28. పృథుడు
29. భూమన్యు
30. సుహోత్రుడు
31. అస్తి
32. నికుంభుడు
33. అజమీఢుడు
34. సంవరుడు
35. కురు
36. విదూరథుడు
37. అనశ్వుడు
38. పరీక్షిత్తు
39. భీమసేనుడు
40 ప్రతీపుడు
41. శంతనుడు
42 విచిత్రవీర్యుడు
43. పాండురాజు
44. అర్జునుడు
45. అభిమన్యుడు
46. పరీక్షిత్తు
47. జనమేజయుడు
48. శతానీకుడు
49. సహస్తుడు
50. అశ్వమేధజయుడు
51. నిజక్రతువు
52. ఉద్దరుడు
53. సిద్ధరథుడు
54. శుచిరథుడు

55. సుషేణుడు
56. సునీతి
57. నృచక్షు
58. నలుడు
59. పారిప్లవుడు
60. ఖనయువు
61. మేధావి
62. నృపుంజయుడు
63. తుర్వసు
64. బృహద్రథుడు
65. సుదర్శనుడు
66. శతానీకుడు
67. దుర్దముడు
68. విహీనరుడు
69. దండపాణి
70. నిమి
71. క్షేమకుడు
72. రిపుంజయుడు
73. ప్రద్యోతనుడు
74. పాలకుడు
75. విశాఖయూపుడు
76. అజకుడు
77. నందివర్ధనుడు
78. శిశునాగుడు
79. కాకవర్ణుడు
80. క్షేమధర్ముడు
81. క్షేత్రకుడు
82. విధారకుడు
83. ధర్మకుడు
84. అజయుడు
85. నందివర్ధనుడు
86. మహానంది
87. శిశునాగుడు
88. మహాపద్ముడు
89. మౌర్వ
90. వారిరాజు
91. అశోకవర్ధనుడు
92. సుయశుడు
93. సంగీతుడు
94. శాలీశుకుడు
95. సోమశర్మ
96. సంతానవాహి

97. బృహద్రథుడు
98. పుష్యమిత్రుడు
99. అగ్నిమిత్రుడు
100. దేవభూతి
101. కణ్వుడు
102. వసుదేవుడు
103. భూమిామిత్రుడు
104. నారాయణుడు
105. సుదర్శనుడు
106. కృష్ణుడు - ఆంధ్రుడు
107. శాంతకర్ణి
108. పౌర్ణమాసి
109. లంబోదరుడు
110. శిబిలికుడు
111. మేఘస్వాతి
112. అంశుమంతుడు
113. అనిష్టకర్మ
114. అలేయ
115. సతలకుడు
116. ప్రబలసేనుడు
117. సునందుడు
118. చకోరుడు
119. శివఖ్యాతి
120. పురీమార్గ
121. శివశ్రవ
122. శివస్కంధుడు
123. యజ్ఞుడు
124. విజయుడు
125. చంద్రబీజుడు
126. సుబలుడు
127. ద్రుముడు
128. శిసునంది
129. సుయశోనంది
130. ప్రవీరకుడు
131 పుష్యమిత్రుడు
132. నందమహారాజు
133. చాళుక్యుడు
134. విజ్జలరాజు
135. విజయదేవుడు
136. విష్ణువర్ధనుడు
} చాళుక్యుని పుత్రులు

చాళుక్యుని పుత్రులలో నొకడగు విజ్జలరాజు వంశము.

విజ్జలరాజు
|
1. వీరహేమ్మాలుడు
|
2. తాతపిన్నమరాజు
|
3. సోమదేవుడు
|
4. రాఘవదేవుడు
|
5. పిన్నశౌరి
|
6. బుక్కరాజు
|
7. రామభద్రుడు
|
8. కోదండరాముడు
|
9. శ్రీరాముడు
|
10. రామరాజు (శ్రీకృష్ణదేవరాయలయల్లుడు)

చాళుక్యుని పుత్రులందొకడగు

1. విష్ణువర్ధనుని వంశము

2. అనుమహారాజు

3. నృసింహదేవుడు

4. రామదేవరాయలు

5. ప్రతాపరాయలు

6. జంబుకేశ్వరరాయలు

(ఈతనికి సంతతిలేదు అందువలన తమ్ముడు తిమ్మరాయలే పట్టమునకు వచ్చెను)

7. తిమ్మరాయలు

8, ఈశ్వరరాయలు

9. నరసింహరాయలు

10. తిమ్మరాయలు, 11, వీరనరసింహరాయలు, 12. కృష్ణదేవరాయలు, 13. అచ్యుతరాయలు, 14. రంగదేవరాయలు (7 వ ప్రకరణమును చూడుడు)

తంజావూరును పాలించిన చేవప్పనాయుడు, అచ్యుతప్పనాయుడు, రఘునాథనాయుడు, విజయరాఘవులునాయుడు నున్నారునాయుడు, చెంగమలదాసనాయుడు, అనువారు శ్రీకృష్ణదేవరాయ. అచ్యుతదేవరాయలయొక్క వంశమందలివారు. మధుర, తిరుచునాపల్లి వారగు 1. విశ్వనాథనాయుడు, 2. కుమారకృష్ణప్పనాయుడు, 3. పెద్దివీరప్పనాయుడు, 4. విశ్వనాథనాయుడు, 5. లింగప్పనాయుడు, 6. విశ్వనాథనాయుడు, 7. ముద్దుకృష్ణప్పనాయుడు; 8. ముద్దువీరప్పనాయుడు, 9. తిరుమలనాయుడు, 10. ముద్దుఅళగిరినాయుడు, 11. చొక్కనాథనాయుడు, 12. ముద్దులింగప్పనాయుడు, 13. రంగకృష్ణముద్దువీరప్పనాయుడు, 14. మంగమ్మగారు, 15. విజయరఘునాథ చొక్కలింగనాయుడు, 16. మీనాక్షమ్మగారు, 17. బంగారుతిరుమలనాయుడు, 18. విజయరఘునాథనాయుడు అను వీరుకూడ పైవారికి సంబంధించినవారే.


ఈ పైన చెప్పిన నాయుడుగార్లను సంబంధించినవారే లంక యను సిలోన్ ద్వీపము నందలి ఖండిలో రాజ్యము చేసిన పెదకృష్ణప్పనాయుడుగారియొక్క బావమరదియగు 1. విజయభూపాల మహారాజుగారు, 2. కొండలమహారాజుగారు, 3. అంగదాంకిత మహారాజుగారు. 4. రాజాధిరాజ మహారాజుగారు, 5. విక్రమ లేక కీర్తిసింహమహారాజుగారు. వీరుగానున్నారు.


తిరువాదిలో సబ్ రిజిస్ట్రారుగను, రాజపేట పట్టా దారుగను నుండినట్టి శ్రీ మహారాజా త్యాగసింహాళ మహారాజుగారును ఖండి రాజవంశమందలివారని తెలియుచున్నది.

ఈ గ్రంథమున నేవైన లోపములున్నచో తెలుపగలందులకై విమర్శకులను కోరుచున్నాడను. వాటిని ద్వితీయ ముద్రణమునచేర్చి ముద్రించెదను.

ఇట్లు, విద్వజ్జనవిధేయుడు,

ఆలందూరు రాజమన్నారునాయుడు.





గ్రంథకర్త

ఆలందూరు రాజమన్నారునాయుడు

శ్రీ

శ్రీ కామాక్షీ దేవ్యై నమః

"బలిజవంశేతిహాసము"

మొదటి ప్రకరణము

బలిజవారు ఆంధ్రులనియును. గౌరవులనియును, చంద్రవంశ క్షత్రియులనియును పేర్కొనబడుదురు.

బలిజ వంశోత్పత్తి వివరణము

శ్రీమద్భాగవతమున నవమ స్కంధము 22 అధ్యాయము, 45-వ శ్లోకము.

శ్లో॥ క్షేమకం ప్రాప్యరాజానం సంస్థాప్రాప్స్యతివై కాలౌ
అథమాగధ రాజానోభవితారోవదామితే.

భాగవతము నవస్కంధము 23-వ అధ్యాయమునందు
శ్రీశుక ఉవాచ.

శ్లో॥ అనోః సభానరశ్చక్షుః పరోక్షశ్చత్రయ స్సుతాః
సభానరాత్ కాలనరః సృఞ్జయ స్తత్సుత స్తతః ౧

జనమేజయ స్తస్యపుత్రో మహాశీలో మహామనాః
ఉశీనర స్తితిక్షుశ్చ మహామానస ఆత్మజౌ
శిబిర్వన శ్శమిర్దక్షశ్చత్వారోశీ నరాత్మజాః
వృషా దర్భః సువీరశ్చమద్రః కైకయ ఆత్మజాః
శిబేశ్చత్వార ఏవాసం స్తితిక్షోశ్చరుశద్రథః
తతో హేమోఽథసుతపా బలిః సుతపసోఽభవత్
అంగ వంగ కళింగాద్యాః సింహపుండ్రాంధ్రసంజ్ఞితాః
జజ్ఞిరే దీర్ఘ తమసో బలేః క్షేత్రే మహీక్షితః
చక్రుః స్వనామ్నా విషయాన్ షడిమాన్ ప్రాచ్య కాంశ్చతే

తా॥ యయాతి పుత్రుఁడైన అనువునకు సభానరుడు, చక్షుస్సు, పరోక్షుఁడు అనుమూవురు జన్మించిరి. సభానరునకు కాలనరుండును, కాలనరునకు సృంజయుండును, సృంజయునకు పురంజయుండును, పురంజయునకు జనమేజయుండును, జనమేజయునకు మహాశీలుండును, మహాశీలునకు మహామనస్సును జన్మించిరి. మహామనస్సునకు ఉశీనరుండు, తితిక్షువు అనియిరువురు కుమారులు జన్మించిరి. ఉశీనరునకు శిబి, వన, శమి, దక్షుడు అని నలువురు జన్మించిరి. శిబికి వృషాదర్భ, సువీర, మద్ర, కేకయులని నలుగురు జన్మించిరి. తితిక్షువునకు రుశద్రథుఁడును, వానికి హేముఁడును అతనికి సుతపుఁడును, అతనికి బలియును ఉదయించిరి. (బలి

యొక్క క్షేత్రమునందు దీర్ఘతముఁడను, ఋషివలన అంగ, వంగ, కళింగ, సింహళ, పుండ్ర, ఆంధ్ర అను పేరులుఁగల వారు ఆరుగురు జన్మించినవారై ఈ పృథివిని విభజించుకొని తమ తమ దేశములకు తమతమ నామములనుంచిరి. ఆ సమయమునుండి అంగాదిదేశములారని ప్రఖ్యాతి నొందినవి.)

సుతపుఁడను చక్రవర్తికి చిరకాలము సంతతి లేనందున ననేకములగు బలులను, యజ్ఞములనొనరింపగా ఒక్క సుపుత్రుఁడు జన్మించెను. ఆ బలిక్షేత్రమున జన్మించిన అంగ, వంగ, కళింగ, సింహళ, పుండ్ర ఆంధ్రులను వారారుగురును బలిజవారైరి. అన, బలికిః= బలియనువానికి, జః= పుట్టినవారు. "బలేః పుత్రాః=బలిజా; అని. బలిజః సంస్కృత పదము. బలిపుత్రుడైన ఆంధ్రుండు మగధకు రాజాయెను. ఇతని వంశమువారు మహా బల పరాక్రమ సంపన్నులై 460 సంవత్సరములు హిమాచలము, ఉజ్జయని, వంగదేశము ఆనెగొంది అనునవి సరిహద్దులుగా గల దేశమును పరిపాలించు చుండిరి.

మిస్టర్ రాబర్టుస్యూయల్ దొరగారు అనేకములైన శాసనములను విమర్శించి ప్రకటించినదాని ముఖ్యాభిప్రాయమేమన:—

ప్రథమమున ఉత్తరదేశమును ఆంధ్రులు పరిపాలించిరి. మధ్యకాలమునందు ఆంధ్రులను ఓడించి, పరరాజులు

కొందరు పాలించిరికాని, శ్రీప్రకుడను ఆంధ్రరాజు పరమత్ముసందు ఆంధ్రరాజుల చివరి వంశస్థుడైన "పులోమాన్"
లను ఓడించి ఆంధ్ర సామ్రాజ్యమును పునఃస్థాపించెనకాలమునందు ఆంధ్రులు అత్యధికసంఖ్యాకులై యుండిరని
ఈ ఆంధ్రులనే గ్రీకులు "ఆంధ్రియా" అని పిలువబడి"విల్పర్డు" దొర చెప్పుచున్నాడు. ఆంధ్రులకాకాలమందు
చుండిరి. ఈ ఆంధ్రరాజు లందులో రాజ్యముల పాల్పికలక్ష సైన్యమును, సహస్ర గజములును కలవని "ప్లిని"
చినవారి వంశీయులు "భంధువులనియును" వారియొద్దనుండిచెప్పుచున్నాడు. కావున నాంధ్రులు క్రీస్తుకుపూర్వమే ఉచ్చ
ఉధ్యోగస్థులను, సేవకులను "ఆంధ్రభృత్యులు" అనియుస్థితియందుండిరని తెలియుచున్నది.
పిలువబడియుండిరి. ఆంధ్రరాజులు తమ తమ దేశములన్

విభజించి యచ్చటచ్చట ప్రతినిధులుగా తమ తమ బంధు ఆంధ్రరాజుల మూలపురుషుడగు బలియొక్క వంశ
లను ఏర్పరచిరి. చెన్నరాజదానియొక్క ఉత్తరముననున మును గురించియు, ఆంధ్రరాజ్యమును స్థాపించిన శ్రీప్రకుని
ప్రాంతములును, కృష్ణానదికి దక్షిణమునందు చాలవరకున వంశమునుగురించియును, భాగవత, విష్ణు, వాయు, బ్రహ్మాండ
గల దేశము ఆంధ్రులస్వాధీనము నందుండెను. ఆంధ్రరాజు పురాణములందును, బృహత్సంహిత మున్నగు గ్రంథముల
నాణెము లీసమయమునను చూపట్టుచున్నవి. ఈ ఆంధ్రుల యందును, అధికముగాఁజెప్పఁబడినను, అవి యొకదాని
బౌద్ధమతస్థులై యుండిరి. క్రీస్తుశకమారంభమైనకాలమున నొకటి పోలిక లేకయే యున్నవి. ఇపుడు శాసనాధారముల
ఆంధ్రులు మహాబలపరాక్రమ సంపన్నులై యుండిరనియు ననుసరించియు మిస్టర్ "పెర్గూసన్", మిస్టర్ రాబర్ట్సు
కళింగదేశమంతయు ఆంధ్రులకు స్వాధీనమైయుండెననియు "న్యూయల్", మిస్టర్ "విల్పర్డు" మున్నగు ఏషియాటిక్
"ప్లిని" యనెడి యాత్రికుడు చెప్పుచున్నాడు. మిస్టర్ చరిత్రకర్తలువ్రాసిన గ్రంథాధారముల ననుసరించియు నుద
జేమ్సుప్రిన్సిఫ్ దొరవారు వ్రాసిన దానిముఖ్యాభిప్రాయ హరించుచున్నారము.
మేమనగా:—

ఆంధ్రరాజులు 800 సంవత్సరములు గంగానదీతీరమున మహాబలపరాక్రమ శాలురై పరిపాలించుచుండిరి, కోసల రాజులును ఆంధ్రులేయగుదురు. క్రీస్తుకు పిమ్మట 3 వ శతాబ్ద

మాగధుల వంశపరంపర.

రాజుల నామధేయములు   పరిపాలించిన సంవత్సరములు

1. బలి, లేక జలిజ, లేక శుభకరుఁడు. ఇతడు
   క్రీస్తుకుపూర్వము (B. C) 31 నుండి క్రీస్తు
   పుట్టిన 8-వఱకును రాజ్యమేలెను. మిగిలిన

రాజులెల్లరును పరిపాలించిన సంవత్సరములు
క్రీస్తుశకతరువాతయనియే తెలియవలెను.

2. కృష్ణరాజు	...	8-
3. సత్కార్ణున్యుడు	...	10-
4. ప్రణోదసంహారుఁడు	...	28-
5. శివస్వాతి	...	46-
6. సత్కార్ణున్యుఁడు 2	...	64-12
7. లంభోదరుఁడు	...	120-13
8. అభిదాఘుఁడు	...	138-15
9. శంకరుఁడు	...	150-16
10. సత్కార్ణున్యుఁడు 3	...	168-18
11. స్కంధస్వాతి	...	186-19
12. మృగేంద్రుఁడు	...	193-19
13. కుండలస్వాతి	...	196-20
14. స్వాతీకరుఁడు	...	204-20
15. పులోనువిదురుఁడు	...	205-241
16. గోరస్వసుపు	...	241-266
17. హాలరాజు	...	266-271
18. మండలాకారుఁడు	...	271-276
19. పురందరసేనుడు	...	276-281
20. సుందరుఁడు	...	281-284

21. రాజస్వాతి	...	284-284½
22. శివస్వాతి 2	...	284½-312
23. గౌతమీపుత్రుఁడు	...	312-333
24 వశిష్ఠపుత్రుఁడు	...	333-335
25. పులోమదుఁడు	...	335-363
26. శివశ్రీ	...	363-370
27. స్కంధస్వాతి 2	...	370-377
28. యజనుఁడు	...	377-406
29. విజయుఁడు	...	406-412
30. చంద్రకేశుఁడు	...	412-422
31. పులోమాన్	...	422-429

ఈ విధముగా శాసనాధారములచే తెలియుచున్నను, ఆంధ్రరాజులేలిన దేశములలోని నాణెములందుమాత్రము కొన్నింట వశిష్ఠకుమారవాలిబాహువనియును, కొన్నిట "మహీధర కుమార శివాలయ" యనియును మఱికొన్నిటి యందు గౌతమీపుత్రవిద్యావాన్ అనియు, యింకనుకొన్నిట ఇతర నామములను చూపట్టుచున్నవి.

మతము

ఆంధ్రరాజులు ప్రప్రథమమున భౌద్ధమతస్థులైయున్నను పిమ్మట శాక్త, శైవ, వైష్ణవ, మతస్థులైనటుల విమర్శింప తెలియుచున్నది.

ఆంధ్రరాజులు బౌద్ధులైయున్నందుననే అప్పుడప్పు బ్రాహ్మణులకును వీరికిని కలహములు కలుగుచుండెన ఇందుచే దేశమునందు ఐకమత్యము శూన్యమాయెన ఈ సమయమునందే గ్రీకులు, పారశీకులు, మహ్మదీయుల మున్నగువారు ఆంధ్రరాజులపై దండెత్తివచ్చిరి. ఆసమ మున 30 వ తరమువాడగు చంద్రకేశుఁడు రాజైయుండెన ఈ కాలమునందే ఈ దేశమునందలి ముఖ్యగ్రంథములున అనేకపట్టణములును, గుళ్ళు, గోపురములును అన్యమతస్థుల నిర్మూలము చేయబడినవి. ఆకస్మిక రోగములుకలిగి జనుల శమనపురికిం బోవుచుండిరి. సత్కులసంజాతులు పరదేశీయ లైన దుష్టులకు భీతిల్లి యడవులకు బోయిరి. అందువల షుమారు 250 వత్సరములవరకును దేశమున సరియై రాజు లేకపోయెను.

అయినను పులోమాన్ అనంతరపు ఆంధ్రరాజు నామములు తెలియకున్నను, ఆంధ్రవంశీయుడగు మారు రాజుయొక్క సంతతివారగు ఏడుగురు రాజులు మగధదేశము నుండి వచ్చినవారై, యితర దేశముల స్వాధీనపరచుకొని రాజ్యమేలిరని యనేక శాసనములచే తెలియుచున్నది.

ఆ సప్తమహారాజులు నివసించినస్థానములు.

1. ఉజ్జయినిలో విక్రమార్కుని వంశమువారు.
2. పశ్చిమసముద్రతీరమునందు కాలచూర్యులవంశమువాద

3. కళ్యాణనగరమున చాళుక్యవంశమువారు.
4. ఓరుగల్లు నందు కాకతీయ గజపతివంశమువారు.
5. కొండవీటియందు గజపతిరాయవంశమువారు.
6. ఆనెగొందియందు నరసపతిరాయ సంతతివారు.
7. ఓఢ్రదేశమునందు కళింగనగరమందలి కళింగరాజ సంతతివారు.

మరియు నాంధ్రదేశమునందు ఆంధ్రభాషనుభాషించు ట్టి రాజు లనేకులు ''రావు'' అనెడి బిరుదముగల రాజు లును, ప్రస్తుతమున తెలగలనియు, తెనుఁగు వెలమలనియు చెప్పబడుచుండువారును, ఆంధ్ర వంశ మగధరాజ వంశస్థ లనియే తెలియవలెను.

రెండవ ప్రకరణము

విక్రమార్క వంశ చరిత్ర.

మిస్టర్ ''లిత్ బ్రిడ్జి'' అనునతడు రచించిన హిందూ దేశ చరిత్రమువలనఁ దెలియుచున్న ముఖ్యవిషయమేమన ఆంధ్రులందు పేరొందిన విక్రమార్క మహారాజు మాళవ దేశము నందలి ఉజ్జయినీనగరమును పాలించువాడనియే.

విక్రమార్కుని కథలయిన ద్వాత్రింశత్సాలభంజిక కథలయందు విక్రమార్కుఁడు విప్రునకును క్షత్రియ కన్యకకును జన్మించినటులను, రెండువేల సంవత్సరములు

జీవించినట్లును చెప్పబడియున్నది. యీ విషయము మిక్కి
అసంబద్ధము కావున దీనిని విమర్శకులు నమ్మకుందురుగాక

శాసన ప్రమాణములచేతను, ఇతరగ్రంథము
ప్రమానముచేతను విక్రమార్కుఁడు రాజకుమారుడని
మనవలెనే వయోపరిమితి కలిగియుండెననియు తెలియ
చున్నదేగాని అత్యాశ్చర్యమును కలిగించు కల్పనావిష
మేదియూ కనఁబడుటలేదు. కాని విక్రమార్కులు అనేకు
కలరని విధితమగుచున్నది.

1. పాటలీపురస్థ విక్రమార్కుఁడు "విక్రమ కేసరి" య
బడువాడు. ఇతడు శాలివాహనునిచే సంహరింప బడెన
తెలియుచున్నది.

2. మాళవదేశస్థ విక్రమార్కుఁడు మ్లేచ్ఛులనోడించి
వాడనియు, ఇతనినే శాలివాహనుడు చంపినట్లున
(వక్కాణించబడినది.)

3. ఆగ్నేయపురాణముననుసరించి విక్రమార్కుఁడు చంద్ర
వంశీయ ఆంధ్రరాజ కుమారుడనియు, పాండురా
పుత్రుడైన అర్జునునకు 785 సంవత్సరములకు తరువాత
జన్మించి ఉజ్జయినిని పరిపాలించెననియును చెప్పవలెను

—: ఆగ్నేయపురాణ మతముననుసరించి ఉజ్జయినీ
విక్రమార్క వంశీయ ఆంధ్రరాజుల పరంపర సూచిక :—

రాజుల నామములు			పరిపాలించిన సంవత్సరములు
1. ధనంజయుఁడు	క్రీ. ము.	...	840
2. జితచంద్రుఁడు	,, ,,	...	760
3. సముద్రపాలుడు	,, ,,	...	670
4. నరవాహనుఁడు	,, ,,	...	680
5. భూతిరాజు	,, ,,	...	580
6. ఆదిత్య భువనుడు	,, ,,	...	400
7. బ్రహ్మరాజు	,, ,,	...	390
8. ఆదిబ్రహ్మ	,, ,,	...	360
9. సదాశివసేనుఁడు	,, ,,	...	271
10. హేమరథుఁడు	,, ,,	...	191
11. గంధరూపుడు	,, ,,	...	91
12. విక్రమార్కుఁడు	,, ,,	...	56

విక్రమార్కుని పిమ్మట రాజులు

రాజులనామధేయములు			పరిపాలించిన వత్సరములు
1. చంద్రసేనుఁడు	క్రీ. పు.	...	44
2. సూర్యసేనుఁడు	,, ,,	...	135
3. చంద్రసేనుఁడు	,, ,,	...	215
4. కనకసేనుఁడు	,, ,,	...	216
5. చంద్రపాలుఁడు	,, ,,	...	302
6. మహేంద్రపాలుఁడు	,, ,,	...	402

7. కర్మచంద్రుడు ,, ,, ... 4
8. విజయనందుడు ఇతనికి సంతతి లేదు అందుచేత నితని
దత్తపుత్రుడు సింధులుడు ,, ,, ...
9. ముంజుడు (సింధులుని భ్రాత) ,, ... 41
10. భోజుడు (సింధులుని పుత్రుడు) ,, ... 47
48

భోజునిపిమ్మట 45 మంది రాజులు క్రీస్తుజన్మించి 1210 వరకు నుజ్జయినియందుండి దేశము నేలుచుండిరి. విక్రమార్కునిపూర్వులు భౌద్ధులైననుఅతడుమాత్రము బ్రాహ్మణ మతమును స్వీకరించి అనేక హిందూ దేవాలయాది ధర్మకార్యములనొనరించెను. ఇతడు ఆకాలమునవచ్చిన గ్రీకుల మున్నగు యితరమతస్థులను "కరూరు" ప్రదేశమున నోడించి హిమాలయమువరకును తనరాజ్యమును ప్రతిష్ఠించెను. ఇతని యాస్థానమునందే ధన్వంతరి, క్షపణకుడు, అమరసింహుండు, శంకుకవి, భేతాళభట్టు, ఘటకర్పరు, కాళిదాసు, వరాహమిహిరుడు, వరరుచియను తొమ్మిదిమంది కవులుండిరి. క్రీస్తునకుపూర్వము 56 మార్చి నెలలో విక్రమశకము ప్రారంభమాయెను. అయినను 130 వత్సరములు బ్రతికియుండి, ఈ కలియుగమున 3044 లో పరలోకగతుడాయెను. కావున నీ విక్రముని శాలివాహనుడు ఓడించుట అసంబద్ధము. ఏలననగా శాలివాహనశకము క్రీస్తుకుతరువాత 79 సం॥ మున ప్రారంభమైనదగుటంజేసి ఇతడు విక్రముని సమకాలికుడు కానేరడని

తెలియుచున్నది. శాలివాహనుడు మాళవదేశమును మహారాష్ట్రదేశముతో కలిపి 21 వత్సరములు పాలించుసమయము యందు మహ్మద్ గజినిఅనునతడు ఘూర్జరదేశముపై దండెత్తెను. ఇతడే సోమనాథపుర దేవాళయమును నిర్మూలించెను.

—: భోజ మహారాజ చరితము :—

శాసనముల ననుసరించియూ, చరిత్రననుసరించుయు వ్రాయుచున్నారము.

ఏవిధముగా విక్రమార్కులనేకులు గలరో, అట్లే భోజులును అనేకులుండిరని తెలియుచున్నది. వీరియందొక భోజునకు విక్రముడను నామముకలదు. కాని మాళవదేశమునందలి ధారానగరాధీశుడగు భోజుడే భోజచక్రవర్తి యని తెలియవలెను. ఇతనియొద్దనే కాళిదాసు. భవభూతి, దండి, బాణుడు, సుబంధు మున్నగు కవులుండిరని భోజచరిత్రముచే తెలియుచున్నది.

కొన్నిచరిత్రలచే విక్రమార్కునికడనున్న కాళిదాసు వేరయనియు యితడు మరొకడనియు గానవచ్చుచున్నది. కాని ఈ భోజచక్రవర్తి విద్యాసంపన్నుడై యనేక పండితుల సన్మానించి యనేక గ్రంధములను చేయునట్లు చేసెను. భోజ ప్రభందమువలన నితడు 114 వత్సరములు బ్రతికినట్లును ఇతనికాలమున శస్త్రచికిత్స యధికముగానుండెననియును సమ్మోహనా (క్లోరోఫారం) విద్య మొదలగునవి

కలవనియును తెల్లమగుచున్నది. ఇభ్భోజుని కుమారుఁడు జయానందుఁడు 21 వసంవత్సరంబులు పాలించెను. ఒక శాసనముచే భోజుని పుత్రికయైన భానుమతిని జయానందుఁడు వివాహమాడెనని తెలియుచున్నది. అందువలన భోజుని యల్లుఁడు కావలసియున్నది. లేకున్న నా మరొకడు కావలయును.

మూడవ ప్రకరణము

—: చాళుక్యరాజపరంపర :—

అనేక శాసనములవలనను, గ్రంథముల యాధారములచేతను దెలియుచున్న చాళుక్య పరంపర ఎట్లనగా చెప్పుచున్నారము - పాండురాజపుత్రుడగు అర్జుననినుండి 83 వ వాఁడు నందరాజనియు, అతనియొక్క 9వ సంతతివాఁడు చాళుక్యుఁడనియు, ఈ చాళుక్యులతోఁ జేరిన విజ్జలరాజు బొంబాయితోఁ జేరిన కళ్యాణనగరమున పరిపాలించుచుండెనని యు, ఇతని మనుమఁడు హెమ్మలరాయుఁడనియు, నితని పుత్రుడు దభీనుడనియు, దభీనుని సంతతివాఁడే రామరాజనియు, రామరాజే అనెగొందియందు ఆంధ్రభోజుడని ప్రఖ్యాతి నొందిన కృష్ణదేవరాయల జామాతయనియు దెలియ వచ్చుచున్నది.

చంద్రవంశ క్షత్రియులైన ఆంధ్రరాజులందొక తెగ వారగు చాళుక్యులు క్రీస్తుతరువాత 6వ శతాబ్దమునుండి 12వ

శతాబ్దమువఱకు శౌర్యముతోడ పరిపాలనచేయుచుండిరి. ఒకానొకకాలమందు 59 మంది క్షత్రియులు అయోధ్యను రాజధానిగా నేర్పుకొని పరిపాలించుచుండిరి. వీరియందు దక్షిణదేశ యితఁడు జయయాత్రకై వచ్చిన విజయయాదిత్యుఁడు శత్రురాజులచే చంపబడెను. అప్పుడాతని భార్య నిండుచూలాలై యుండి యందున నొక విప్రుని శరణువేడెను. అతడామెను సంరక్షించుచుండ నామెకొక కుమారుడు జన్మించెను. ఆశిశువున కాద్విజుఁడు విష్ణువర్ధనుఁడని నామమిడెను. విష్ణువర్ధనుఁడు దినదిన ప్రవర్ధమానుడై కాంచీపురాధిపతియగు పల్లవరాజు నోడించి యాతనిపుత్రికను వివాహ మాడెను. ఇతనికి విజయాదిత్యుడును. అతనికి పులికేశియును జన్మించిరి. ఈ పులికేశియొక్క మనుమలు వర్ధిల్లి కొందరు పడమటికేగిరి. వారియందు కుబ్జవిష్ణువర్ధనుఁడు ప్రాగ్దిశకేగి పల్లవరాజులనోడించి వేఁగిదేశాధిపతియాయెను. ఆసమయమున వేఁగిదేశమునేలుచున్న ఆంధ్రభృత్యులందరును బౌద్ధులై యుండిరి. చాళుక్యులందఱును వైష్ణవమస్థులై యుండిరి.

శాసనాధారములచే చాళుక్యరాజ్యపరంపరా నిర్ణయము.

	శా. శ. సం.		క్రీ. పు. సం.	
1. జయసింహుఁడు	,,	,,	,,	,,
2. బుద్ధవర్మ	,,	,,	,,	,,
3. విజయవర్మ (విజయరాజు)	,,	394	,,	472

4. ఇరాణరాజు	,,	,,	,,	
5. పులికేశివల్లభుడు	,,	,,	,,	
6. కీర్తివర్మ	,,	,,	,,	
7. పృధ్వీవల్లభుడు	,,	489	,,	5
8. మంగళేశరాజు	,,	,,	567	6
9. సత్యాశ్రయేంద్రవర్మ	,,	532	,,	6
10. వల్లభేంద్రుడు (పులికేశివల్లభుడు)	,,	610		6
11. కుబ్జవిష్ణువర్ధనుడు (ప్రాగ్దేశాధిపుడు)	,,	,,	610	63
12. జయసింహుడు 2	,,	,,	633	66
13. నాగవర్ధనుడు (ఇంద్రభట్టారకుడు)	,,	,,	,,	66
14. ఆదిత్యవర్మ	,,	,,	,,	,,
15. విజయభద్రుడు	,,	,,	,,	,,
16. విక్రమాదిత్యుడు ఈయన అంభీరమ భర్త. ఇదే ఆది శంకరుల కాలము	592	603	670	68
17. వినయాదిత్యుడు	603	618	681	69
18. విజయాదిత్యుడు	618	655	696	73
19. విక్రమాదిత్యుడు 2వ లోకమాదేవి భర్త	655	669	733	74

20. కీర్తివర్మ 2	669	679	747	757
21. భీమరాజు 1	,,	,,	,,	,,
22. కీర్తివర్మ 3	,,	,,	,,	,,
23. విక్రమాదిత్యుడు 3	,,	,,	,,	,,
24. భీమరాజు 2	,,	,,	,,	,,
25. జయానుడు	,,	,,	,,	,,
26. విక్రమాదిత్యుడు 4 భూదేవి భర్త	895	919	973	997
27. విక్రమార్కుడు 5	,,	,,	,,	,,
28. తైలపుడు	,,	,,	,,	,,
29. సత్యాశ్రయుడు (అంబికాదేవిభర్త)	919	930	997	1008
30. దాసవర్మ	,,	,,	,,	,,
31. విభువిక్రముడు	930	940	1008	1018
32. జయానుడు	,,	,,	,,	,,
33. అక్కాదేవి	,,	,,	,,	,,
34. జయసింహుడు 3	940	964	1018	1042
35. సోమేశ్వరుడు	964	990	1042	1068
36. సోమేశ్వరుడు 2	990	997	1068	1075
37. విక్రమాదిత్యుడు 6	997	1048	1075	1126

38. జయసింహుడు 4 బనవాసి

యందుండినవారలు	1001	1003	1079	10[illegible]
39. [illegible]	,,	,,	,,	
40. [illegible]	1048	1069	1120	11[illegible]
41. [illegible]				
[illegible]	,,	,,	,,	
42. [illegible]	[illegible]	[illegible]	[illegible]	11[illegible]
43. [illegible]	[illegible]	[illegible]	[illegible]	11[illegible]
44. [illegible]	[illegible]	[illegible]	[illegible]	11[illegible]

[illegible] కాలచూర్యులను ఓడి[illegible] సత్యాశ్రయుడు [illegible] క్షత్రియులను, మా[illegible] లను, ఘూర్జరులను, కళింగులను, పల్లవులను పరాజితుల జేసెను. ఈ సత్యాశ్రయుని సమయమున చీనాదేశమునుండి వచ్చిన హ్యూయంతసాంగ్ యాత్రికుడితని శౌర్యమునుగూర్చి తనగ్రంథమున మంచిహృదయముతో ముచ్చటించి యున్నా[illegible] డు. సత్యాశ్రయునిపిమ్మట రాజుగావచ్చినవారలందు వి[illegible] మార్కుడే పరాక్రముడై యుండి కాంచీపట్టణమును స్వాధీ[illegible] మొనరించుకొనెను. ఆ సమయమున చంద్రకాసమును[illegible]

[illegible]లించుచున్న దేవశక్తిరాజు ఈ విక్రమార్కునికి కప్పము [illegible]చుండెను. ఇతని పుత్రుడు వినయాదిత్యుడు కేరళ, [illegible]ళిక, [illegible], చోళ, పాండ్యరాజుల నోడించినటుల [illegible] తెలుపుచున్నది. ఇతని పుత్రుడు విజయాదిత్యు[illegible] క్రమముగా పాలించెను. ఇతనిపుత్రుడు ద్వితీయ విక్ర[illegible] పల్లవుల [illegible] ఓడించి కాంచీపుర [illegible]. ద్వితీయ కీర్తివర్మయు, [illegible] క్రమముగా పాలించిరి. తృతీయ [illegible] చోళులనోడించెను. ద్వితీయ సోమేశ్వ[illegible]డు కులోత్తుంగచోళుని ఓడించెను. ఈ కులోత్తుంగ[illegible]చోళునకు భక్తలాదేవి, చంద్రికాదేవి, మైలాదేవి అను ముగ్గురు పత్నులుండిరి. ఈ ద్వితీయసోమేశ్వరుడు కదంబుల[illegible]డించెను. కావున కదంబరాజ్యమున అర్ధరాజ్యమును షష్ఠమ విక్రమాదిత్యుడు పాలించెను.

ఈ షష్ఠమ విక్రమాదిత్యుడు చోళరాజు పుత్రికను [illegible]వరించెను. తనపుత్రికను కదంబరాజునకిచ్చెను. ఈ విధముగా [illegible]మహాశౌర్యముతో పాలించుచున్న సమయమున 1189 సం॥ [illegible]బిజ్జలులు, కాలచూర్యులు, గణపతిరాయలు, బల్లాలరాజులు [illegible]దండెత్తిన కారణముచే ప్రతీచ్య దేశ చాళుక్యులకీర్తి ధ్వజము [illegible]క్రిందపడియెను.

ప్రాచ్య దేశమున ప్రబలులైయున్న చాళుక్యులం
కుబ్జ విష్ణువర్ధనుడు వేగీదేశరాజగు సాలంకాయనునోడి
ఒరిస్సా (ఓఢ్ర) దేశము పర్యంతము తనరాజ్యమును వి
రము జేసి రాజమహేంద్రవరమును రాజధానిగా నొనర్చు
కొనెను అతనివంశమువారును 400 వంత్సు ఏలిరి.

—:మిస్టర్ బర్నెల్ దొరచే సంపాదించబడిన శాసనాధా
ముచే కుబ్జ విష్ణువర్ధనుని వంశపరంపరా నిర్ణయము:—

1. కుబ్జ విష్ణువర్ధనుడు	18 సం॥	పాలించెను
2. జయసింహవల్లభుడు	30 ,,	,,
3. ఇంద్రరాజు		,,
4. రాజనందన విష్ణువర్ధనుడు	9 ,,	
5. మంగీయువరాజు	25 ,,	,,
6. జయసింహవల్లభుడు 2	13 ,,	,,
7. కొక్కిలిరాజు	½ ,,	,,
8. విష్ణువర్ధనుడు 3	37 ,,	,,
9. శక్తివర్మ (విజయాదిత్య)	18 ,,	,,
10. విష్ణువర్ధనుడు 4	30 ,,	,,
11. విజయనరేంద్ర మృగరాజు 2	48 ,,	,,
12. కలివిష్ణువర్ధనుడు 5	1½ ,,	,,
13. గుణభూషణ విజయాదిత్యుడు	48 ,,	,,

4. విక్రమాదిత్య యువరాజు		
5. చాళుక్యభీముడు	30 ,,	,,
6. యుద్ధమల్లు, దారప, యుద్ధమల్లు	7 ,,	,,
7. కొల్లభి విజయాదిత్యుడు	½ ,,	,,
8. విక్రమాదిత్యుడు	11 ,,	,,
9. అమ్మరాజ విష్ణువర్ధనుడు 6	7 ,,	,,
0. విజయాదిత్యుడు		
1. రాజభీముడు	12 ,,	,,
2. అమ్మరాజు 2	25 ,,	,,
3. దానరాజు	3 ,,	,,
4. చంద్రవర్మ	12 ,,	,,
5. విమలాదిత్యుడు	7 ,,	,,

ఈ విమలాదిత్యుడు సూర్యవంశ క్షత్రియుడగు రాజరాజేంద్ర చోళుని సోదరియగు కుంతీదేవిని వరించెను. ఇతనికొడుకు చంద్రవంశ క్షత్రియుడైన రాజరాజు యొక్క పుత్రికను 1022 సం॥ లో వరించెను. వీరికి జనించిన రాజరాజేంద్రచోళుడు 1064 సం॥ మున వేగీదేశమును పాలించునట్టి యొకటి కొడుకాయెను. ప్రథమ రాజేంద్ర కులోత్తుంగుని కొడుకు చాళుక్య దేశమునకొక సంవత్సరము ప్రతినిధియై తరువాత తన పినపితయగు విజయాదిత్యునకిచ్చివేసి తను దక్షిణమునకువచ్చెను. ఈ విజయాదిత్యుడు కళింగదేశమును

15 వత్సరంబులు పాలించి గతించినపిమ్మట, కులోత్తుంగ తన రెండవ కుమారుఁడు వీరనాధుని ప్రతినిధిగా నొనర్చె ఇతడు 1102 వఱకు పాలించెను. బర్నెల్ దొరగారు చో 1228 వఱకును వేగీదేశమును పాలించిరని చెప్పుచున్నా

ముంగియువరాజు తనయొక్క సోదరుఁడగు కొక్కి రాజుతో తగువులాడి సింహాసన మెక్కెను. పిమ్మట దా ఁడను విక్రమార్కుని కుమారుఁడు అమ్మరాజును రాజ్య యముగా యుద్ధము చేసిరి. అయినను రాజ్యము రాజభీము దక్కినది. ఈ రాజభీముఁడు 12 వత్సరములు పాలించె రెండవ అమ్మరాజు క్రీ. పు. 945 సం॥ సింహాసనమునకు వ పిదప రాజ్యమునందు కలహములు కలిగినందుచే బహుశః ఏండ్లు రాజ్యము నాయకుడు లేకనే యుండెను. చాళుక్య కుల డగు విష్ణువర్ధనుఁడు రాజమహేంద్రవరమును పాలించుచున్న కాలముననే ఆంధ్రభారతమును నన్నయ్య భట్టారకుఁ తెనిగింప మొదలిడెను. చాళుక్యులు 400 ఏండ్లు పేరుగ పాలించు సమయమున యితరరాజులు క్రీ. పు. 1228 సం॥ వచ్చి రాజ్యమును చెడిపివేసిరి.

ఈ చాళుక్యులందు కొందఱు పశ్చిమమున కళ్యా నగరమున పాలించుచుండిరి. అనెగొంది కృష్ణదేవరాయ యల్లుడైన రామరాజుగారు ఆ పశ్చిమ చాళుక్యసంతతి వాడేయని తెలియుచున్నది.

నాలుగవ ప్రకరణము.

కాలచూర్యవంశ నిర్ణయము.

కళ్యాణపురమున నేలుచున్న విజ్జలరాజు ప్రథమమున కాలచూర్య సంతతివాడనియు, పిమ్మట చాళుక్యవంశీయుఁడై టులను స్పష్టమగుచున్నది.

కాలచూర్య వంశము.

		క్రీ - పు - సం.	
1. బుద్ధమహారాజు	—	...	...
2. శంకరుఁడు	—	...	...
3. కానుఁడు	—	...	...
4. జ్యోతిస్సింహుఁడు	—	...	...
5. ప్రమాది	—	1128	...
6. విజ్జలుడు	—	1161	1162
7. వసుదేవి	—	1164	...
8. గోమేశ్వరుఁడు	—	1167	1175
9. సంగమదేవి	—	1175	1180
10. ఆహవమల్లుఁడు	—	1126	1188
11. సిగణుఁడు	—	1189	...

ఆంధ్ర వంశీయులగు కాలచూర్యులు క్రీ-పు-567 మొదలు 660 వఱకు నేలిన వీరులని, "మిస్టర్ ప్లీటర్" దార

చెప్పుచున్నాడు. ఈవంశమునకు మూలపురుషుఁడు బుద్ధమంధ్ర (తుళువ) ఆదేవరాజులు ప్రతాపరుద్రునకు ముందు
రాజు, అతనికి శంకరుఁడు, కానుఁడు అను యిద్దరు పుత్రు70 సం॥ ములు 18 గురు రాజులు పాలించిరి. ఈ దేవ
జన్మించిరి. వీరి యందొకఁడు ఉత్తరమును ; మరొకఁడు దక్షిణ వంశీయులందొకఁడగు త్రిభువనమల్లురాజే ఓరంగల్లును
ణమును ఏలిరి. శంకరునకు జ్యోతిస్సింహుఁడు, అతక్రమించెను. క్రీస్తు—1162 సం॥ ప్రతాపరుద్రుఁడొక దేవా
ప్రమాదియు జన్మించి ,1128 సం॥ పశ్చిమ చాళుక్యులయమును నిర్మించెను. ఇతను ఐక్కిలి ప్రతిష్ఠగలవాఁడై
లాంగి పరిపాలించుచుండిరి ఇతని పుత్రుఁడు విజ్జలుఁడుండెను. ఆకాలమున ఇతని రాజ్యము ఉత్తరము – గోదా
1161 మొదలు 1162 వఱకును, పిమ్మట వసుదేవియునవరి, దక్షిణము – శ్రీశైలము ; తూర్పు – సముద్రతీరము ;
అపిమ్మట గోమేశ్వరుఁడు 1167 మొదలు 1175 వఱకునుపశ్చిమము – తిరుపతి (వెంకటాద్రి) వఱకు వ్యాపించి
తదువాత సంగమదేవి 1175 మొదలు 1180 వఱకునయుండెను.
అనంతరము ఆహవమల్లు 1186 మొదలు 1188 వఱకును
తదనంతరము సింగణుఁడు 1189 వఱకును ఏలిరి. ఈవంశీయ
డగు విజ్జలుని మంత్రి యగు బసవయ్యయే లింగాయతమ
మును ప్రతిష్ఠించెను. ఈ బసవయ్య తన సోదరియగు పద్మా
వతిని విజ్జలుని కిచ్చెను. బసవయ్య బ్రాహ్మణుఁడే వైదిక
కులాచారమతిక్రమించెను. ఈ బసవయ్యయే విజ్జలుని
సంహారమునకు కారకుఁడు. చివరకీ బసవయ్యయు విజ్జలుని
వంశమువారిచే హింసింపబడెను. పూర్వము చెప్పిన విజ్జలుని
వంశీయుఁడే కృష్ణదేవరాయల యల్లుడగు రామరాజని
తెలియవలెను.

ఇంకొక శాసనముచే దెలియున దేమనగా :—
తెలింగనా ప్రధాన పట్టణమగు ఓరంగల్లు నందు పాలించిన

ఓరంగల్లును పాలించిన ఆంధ్రరాజుల పరంపరా నిర్ణయము.

1. క్రీ. పు. 800 సం॥ శ్రీరంగరాయఁడు 25 సం॥ పరిపాలించెను.
2. వీరనారాయణుఁడు ... 23 ,,
3. ఓబలరాజు ... ... 21 ,,
4. శ్రీరంగనాయకుఁడు ... 22 ,,
5. ఫిరంగి యండయ్య ... 15 ,,
6. చంద్రగోపాలుఁడు ... 32 ,,
7. నరసింహుఁడు ... 13 ,,
8. గంభీరుఁడు ... 15 ,,
9. బుక్కన్న ... ... 22 ,,

10. వీరనరసింహుఁడు	...	12	,,
11. నృసింహుఁడు	...	8	,,
12. దేవుఁడు	... ...	12	,,
13. పాండ్యుఁడు	... ...	2	,,
14. వాసుదేవుఁడు	...	12	,,
15. శ్రీ వీరనిధి	... ...	15	,,
16. కాటయ దేవుఁడు	...	14	,,
17. [illegible]		12	,,
18. [illegible]	...	10	,,
19. ప్రతాప [illegible]		87	,,

ఓరుగంటి ప్రతాపరుద్రుఁడు 68 - లేక 54 సంవత్సరములు పాలించినట్లును, అనగా క్రీ. 1321 సంవత్సరము మ్లేచ్ఛులు [illegible] వచ్చిరి. ఆ కాలమునందే ప్రతాపరుద్రుని సేనాధిపతులగు హాక్క, బుక్క అనువారు ఆనెగొందికి వెళ్లి సంస్థానమును ప్రతిష్ఠించిరి.

మిస్టర్, జె. యల్. మార్శ్మన్ దొరగారు రచించిన హిందూదేశ చరిత్రయందు అన్నచో - బహుశః క్రీ. ము. 56 సంవత్సరమున ఆంధ్ర వంశీయులు మగధరాజ్యమును స్వాధీన మొనర్చుకొని 436 సంవత్సరములు ఏలిరనియు, వారి రాజధాని ఓరంగల్లనియు, వీరి రాజ్యము ఉజ్జయని వఱకు నుండినదనియును చెప్పియున్నారు.

ఐదవ ప్రకరణము.

ఇంకొక తెగవారగు చంద్రవంశ ఆంధ్ర రాజ్య పరంపర ఓరుగల్లు గణపతిరాజులు.

ఓరుగల్లు (ఓరంగల్) ఆంధ్రరాజులకు కాకతీయ గణపతిరాజులని నామముకలదు. ఆంగ్లేయులనేకులు కాకతీయ గణపతిరాజుల చరిత్రములను అనేక శాసనాధారముల చేత వ్రాసిరి. అయినను, అవియొకటి కొకటి సంబంధము లేకయున్నవి. కాని యీ సంస్థానమును నిర్మించిన యతడు గోదావరి తీరమునందలి నందావనము అను రాజధానిలో వసించి చోళుల నోడించి, సింహళాధిపతి పుత్రికను వరించెను. ఇతని కొడుకు ఉన్మత్తుడై యున్నందున ఈతని యిరువురు మనుమలు రాజ్యమును పాలించిరి. పిమ్మట పది తరములవారి నామధేయములు స్పష్టముగా తెలియుటలేదు. అయినను వీరి వంశీయుడగు పురోళరాజే ఈ పట్టణమును కట్టించెను. అని డాక్టర్ "వాకర్" చెప్పియున్నాడు.

పురోళ రాజవంశావళి.

1. త్రిభువనమల్లు.
2. పురోళరాజు. (ఈతని పత్ని ముమ్మడమ్మ)
3. ప్రతాపరుద్రుఁడు.
4. గణపతి దేవరాజు. (రుద్రమదేవిభర్త)

5. రుద్రమదేవి. గుణపతి దేవరాజు చనిపోయిన పిమ్మ[illegible]డు జన్మించెను. గణపతి దేవరాజునకు పుత్రుడు లేనం
సింహాసనమునకు వచ్చినది క్రీ. పు. 1257-1295. [illegible]న భర్త తరువాత రుద్రమదేవి 1290 మొదలు 1323
6. ప్రతాపరుద్రుడు 2. క్రీ. పు. 1295-1323. [illegible]కు రాజ్యము చేసినదని స్వయముగా చూచిన "మార్కో-
7. కృష్ణుడు (లేక వీరభద్రుడు)
8. వినాయకుడు (లేక నాగదేవుడు) పోలో" అను యాత్రికుడు చెప్పుచున్నాడు. ఆ సమయమున

అనుమకొండలో లభించిన శాసనములచే గా రుద్రమదేవికి [illegible] వీరుడగు గంగయరెడ్డి యను దళ
మల్లిపుత్రుడు పురోళరాజని స్పష్టమగుచున్నది. [illegible] యుండెను. ద్వితీయ ప్రతాపరుద్రుడు రుద్రమదేవికి
కాలనిర్ణయము మున్నగు అంశము లేవియు మిగిలినను [illegible] యీ రాజ్యమునకు వచ్చెను. తండ్రి
ఇందువలన వీరిపూర్వులు అనుమకొండ తెలియుట లేవజైనము తావలంబించినను, ప్రతాపరుద్రుడు హిందూమతా
చేసిరని ఊహింప యందుండి రాజ్యవలంబియై తన రాజ్యమును కన్యాకుమారి వఱకును విస్తరింప
వలసియున్నది. పురోళరాజు ఓరుగల్లుసి మహా పరాక్రమ సంపన్నుడై పరిపాలించెను. ఆ సమ
[illegible]ందు పాలించునపుడు ఓఢ్రదేశ గజపతిరాజును, చాళుక్యమున అయోధ్యలోనున్న నవాబుపంపిన సైన్యమువారు
[illegible]లపునిని, మైసూరు ప్రాంతము లందలి రాజులను ఓడించి ఓరుగల్లులో కూలిన దేవగిరికోట ముట్టడించి యనేక
[illegible]ను. చివరి కితడు తన పుత్రునిచే జంపబడెనని తెలియు ద్రవ్యములను తీసుకొని వెళ్లిరి. క్రీ. పు. 1306 నందు అల్లా
చున్నది. మొదటి ప్రతాపరుద్రుడు 1162 పట్టమునకు వచ్చి ఉద్దీన్ అనువాడు మల్లిక్ ఖాఫూర్ అను సేనానాయకుని
భీమరాజును, చోళరాజును ఓడించెను. గణపతిదేవుడు ముట్టడింపచేసి కప్పము కట్టునటువంటి యీ రెండవ ప్రతా
1190-1258 వఱకు పాలించెను. ఇతని పత్ని రుద్రమదేవి పరుద్రుని బంధించి ఢిల్లీకి గొంపోయి కొన్ని షరత్తులపై
పుత్రిక పేరు జ్ఞానాంబ. ఈ జ్ఞానాంబను ధరణికోటాధిపుడై సపుంపించిరి. పునః 1309 యందొక సైన్యమును బంపించి
కోట పెద్దిరాజునకిచ్చి వివాహము చేసిరి. ఈ కోట పెద్దిరాజకప్పము నడిగిరి. ఈయుసందున 1310 సం॥ మునందు మల్లిక్
[illegible] నమతావలంబుడు. ప్రభుత్వ వ్యవహారము ననుసరించి ఖాఫూర్ ను మరలా నోరంగల్లుకు పంపి యథాపూర్వగా నొన
[illegible] నమతస్థునకు కన్యనిచ్చిరని యూహింప బడుచున్నది. రించిరి. 1316 సం॥ మున ప్రతాపరుద్రుడు దేవగిరి రాజుతో
జ్ఞానాంబకును, కోట పెద్దిరాజునకును రెండవ ప్రతాపరుద్రు మచ్చిక జేసుకొని కప్పము ఇచ్చుట మానినందున 1321 సం॥

మున ఢిల్లి నవాబు ఆగ్రహావిష్టుడై యొక సైన్యమును పంపించెను. ఆ సైన్యము విఫలమై తిరిగి పోయినందున, 1323 సం॥ అధిక సైన్యమును బంపి ప్రతాపరుద్రుని ఢిల్లీకి గొంచి కొనిపోయిరి. ఈ ప్రతాపరుద్ర దేవుని పుత్రుడు కృష్ణుడను వీరభద్ర దేవుఁడు 1325 సం॥ రాజ్యమునకు వచ్చి 1344 హిందూ రాజులతో స్నేహము చేసుకొని పెద్దదండు కూర్చి కొని మహమ్మదీయుల నోడించెను. అయినను 1358 సం॥ ము [illegible] కృష్ణుని నుండి వసూలు చేసెను. కృష్ణుని పిమ్మట అతని పుత్రుడు వినాయక దేవుఁడు [illegible] నాగదేవుఁడు [illegible] కొద్దికాలము పాలించెను. కొన్ని శాసనములందు కృష్ణుని కుమారుడు కృష్ణనాయుఁడు రాజ్యము చేసినటుల తెలియుచున్నది. 1371 సం॥ ము మహమ్మద్ [illegible] సైన్యమువచ్చి ఓరుగల్లును నిర్మూలించి నాగదేవుని సంహరించిరి. అటు పిమ్మట వారి చరిత్ర ఇప్పటి వరకు తెలియు లేదు.

ఆఱవ ప్రకరణము.

ఓఢ్రదేశ (ఒరిస్సా) గజపతిరాజులు.

చంద్ర వంశాంధ్రులందొక తెగవారగు గజపతి రాజులు కొండవీటియందు పరిపాలించిరి. క్రీ-పు-1320 సం॥ మున కొందఱు రెడ్లు ప్రబలి కొండవీటిని తమస్వాధీనము

చేసుకొని 1427 సం॥ వఱకును రెడ్లేపాలించిరి. పిమ్మట మహ్మా[illegible]యులు రెడ్లచేతినుండి స్వాధీనము చేసికొనిరి. చివరకు గజపతి వంశీయుఁడగు విశ్వంభర దేవుఁడు కొండవీటిని వశము చేసుకొనెను. ఇతనికి గణపతి దేవుఁడు, బాలభాస్కర దేవుఁడు, హరిహర దేవుఁడు, విశ్వంభర దేవుఁడు అను నలుగురు [illegible] వీరి యితిహాసము సరిగా తెలియుట లేదు.

ఒరిస్సా గజపతివంశీయులందు ఒకడగు అనంగభీమ దేవుఁడు తన కీర్తిని సూచించు నిమిత్తమై క్రీ-పు-1174 సం॥ మున జగన్నాథమునందు దేవాలయము నిర్మించెను.

కొండవీటి రాజగు వెంకటరెడ్డి క్రీ-పు-1420 సం॥ మున అలంకార గజపతిచే నోడింపబడెను. అప్పటి నుండి గజపతిరాజ వంశీయులు 1454 వఱకును రాజ్యము చేసిరి.

కపిళేశ్వర గజపతి వంశావళి.

ఆ తరువాత 1454 సం॥ నుండి పూర్వపు గజపతిరాజ సంతతియందు జేరిన కపిళేశ్వర గజపతి 1461 వఱకును పాలించెను.

శ్రీ వీరప్రతాప పురుషోత్తమ గజపతి 1461 - 1496 వఱకును పాలించెను. ఇతడు ధర్మాత్ముడు.

ప్రతాపరుద్ర గజపతి......1406 — 1407

వీరభద్ర గజపతి......1407 — 1515

వీరభద్ర గజపతిని విజయనగరపుకృష్ణదేవరాయ
1515 సం॥ మున నోడించి యతనిపుత్రికను వివాహ
మాడెను. అప్పటినుండి 1574 సం॥ వఱకును విజయన
వంశస్థులకు కొండవీడు వశమైయుండెను. తరువాతనే మ
దీయులకు వశమాయెను.

ఏడవ ప్రకరణము.

విజయనగర నరపతిరాజులు.

చంద్ర వంశాంధ్రులలో నొక తెగవారైన విజయ
నగర (ఆనెగొంది) నరపతిరాజులు పాండవవంశస్థులని తెలి
వలెను. ఈ విధముగా అనేక శాసనములందు చెప్పబడిన
పాండవ వంశస్థుడగు చంద్రభీమరాజునకు పిమ్మట పాలించి
వారు.

మారుతిరాజు. (మగధ దేశమున కధిపతి)
నందమహారాజు. (అరునునకు 83 వ పురుషుడు)
భూతనంది.
నందిరాజు. (మగధ దేశాధిపతి)

ఈ నందిరాజునకు శేషనంది, యశోనంది, అ
యిద్దరు కుమారులు. వీరి కాలమునందు అమిత్ర, దుర్భిక్ష
అను వారు దండెత్తిరాగా, ఈ శేషనంది, యశోనం
అనువారు 14 గురు పుత్రులలో నేడుగురాంధ్రులు ఆం
దేశమునకు వచ్చి రాజులైరి.

వీరియందు నందమహారాజు క్రీ-పు-1034 సం॥
న నందపురమును, ఓరంగల్లు సంస్థానమును నిర్మించెను.
నంద మహారాజు వంశీయుడైన చాళుక్యుడు 1076 సం॥
న మహారాజు[illegible]యుండెను. 1118 సం॥ మున విజయ
రాజు విజయనగరమును ప్రతిష్ఠించి సంస్థానమును స్థాపిం
చెను. [illegible] 1158 వఱకును పాలించెను.
మ్మట వారివి [illegible] నరసింహ దేవరాయలు 1182
వఱకును పాలించెను. [illegible] రామదేవరాయలు 1240
వఱకును, [illegible] భూపరాయలు 1274 వఱకును
పాలించిరి.

ఈ భూపరాయలుకు బుక్కరాయును, హరిహరరాయును
మంత్రులైరి. ఈ బుక్కరాయును, హరిహరరాయును చంద్రవంశ
యాదవక్షత్రియులైన సంగమరాజు పుత్రులు. ఈ యిరువు
రును మొదట ఓరుగల్లునందు ప్రతాపరుద్రునికి మంత్రులుగా
యుండిరి. ఆ రాజ్యము మహమ్మదీయులకు వశమైన తరువాత
రిటకువచ్చిరి. అనగా [illegible] 1325 సం॥ మున ఢిల్లీలో
నుండి మహమ్మద్ తుగ్లక్ పంపిన సైన్యము విజయనగరమున
చ్చినపుడు ఇరు తెగలవారికి యుద్ధమైనది. హరిహరరా
యును, బుక్కరాయును తురకలతో యుద్ధము చేయుచుండిరి.
మహమ్మదీయులు వీరిరువురును మరణించిరను అసత్యమును
ప్రచారము చేసినమీదట, భూపరాజునకు ధైర్యముతగ్గగా

మహమ్మదీయులు రాజును బలాత్కరించి తమకు లొంగి యుండ వలసినదేగాక, మహమ్మదీయులగుడని చెప్పగా మత ద్వేష గ్యముగల భూపరాజును అతని పదునొకండు బిడ్డలును అగ్ని ప్రవేశమైరి.

ఆ సమయమున కొక [illegible] భూపరాయుల మూడవ చిన్నపుత్రుని అతి గోప్యముగా కాపాడి యతనిని తళువ మునకు తీసికొనిపోయి పెంచుచుండెను. తురకలు విజ [illegible] 1334 సం॥ మున పడగొట్టి దేశమంతయు కొల్లగొట్టిరి.

పిమ్మట హరిహరుడును, బుక్కుడు అను సేనాధిపతులును కొల్లగొట్టబడి దేశము విడిచి అడవులందు తిరుగుచుండిరి. అప్పుడు తపముచేయుచున్న విద్యారణ్యుల మహాదానాచార్యులు హరి, బుక్కుల కథయువిచ్చి వారిని వెంటబెట్టుకొని వచ్చుచు మార్గమున నొక గుహనుచూపి యచటనుండు ద్రవ్యముచే నగరము నిర్మింపుడని చెప్పి ఆవిధముగనే క్రీ. పు. 1336 సం॥మున విద్యానగరము నిర్మింపబడెను. కాని రాజులేడు గాన మీరే రాజ్యమును పాలింప వలసినదని హరిహరుడును, బుక్కుడు గోరిరి. విద్యారణ్యులు సమ్మతింపక, రాజుగా హరిహరునిని, సేనాధిపతిగా బుక్కనినిగా యుండునట్లు నియమించి తాను మంత్రిగా నుండిరి. ప్రజలును సమ్మతించిరి.

అప్పటినుండి హరిహరరాయుడు రాజై మహమ్మదీయుల నెందరినో నోడించి, "బాదామి" యందొక కోటను నిర్మించి మహావీరుడై 1343 సం॥ వఱకును రాజ్యముచేసి గతించెను. తరువాత ఆ సేనాధిపతియగు బుక్కుడు రాజై మహమ్మదీయులను జయించి, ఓరంగల్లు ప్రతాపరుద్రునకు సహాయమును చేయుచుండెను. ఇందువలన తురకలకును బుక్కదేవరాయులకును పోరాటములుజరుగ మొదలిడినవి. అయినను బుక్కదేవరాయలు విజయుడై రాజ్యమును పాలించుచుండి 1370 సం॥ మున పరలోకగతుడాయెను. ఇతనికిని విద్యారణ్యులే మంత్రిగానుండిరి.

పిమ్మట బుక్కదేవరాయల కొడుకు హరిహరరాయుడు రాజ్యమునకు వచ్చెను. ఇతడును వీరుడై మహా రాజాధిరాజ బిరుదమునొంది యనేక ధర్మకార్యములుచేసి 1406 సం॥ మున గతించెను. ఇతనికిని విద్యారణ్యులే మంత్రిగానుండిరి.

ఆతరువాత రెండవ హరిరాయల కొడుకు దేవరాయలు 1406 సం॥ నవంబరు నెలలో రాజ్యమునకు వచ్చెను, వీని కాలమున దేశమరాజకముగా నుండెను. ఇతఁడు దుర్మార్గుడై యుండెను. ఇతడు 1461 సం॥ మున మరణించెను.

పిమ్మట దేవరాయల పుత్రుడు విజయ భూపతి రాయలు 1461 సం॥ మొదలు రాజ్యమును సుఖముగా పాలించి 1418 లో గతించెను.

అనంతరము విజయభూపతిరాయల పుత్రుడు ప్రౌ[illegible] దేవరాయలు 1419 సం॥ సింహాసనమెక్కి శూరుడై మ[illegible] దీయులకు వశమైన దేశముల నంతటిని ఆక్రమించుకొ[illegible] అందువలన తురకలకును వీనికిని గొప్ప యుద్ధము క[illegible] ఇతడు అల్లాఉద్దీనుకు సహాయభూతుడై యుండెను. ఈ[illegible] పరాక్రమవంతుడైన ప్రౌఢదేవరాయలు 1449 [illegible] ంచెను.

అటుపిదపవారి ప్రౌఢదేవరాయలు కుమారుడు మ[illegible] కార్జునుడు 1445 సం॥ మొదలు 1449 వఱకు పాలిం[illegible] మృతినొందెను

అనంతరము మల్లికార్జునుడి తమ్ముడగు విరూపా[illegible] రాయలు రాజ్యమునకు వచ్చెను. ఇతడు ధీరుడైనందు[illegible] తురకలు దేశమునందు చాలాభాగము వశముచేసుకొనిరి. ఇక విరూపాక్షరాయలుకు సంతతి లేనందున ప్రౌఢదేవరా[illegible] యలు అను నొకనిని (వీడు మూడవ ప్రౌఢదేవరాయలు, దత్తుచేసుకొని వానికి రాజ్యము నిచ్చెను. ఈ మూడవ ప్రౌఢ దేవరాయలు 12 ఏండ్లు పాలించి, తురకలతో జరిగిన యుద్ధమున కత్తిగాయముచే 1488 లో మరణించెను.

ఈ మూడవ ప్రౌఢదేవరాయునియొద్ద దళకర్తగను మంత్రిగను నరసింహులుండెను. పైనచెప్పిన మూడవ ప్రౌఢ దేవరాయుడును ఎవరన, ముందు అగ్నిప్రదేశమై భూపరా[illegible]

యులు పుత్రులం దొకడైన 30 సం॥ వయస్సుగల బుక్కుడు మల్లినవానిని తెలుగువాడి తుళువ దేశమునకుం తీసికొనిపోయిన వని వ్రాసియుంటిని గదా! ఆ బుక్కని సంతతివారే వీరని తెలియ వలెను.

ఈ భూపరాయుల పుత్రుడైన బుక్కని వాది మక్క[illegible] విద్యావంతునిగా జేసి ఆనెగొందికి తను రహస్యముగా[illegible] కన్యనొక దెను [illegible] రహస్యముగా వచ్చి వివాహముచేసెను. తరువాత తుళువ దేశస్థులు ఈ బుక్కని తమ దేశమునకు రాజుగా నెన్నుకొనిరి. ఈ బుక్కని యింటిపేరు ప్రథమమున సమ్మెటవారు, సాళ్వ వారు, కోశవారు, కోటవారు, దేశ వారు అని యుండినను తుళువ దేశమునందు పెరిగిన కారణముచే తుళువవారు అను పేరు వ్యవహారమునకు వచ్చినది.

ఈ తుళువబుక్కరాయుని కుమారుడు తిమ్మరాయలు ఆనెగొందిని వశమొనరించుకొన ప్రయత్నించియు కొనసాగనందున తుళువదేశమునే పాలించెను. ఈ తిమ్మరాయల కుమారుడు ఈశ్వరరాయలును తుళువదేశమునే పాలించెను. ఈ ఈశ్వరరాయల పుత్రుడు నరసరాయలు మహా ధీరుడై, వీరుడై యుండెను. ఇట్లుండ తన స్వంత పినతండ్రి కొడుకైన 3వ ప్రౌఢదేవరాయలు విజయనగరమునందు రాజుగానున్నాడని యెఱింగి అతని చెంతకు వచ్చెను.

ఇట్లుండ 3వ ప్రౌఢదేవరాయలు మరణించినపిమ్మ
సింహాసనమునకు క్రమమైన బాధ్యతగల ఈ నరసరాయ
1484లో పట్ట మధిరోహించెను. ఇతడు చాలాదూర
విస్తరింపజేసి ప్రతిష్ఠను పొందెను. చంద్రగిరియందు కోట
గట్టించెను. ఇతనియొద్ద సాళ్వతిమ్మరుసు అనునతడు మ
త్రిగా నుండెను. ఈవిధముగా మహా పరాక్రమసంపన్ను
పరిపాలించిన నరసరాజు 13 ఏండ్లు రాజ్యము పాలించి
జ్యేష్ఠ పుత్రుండైన వీరనరసింహరాయలును సింహాసనము
మెక్కించి, మిగిలిన ముగ్వురిని సహాయముగా నుండ నిర్ణ
యించి సాళ్వతిమ్మరుసు అను అప్పాజీని మంత్రిగా నియమించి
1498 సం॥ మున గతించెను.

ఈ నరసరాయలుకు తిమ్మాంబ, నాగమాంబ, ఉమాంబ
అను ముగ్వురు పత్నులుండిరి. తిమ్మాంబికకు నరసింహరాయ
లును, నాగమాంబకు కృష్ణదేవ రాయలును, ఉమాంబికకు
అచ్యుత దేవరాయలును, రంగ దేవరాయలు అను నిద్దరు
పుత్రులు నుదయించిరి.

వీరనరసింహరాయలు మహా పరాక్రమ సంపన్నుడై
తనకు కప్పము గట్ట నటువంటి మైసూరు మున్నగు రాజ
లతో యుద్ధము చేయుటకై కృష్ణదేవరాయలును, అచ్యుత
దేవరాయలును బంపి బాకివలన కప్పములను గైకొను
చుండెను. ఆ కాలమునందే "బార్బోడిగామా" అను

శ్రీరంగము నందనేక అగ్రహారములను కట్టి బ్రాహ్మణు కిప్పించిరి. విశ్వనాథ నాయనికి కప్పమియ్యనని మొదిరించి తిరునెల్వేలి పాళేగారిని ఓడించి యా దేశము వశము చే కొని అచ్చట అనేక దేవలాయాది పుణ్యకార్యములు చే నదేగాక తామ్రపర్ణినదికి ఆనకట్ట కట్టించిరి. అపుడపు డ రించుచున్న పాళేగాళ్లనందరి నణచివేసి వశము చేసుకొ వారిచే కప్పములను గొనుచు మహా పరాక్రమముతో నాయుడుగారును, మొదలియారు గారును ప్రసిద్ధిగాం క్రీ. పు. 1563 సంవత్సరము వరకు గడించిరి.

పిమ్మట విశ్వనాథనాయని కుమారుడు కృష్ణప్ప నాయుడుగారు మధుర సింహాసన మెక్కిరి.

కృష్ణప్ప నాయుడుగారి సంస్థానము
క్రీ. పు. 1563 - 1573.

విశ్వనాథనాయుడుగారి పుత్రుడగు నీతనికి కుమా కృష్ణప్పనాయుడనియు, పెద్దకృష్ణప్పనాయుడనియు, నా ములు కలవు. ఇతనికి విధిననుసరించి పట్టాభిషేకము చేయ బడెను. వీరికిని సారినాయక మొదలియారే మంత్రిగానుండె ఈ కృష్ణప్ప నాయుడు మహా ధైర్యము కలవాడై యున్నందున యీతనిపై దండెత్తి వచ్చినవారి తలల నరికించెను.

ఇట్లుండగా మధుర నాయుడుగార్ల సంస్థానము నశింప జేయుటకై లంకలోగల ఖండిలోనున్న రాజు ప్రయ త్నించు సంగతి నెఱింగి సైన్యములతోడ ఖండికిపోగా, ఖండి రాజు భయపడి పోర్తుగీసువారి సహాయముపొంది, మఱి కొందరి సింహళులను జేర్చుకొని యుద్ధమునకు వచ్చెను. అయినను నాయుడుగారి సైన్యముతో యుద్ధముచేయుటకు ఎవరికిని సాధ్యపడక అనేకులు మడసిరి. తుదకు కృష్ణప్ప నాయని తుపాకిదెబ్బచేత ఖండిరాజుగూడ మరణించెను. అనంతరము తమ బావమరదియగు విజయభూపాలనాయడు గారిని ఖండికి రాజుగా నేర్పరచిరి. అదిమొదలు ఖండిరాజ్యము నాయుడుగార్ల వశమైనది.

లంక ఖండిరాజ సంస్థానము.

లంకలోచేరిన ఖండిలో 1. విజయభూపాలమహారాజు 2. అంగదాంకిత మహారాజు, 3. కొండపల మహారాజు, 4. కీర్తిసింహ మహారాజు, 5. రాజాధిరాజ సింహమహారాజు 6. విక్రమసింహ మహారాజు, అను నీయాఱుగురు రాజులు ఒకరి తరువాత నొకరుగా షట్చక్రవర్తులవలె ఏలుచుండిరి. చివరకిది ఆంగ్లేయుల స్వాధీనమైనది. ప్రస్తుతము విజయ పాలునాయుడుగారి వంశస్థులు కొందఱు తంజావూరు, మధుర మున్నగు ప్రదేశములలో నుంటూ ఆంగ్లేయులవలన నిప్పించ బడు ఉపకార వేతనముచే కాలము పుచ్చుచున్నారు.

పెద్దవీరప్పనాయఁడు, 2-వ విశ్వనాథనాయఁడుగార్ల సంస్థానము.

క్రీ. పు. 1573 – 1595.

కీర్తిమంతుడగు కృష్ణప్పనాయఁడుగారికి పిమ్మట ఇతని పుత్రులు 1. పెద్దవీరప్పనాయఁడును, 2. విశ్వనాథనాయఁడును మధురను ఏలిరి. వీరికాలమున హరినాయక మొదలారుగారే మంత్రిగానుండిరి. వీరును వీరులుగ నేయుండి దుష్టులను పీచమడచి అనేక పుణ్యకార్యములు చేసినదేగాక తిరుచునాపల్లి కోటను పదిలముచేసి, చిదంబరమున నవీనముగా నొక కోటను నిర్మించి గతించిరి.

లింగప్పనాయఁడు, 3-వ విశ్వనాథనాయఁడుగార్ల సంస్థానము.

క్రీ. పు. 1595 – 1602.

పెదకృష్ణప్పనాయని పుత్రులగు లింగప్పనాయఁడుగారును, విశ్వనాధనాయఁడుగారును రాజ్యమునకువచ్చిన కొద్దికాలమునకు మధురయందు వేయికాళ్ల మంటపమును, చోళవందాను గ్రామమున కోటను, దేవాలయమును, అగ్రహారమును నిర్మించినవారును, బృహస్పతివంటివాడగు హరినాయక మొదలారు క్రీ. పు. 1600 సం॥ మున గతించిరి. ఇందువలన యీ ఇద్దరు నాయఁడుగార్లకంటె పూర్వము

పాలించినవారివంటి కీర్తి ప్రఖ్యాతులు వీరికి గలుగక సామాన్యులవలెనే నుండవలసివచ్చెను. కాని వీరును పూర్వుల వాసననుసరించి మంచివారై ప్రజలపట్ల యభిమానముతో వర్తించుచుండి గతించిరి.

ముద్దు కృష్ణప్పనాయఁడు సంస్థానము.

క్రీ. పు. 1602 - 1609.

లింగప్ప నాయని కొడుకు ముద్దు కృష్ణప్పనాయఁడు రాజ్యమునకు వచ్చెను. ఇతని పినతండ్రియగు కస్తూరి రంగప్ప నాయఁడుగారు ధనాశచే ముద్దు కృష్ణప్పనాయని బందిఖానాలోనుంచి తానే మధుర రాజునని చాటించెను. వెంటనే ముద్దు కృష్ణప్పనాయని స్నేహితులు కస్తూరి రంగప్పనాయని శిరమును ఖండించి ముద్దు కృష్ణప్పనాయఁడు గారినే రాజ్యమునకు రాజుగా జేసిరి. ఇతడు ధర్మముగా పాలించి గతించెను.

ముద్దు వీరప్పనాయఁడుగారి సంస్థానము.

క్రీ. పు. 1609 - 1623.

ముద్దు కృష్ణప్ప నాయఁడుగారి పిమ్మట వారి పెద్ద కుమారుఁడు ముద్దు వీరప్పనాయఁడుగారు రాజైరి. ఇతడు తంజావూరును, మైసూరు మున్నగు రాజులతో యుద్ధముచేసి వారి నోడించెను. ఇతని కాలములోనే మధురయందు క్రైస్తవ ప్రార్థనాలయము నిర్మించబడెను.

తిరుమల నాయఁడుగారి సంస్థానము

క్రీ. వు. 1623 - 1659.

ముద్దు వీరప్పనాయఁడుగారికి పిమ్మట అతని సహోదరుడైన తిరుమల నాయఁడుగారు రాజ్యాధిపతులైరి. ఇతని పూర్వులు తరుచుగా తిరుచినాపల్లినుండియే పాలించుచుండిరి. ఇతడు మాత్రమావిధముగాక మధురనుండియే రాజ్యము పాలించుచుండిరి. వీరు మధురమీనాక్షీ, సోమసుందరేశ్వరులకు నవరత్నాభరణములు మున్నగునవి అనేకములు సమర్పించిరి. ఇవిగాక గోపుర, ప్రాకార మంటపాదులను, కోటకొత్తలములను నవీనముగా నిర్మించిరి. ఇంకను చాలా కోలకులు మున్నగువానికి సోపానములు కట్టించిరి. ఇప్పటికిని మధురలో తిరుమల నాయఁడుగారున్న కోటయు, వారు తమయిష్టప్రకారము కట్టించిన మహాలును చూచి సంతసించుచున్నారు. వీరికి 200 భార్యలు గలరు. ఈతని కాలమునందే క్రైస్తవులకు బంజరుభూము లివ్వబడి వారిని రైతులుగా జేసిరి.

తిరుమలనాయఁడుగారికి పూర్వము పాలించుచున్న నాయఁడుగారెల్లరును అనెగొంది నరపతిరాజులకు లొంగియుండిరి. ఇతడు మాత్రము వారికి లొంగక చాలాసైన్యమును చేర్చుకొని స్వతంత్రుడై పాలించుచుండెను. ఇట్లుండగా ఒకపుడు మైసూరురాజులు మధురనాయఁడు సంస్థా

నమువారిచే అవమానింపబడియుండిరి. ఆ మత్సరముచే చామరాజ్ ఒడయార్ మధుర తిరుమలనాయఁడుగారిపై దండెత్తివచ్చి దిండిగల్లు మొదలగు ప్రాంతములందు చాలా గ్రామాదులను దోపిడిచేసి విశేష ధనము నెత్తుకొనిపోయి మైసూరుచేరిరి. ఈ విషయము తిరుమలనాయఁడుగారు విని కోపించి సైన్యయుతులైపోయి మైసూరుకోటను ముట్టడించి మైసూరురాజువలన తమ దేశమునందు దోపిడిచేసిన ధనమును యుద్ధపు ఖర్చును వసూలుచేసుకొని రాజీపడిచుకొని విజయులై మధుర చేరిరి.

ఇట్లు అతిపరాక్రమముతో మధురను ఏలుచుండు సమమునందు తురకలు వుత్తరదేశము నంతయు దోపిడిచేసి సంస్థానమునంతయు నాశనముచేసి మధురకోటను ముట్టడించిరి అపుడు సాత్వికుడగు తిరుమలనాయఁడుగారు కాబోవు జననష్టమును చూడజాలక ఆ తురకలకు కొంత ధనమిచ్చి వారిని పాఱద్రోలిరి.

మఱొక సమయమున మైసూరురాజు బలమైన సైన్యముతో పూర్వవిరోధమును సాధింపనెంచి మధురపైకి దండెత్తిరాగా నపుడు రామనాథపురం జమీందారుగారు తిరుమలనాయఁడుగారికి సహాయముగా సైన్యముతోవచ్చిరి. ఆకాలములో రామయ్య అనెడి బ్రాహ్మణుడు తిరుమలనాయఁడుగారి సైన్యాధిపతిగా నుండెను. ఈతనికి మైసూరువారు

చాలా ధనమిచ్చి స్వాధీనము చేసుకొనిరి. ఈసంగతి తెలిసి రామనాథపుర సేతుపతి వెంటనే రామయ్యనుపట్టి బంధిఖానాయందుంచి యుద్ధముచేయ దొడంగినంత మైసూరువారు చెప్పకనే చెల్లాచెదరై పారిపోయిరి. రామనాథపురము సేతుపతిగారు చేసిన సహాయమునకై తిరుమలనాయడుగారనేక బహుమతుల నొసంగిరి.

ఈ విధముగా మైసూరువారు పోవుచూ తిరుమలనాయని సైన్యమున జేరినవారి యొక్కయు, మరియు పాండ్యమండలములో జేరిన వారి ముక్కులను ఖండించుచూ పోవుచుండిరి. ఈ విషయము తిరుమల నాయడుగారికి తెలిసి మహాకోపము నొంది తన తమ్ముడగు కుమార ముద్దు వీరప్పనాయుడుగారిని దళాధిపతిగా నియమించి, వీరికి సహాయముగా రంగన్న నాయడుగారినిపంపి మైసూరు రాజుయొక్క ముక్కును తేవలసినదని ఆజ్ఞనియ్యగా నట్లే వారును మైసూరుకు పోయి కోటను ముట్టడించి, రాజును బంధించి, ఆ రాజు యొక్కయు, ఇంకను నారాజ ఉద్యోగస్థుల యొక్కయు ముక్కులగోసి తీసికొనివచ్చిరి.

ఇవ్విధముగా పరాక్రమముతో పాలించుచు కీర్తిప్రతిష్ఠలుగాంచి అనేక పుణ్యకార్యములుచేసి 36 ఏండ్లు రాజ్యమేలిరి. 1659 సం॥ మున గతించిరి. ఈతని సంస్థానమందున్న పండితులలో పిళ్లె పెరుమాళ్లయ్యంగారు అను ద్రావిడ పండి-

తుడు మహాప్రసిద్ధుడు. ఈ అయ్యంగారు వ్రాసిన అష్టప్రబంధమనెడి ద్రావిడ గ్రంథము ఇప్పటికిని మిక్కిలి ప్రసిద్ధిగా నున్నది.

ముద్దు అళగసింగరి నాయడుగారు.

క్రీ॥ శ॥ 1659 - 1662.

తిరుమలనాయడుగారికి పిమ్మట వారి పుత్రుడగు ముద్దుఅళగసింగరినాయడుగారు రాజ్యమునకు వచ్చిరి. ఈతని సమయముననే " రాబర్ట్ నోబిల్ బస్ " అను నతడు బ్రాహ్మణ రూపుడై క్రీస్తుమతమును ప్రచారముచేసి అనేకులను క్రైస్తవులనుగా మార్చినాడు. ఆ కాలములో తురకలు దక్షిణ దేశమునకు యుద్ధమునకువచ్చి తంజావూరు మున్నగు ప్రాంతములను నాశనముచేసి తిరుచినాపల్లికిపోయి ముట్టడి వేసిరి. అపుడు ముద్దుఅళగసింగరినాయడుగారును, సేనాధిపతియైన లింగమనాయడును మహాకోపముతో తురకల నెదిరించి నంత వారు తమ తపము కొనసాగక మరలి పోయిరి. ఈ ముద్దు అళగసింగరినాయడుగారు అతికాముడై దాని సంబంధమగు జబ్బుచేతనే మరణించిరి.

చొక్కనాథనాయడుగారు క్రీ॥ శ॥ 1662 - 1682.

ముద్దు అళగసింగరి నాయడుగారికి పిమ్మట అతని పుత్రుడు చొక్కనాథనాయడుగారు రాజ్యమునకు వచ్చిరి.

ఈ విధముగా అనేకవిధములైన కష్టములు చొక్క
నాథనాయునికి గోవిందయ్య మున్నగు వారివలన కలిగెను
దానికారణముగా నతఁడు మనోవ్యాధి అధికమై దివికేగెను.

రంగ కృష్ణ ముద్దు వీరప్పనాయఁడుగారు.

క్రీ- పు- 1682 — 1686

చొక్కనాథనాయఁడుగారు దివికేగిన పిమ్మట వా
పుత్రుఁడగు రంగకృష్ణముద్దువీరపనాయఁడుగారికి 16 సంవ
త్సరములు లాయెను. ప్రజలందఱు నీతనినే రాజుగా చేయ
దలంచి పట్టాభిషేక మొనరించిరి. ఇతనికి 20 సం॥ నిండ
గానే "మహాబుద్ధిశాలి" యను నామముతో పాలించుచు
ండెను. ప్రజలందఱును ఆనందమొందుచుండిరి. ఇట్టి సమయ
మున ఢిల్లీనుండి పాదుషాగారి పాదుకలు వచ్చెను. కారణ
మేమన ఢిల్లీయందు నవీన పాదుషా రాజ్యమునకు వచ్చినదే
ఆ పాదుషాయొక్క పాదుకలను పల్లకిలో నుంచి ప్రతియొక్క
సంస్థానమునకును పంపగా, ప్రతిసంస్థానమువారును ఆజోళ్లను
తమ సింహాసనముపైనుంచి పూజించి నమస్కరించి పంపు
అలవాటు కలదు. ఆ విధముగనే క్రొత్త పాదుషా ఢిల్లీ
గాగానే అలవాటు ననుసరించి పాదుకలను తీసుకొనివచ్చుచు
అక్కడక్కడగల సంస్థానములలో నంతటను నమస్సులు
చేయబడి మధురకు తీసుకొనివచ్చి రంగకృష్ణ ముద్దు వీరప్ప
నాయఁడుగారికి యీవిషయమును తెలిపిరి. ఆ నాయఁడుగారు

దానిని కొనివచ్చినవారిని సంస్థానములో నికి తీసుకొనిరమ్మని
చెప్పి పాదుకలనుధరించి వచ్చినవారెల్లరిని కొట్టింపిరి.
అప్పటినుండి ఢిల్లీపాదుషాలు దుర్మార్గ పాదుకపూజను
నిల్పిరి. ఇట్టి వీరుఁను అచిరకాలముననే స్ఫోటకవ్యాధిచే
మృతినొందెను.

రాణీ మంగమ్మగారు క్రీ. పు. 1686 - 1699.

రంగకృష్ణ ముద్దు వీరప్పనాయఁడుగారు గతించినపుడు
వీరిభార్యగారు గర్భిణిగానుండిరి. దైవకృపచే నొకపుత్రుఁడు
జన్మించెను. వీనిపేరు విజయరఘునాథచొక్కలింగ
నాయఁడు. ఈ శిశువునకు రెండవ మాసమునందే మధుర
రాజ్య పట్టాభిషేకముచేసిరి. కాని వీరికి బదులుగా వీని అవ్వ
(చొక్కనాథనాయఁడుగారి పత్ని, రంగకృష్ణ ముద్దు వీరప్ప
నాయఁడుగారి తల్లియగు) మంగమ్మగారే పాలించుచుండిరి.

ఈమె కేవలము హిందువులకేగాక ఇతర మతస్థులకు
(మహమ్మదీయులకు)ను ఉపకారిణియై ధర్మముగా పాలించుచు
ధైర్యవతియనిపించుకొని దివినలంకరించెను.

విజయరఘునాథ చొక్కలింగనాయఁడుగారు.

క్రీ. పు. 1704 - 1741.

మంగమ్మగారు మరణించిన పిమ్మట యువకుఁడైన
విజయరఘునాథచొక్కలింగనాయఁడుగారు రాజ్యముచేయ

నారంభించిరి. ఇతనికి విజయరంగచొక్కలింగనాయఁడు అ నామముకలదు. ఇతఁడు ఎల్లపుడు గోపుర, ప్రాకారమం పాదులను నిర్మించుట మున్నగుగాగల పుణ్యకార్యము యుండే కాలము పుచ్చుచు శ్రీరంగనాయకుఁడే గతి యని నమ్మి ఏకాంతముగా నాతనినే పూజించుచుండి సుఖముగా పరమ పదించెను.

రాణీ మీనాక్షమ్మగారు క్రీ. శ. 1731 - 1738.

విజయరఘునాథచొక్కలింగనాయఁడుగారికి సంతా నము లేనందున నాయన భార్యయగు మీనాక్షమ్మగారు రాజ్యమునేల [illegible]. మరియు తిరుమల నాయఁడుగారి వంశస్థు నొకనిని దత్తు చేసికొనిరి. ఆ సమయమున ద వాయి వెంకటాచారి మున్నగు వారికి ఈ దత్తు యిష్టము లేదు. వేరె వారొకరికి రాజ్యము రావలయునని వాదింపు చుండిరి. ఇందువలన స్పర్థలు అధికమై సంస్థానమున పార్టీ ఏర్పడెను.

ఈ సమయముననే చందాసాహెబు దక్షిణముపై దండెత్తి మధుర మున్నగు ప్రదేశములలోని బహుభాగములను వశము చేసుకొన్న దేగాక మీనాక్షమ్మను బంధిఖానా యం దుంచ దలంచెను. యీ విషయము నంతయు తెలిపినపిదప నిక ప్రాణము నిలుపరాదని తలంచి, మానవతియు, పతివ్రత యునైన యామె పాషాణమును దిని మరణించెను.

విమ్మట ఈమె స్వీకారపుత్రుని తండ్రియగు బంగారు తిరుమలనాయఁడుగారు సంస్థానమును వశముచేసుకొన నెంచి, అపుడు అధికముగా "సతారా" మహారాష్ట్రుల దగ్గరకు పోయి మొఱపెట్టుకొన వారభయమిచ్చి దక్షిణమునకు దండెత్తివచ్చి చందాసాహెబును బంధించి తీసుకొనిపోయి "సతార"యందు బందిఖానాలో నుంచిరి. ఈ విధముగా నభయమిచ్చిన "సతార" మరాటివారు మధురను బంగారు తిరుమలనాయఁడుగారికి ఒప్పగించనందున, నాయఁడుగారు నైజామువారియొద్దకుపోయి చెప్పికొనిరి. అపుడు నైజాం వారు చాలా వ్యసనముచెంది తమచే ఆర్కాడునందు ఏర్పరుపబడిన అన్వర్ ఉద్దీన్ ఖానుకు బంగారు తిరుమల నాయఁడుగారిని, అతని కుమారుని ఒప్పగించి వీరిద్దరికిని అనుదినము 400 రూప్యము లిచ్చుటను, అచిరకాలముననే మధురను వారి స్వాధీనము చేయవలసినదనియును చెప్పి పుచ్చెను. ఈ అన్వర్ ఉద్దీన్ ఖాను కొన్ని దినము లీవిధముగానే యిచ్చుచుండి మధురను వీరికిప్పించుటకు ఇష్టము లేనివాడై బంగారు తిరుమలనాయనికి పాషాణమిచ్చి 1748 సం॥ లో చంపెను. ఈ విషయమెఱింగిన నతని కుమారుఁడు పారిపోయి శివగంగ యందలి కరిచ్చికి పోయెను.

ఇత్యాది సంఘటనలచేత మధురకు 1741 సం॥ మొదలు రాజు లేకుండెను. తరువాత శివగంగజమీందారును,

రామనాథపుర సేతుపతియును గూడి బంగారు తిరుమల నాయని కుమారుఁడగు విజయకుమార నాయునకు మధురను 1742 సం॥ మున పట్టాభిషేకము చేసిరి.

కాని యీ విజయకుమార నాయఁడుగారిని ఆ వత్సరమునందే మహమ్మదీయులు కరిచ్చుక పోవునట్లొ నరించి మధురను వశము చేసుకొనిరి. ఈ కరకలయందే జగడములుగల్గి పోరాడుచుండగా 1785 సం॥ మున మధుర ఆంగ్లేయుల స్వాధీనమైనది. అప్పటినుంచి ఏ కష్టములు లేక ప్రజలు సౌఖ్యముగా నుండిరి.

ఈ విధముగా చంద్రవంశ క్షత్రియకులతిలకులైన యయాతియొక్క సంతతివారగు బలిజరాజ వంశీయులగు ఆంధ్రరాజులు మగధదేశము వదలి దక్షిణమునకు వచ్చి ఉజ్జయిని, కొండవీడు, ఓరంగల్లు, కళ్యాణ నగరము, విజయ నగరము (ఆనెగొంది) మున్నగు ప్రదేశములందు విక్రమార్క, చాళుక్య, కాలచూర్య, గజపతి, నరపతి, మున్నగు నామములతో సంస్థానములను నిర్మించి ఏలిరి. ఆ వంశస్థులగు చెన్నప్పనాయఁడు మున్నగువారు తంజావూరు (చోళదేశ) రాజులుగను; విశ్వనాథనాయఁడు మున్నగువారు మధుర (పాండ్య దేశ) రాజులుగను; విజయభూపాలనాయఁడు మున్నగువారు లంక (సిలోన్, సింహళము) రాజులుగా ఏలుచుండిరి.

కాలపరిణామముచేతను, కలిధర్మము ననుసరించియు చంద్రవంశ ఆంధ్రక్షత్రియ బలిజవారు పదభ్రష్టులైరి. అందువలన హీనజాతివారెల్లరును బలిజవారమనియు, గౌరవులమనియు నామముల నుంచుకొని నాయఁడులను పేర వ్యవహరించుకొనుచున్నారు.

పదునాఱవ ప్రకరణము.

ప్రస్తుతము మధుర ఆంగ్లేయుల వారి స్వాధీనమైన జిల్లాగానున్నది. ఈ జిల్లాయందు పాళేగాండ్లను, జమీందార్లను అనేకులు కలరు. వారియందు పాళేగాండ్ల కొందఱిని తెలుపుచున్నారము.

1. ఎచ్చక్క నాయక్కనూరు; 2. దేవారం; 3. బోడి నాయక్క నూరు; 4. కండప్ప నాయక్కనూరు; 5. దేవదానపట్టి; 6. దొడ్డియన్ కోట; 7. నిలకోట; 8. అమ్మయనాయక్క నూరు; 9. అంబలత్తూరు; 3. తపస్సుమేడ; 11. యమకాలపురం; 12. మరవనాడు; 13. చొక్కంపట్టి; 14. పల్లియప్ప నాయకనూరు; 15. ఇడయకోట; 16. మూంపట్టై; 17. విరూపాక్షి. ఇవి పాళేగాండ్లనాడు నామమున చిన్న జమీందారు లుండు ముఖ్యగ్రామములు. వీరెల్లరును కంబళ జాతియందు చేరినవారు. వీరి కెల్లరికిని "నాయక్కర్" అను బిరుదము కలదు.

18. కొంబి:- ఈ పాళేగార్లకి ''కవుండర'' అను బిరుదము గలదు. కంబళ జాతిలోనివాడే.

19. ఎరిమోడ:- 20. మాదూరు:- ఈ ఇద్దరు పాళేగాళ్లను ''నాయుడు'' అను బిరుదముగల బలిజ వంశస్థులు.

21. పళని:- 22. అయ్యక్కాడి:-- ఈ ఇద్దరు పాళేగాళ్లను వేలవాంధ్ర వంశస్థులు. అంటే శరబజాతి యందలివారు. వీరికి ''నాయక్కర్'' అను బిరుదము గలదు.

కొందఱు పెద్ద జమీందార్లనుగూర్చి చెప్పుచున్నారము.

వడకర్రై జమీందారు.

ఈ వడకర్రై జమీనును నిర్మించిన వాడు రామభద్రనాయుడు. ఇతడు పూర్వము చెప్పిన విశ్వనాథనాయని తండ్రియగు నాగమనాయుని కడసైన్యాధిపతిగా నుండెను. నాగమనాయుడు చోళరాజుపై దండెత్తిన సమయమున రామభద్రనాయుడుగారు విశేష సహాయమొనర్చి నందునను, నాగమనాయుడు కాశికి పోయినపుడు అతనికి బదులుగా విజయనగర సైన్యమునకు దళాధికర్తగానుండి కార్యము బాగుగా నిర్వహించినందునను, నాగమనాయుడుగారు యీ జామీనును ఇచ్చిరి. అప్పటినుంచి వీరి వంశీయుల చేతనే పరిపాలింపఁబడుచున్నది.

ఎట్టియాపురం జమీందారు.

ఈ జమీందారుకు మధురయందును తిన్నెవెల్లి జిల్లాయందును గ్రామాలుకలవు. ఈయెట్టియాపురం తిన్నెవెల్లి జిల్లాయందున్నది. ఈ సంస్థానమునకు ఆది పురుషుడగు ఎట్టియప్ప నాయడు సుమారు 1500 సం॥ మునకు తరువాత విజయనగరమునకుపోయి, నరపతులవలన గౌరవమునుపొందుచు కొని, వారిచే నీ సంస్థానమును పొందెను. అందువలన నీ గ్రామమునకు ఎట్టియా పురమని పేరిడెను.

ఇంకను మధురయందు నాయడుగార్ల పాలనాకాలమున సహాయము చేసినవారికి జహగీర్లు ఇవ్వబడెను. వారెల్లరు నిప్పుడు సంస్థానాధిపతులైరి. అట్టివారియందు గొందఱిని వ్రాయ తెలుపుచున్నారము.

రామనాథపురము - సేతుపతి సంస్థానము.

ఈ సంస్థానాధిపతులు మరజాతి యందలివారు. రామేశ్వరమునకు సమీపముననే సేతువు మున్నగు ప్రాంతములకు అధికారులగుటవలన ''సేతుపతి'' అనుబిరుదముగలదు. ఈ సంస్థానమువారు చాలాకాలముగా గొప్ప కీర్తి ప్రతిష్ఠలం బొందినవారుగను, చోళపాండ్య రాజులకు సహాయముచేసినవారుగనై యున్నారు. బహుశః క్రీ. పూ. 1070 సం॥ మునుంచి యీ సంస్థానము వృద్ధిగానున్నది. అప్పటినుండి ఇప్పటివరకును ధర్మవిషయముగను, విద్యావిషయములలోను

వేలాది ధనమును ఖర్చు చేయుచున్నారు. విద్యావిషయమున ఇప్పటివరకును పేరుగానున్న సంస్థాన మిదియొక్కటియే.

శివగంగ సంస్థానము.

ఈ సంస్థానము రామనాథపురం సంస్థానములోనుండి భాగింపబడినది. ఈ సంస్థానాధిపతులును మరవజాతిలోని వారే. కాని వీరికే "దేవర" అను బిరుదముగలదు. ఈ సంస్థానము బహుశః క్రీ. పు. 1720 లో జన్మించినది.

పుదుకోట సంస్థానము.

ఇది పూర్వము తంజావూరు సంస్థానమునకు లోంగియుండెను. తరువాత యీ సంస్థానాధిపతులు ఒనర్చిన సహాయమునకొరకై బహుశః క్రీ. పు. 1600 సం॥ మున ఇప్పించబడెను. ఈ సంస్థానాధిపతులు మరవజాతి యందలి వారైనను వీరికి "తొండమాన్" అను బిరుదముకలదు.

పదునాలుగవ ప్రకరణము.

బలిజవంశ గృహనామాది వివరణము.

శ్రీ చంద్ర వంశ క్షత్రియులగు దేశబలిజ వారను గౌరవులయందు రాజబంధు, మహాబంధు, గోష్ఠిబంధు, బహుబంధువులని నాలుగు వర్ణములు గలవు. వివరముగా శ్రీ వంశ ప్రకాశికా గ్రంథమున వ్రాయబడినది. మేమిట సంగ్రహముగా వ్రాయుచున్నారము:—

శ్రీ చంద్రవంశ క్షత్రియులగు గౌరవులనిమెడి బలిజ వారియందు కోటబలిజవారనియు, పేటబలిజవారనియు రెండు విధములుగలవు. కోటయనగ విజయనగరపు కోట యని తెలియనగును. ఈ కోటవారికే దేశబంధువారను మరొక నామముగలదు. వీరియందు రాజబంధు, మహాబంధు, గోష్ఠిబంధు, బహుబంధువులని నాలుగు వర్ణములు గలవు. వీరెల్లరును నాయనివారు, సెట్టివారు, రాయువారు, రాజువారు, రావువారు, వకీలువారు అను ఆరు పేర్లవారు వ్యవహరింపబడుచున్నారు.

ఈ నాలుగు బంధువులందు రాజబంధుజన కూటస్థుల గృహనామాది వివరణము

శుభమును కలుగజేయు చంద్రవంశ క్షత్రియులగు కోటబలిజవారిలో చతుర్బంధువులు గలరనియు, వారు రాజబంధువులనియు, బహుబంధువులనియును పిలువబడుదురని భావము.

వీరిలో రాజబంధుకూటస్థులెవరనగా:

1. గరికపాటివారను పాండ్యమండలాధీశ్వరుండైన విజయరంగ చొక్కనాథనాయనివారు.
2. నెదుంగుంద్రమువారు
3. అమ్మకుపూలలసబకు అల్లూరివారను తంజావూరు అధిపతులు విజయరాఘవ నాయనివారు

4. చింతలపురి వారనగా (శ్రీ) ఖండిమహారాజగారు
5. పండ్లపేటవారు
6. పాలపాటివారు
7. పట్టపువారు
8. పగిడాలవారు
9. సెట్టివారు
10. ధనసెట్టివారు
11. బలికోటవారు లేక సాహసులవారు
12. కత్తివారు
13. జగజేతవారు
14. నవరమువారు
15. కరిపేటివారు
16. కంచివారు
17. గంధపువారు
18. కడియాలవారు
19. ఆసూరివారు
20. శ్రీపతివారు
21. చెంజివారు.
22. వజ్రాలవారు
23. నిమ్ముడివారు
24. నీలకంఠమువారు

25. డేగలవారు
26. బిరుదువారు
27. రాయకులమువారు
28. విజయమువారు
29. నరనావారు
30. బండారమువారు
31. మంచాపాత్రమువారు
32. మునగలపేటవారు
33. అంజేటివారు
34. దళవాయివారు
35. తియ్యలవారు, లేక చిత్రాలవారు
36. చంద్రగిరివారు
37. పురమువారు
38. పర్వతమువారు
39. ఉదయగిరివారు
40. బంతికట్టువారు

అనియెడు 40 గృహనామములు వారును, వీరి పూర్వులును రాజబంధువులని పూర్వము విజయరంగ చొక్కనాథేంద్రుడు రాజకులమువారు తెలుసుకొన. శ్రీరంగ నాయకుల సన్నిధిని బంధువులందఱును వినునట్లు చెప్పిరి వీరికి రాజ బంధువులనియు, రాజశ్రేష్ఠులనియు, ఏలినవారనియు,

చోళపాండ్య దేశాధిపతులనియు, ఖండివారనియును ప్రచార నామంబులు కలవు. వీరికి భృత్యత్వమును, వెండి భూషణములును లేవు.

వీరి సంఘ వాసస్థలములు :- బాగలూరు, నారికల్లు, రాయవేలూరు, వెల్లికురిచి, విరాచ్ఛిల, పనయూరు అనున వని తెలియవలెను.

మహాబంధు జనకూటస్థుల గృహనామాది నిర్ణయము.

1. పైడియాంవులవారు
2. బంగారు కత్తివారనెడు గరికెపాటివారు
3. మెండుగుట్టలవారు
4. బ్రహ్మముడివారు
5. మొనలవారు
6. సామువారు
7. జవ్వాజివారు
8. ఆదివారు
9. దూదివారు
10. నిండుకులమువారు
11. సంపంగివారు
12. భారివారు
13. చిరుతవారు
14. గంధాలవారు
15. అరసవారు
16. పులిగుచ్చువారు
17. ఇండ్లవారు
18. కొనకావారు
19. గోపిసెట్టివారు
20. మేడిసెట్టివారు
21. ఏనుగులవారు
22. కుంచావారు
23. వల్లెవాట్లవారు
24. రథాలవారు
25. కత్తివారు
26. ముత్యాలవారు
27. సాయసవారు

28. జెట్టివారు
29. పట్టేటివారు
30. బండ్లపల్లెవారు
31. అండెవారు
32. ఆలంబాకవారు
33. జనకలవారు
34. విజెమువారు
35. కాలపురివారు
36. లాయరివారు
37. పావడావారు
38. వంగావారు
39. పోగులవారు
40. మండివారు
41. పూసపాటివారు

అను ఈ పలుబడియొక్క గృహములవారును, వీరి యొక్క ఆది సంబంధులను మహాబంధువులని విజయరంగ చొక్కనాథేంద్రుడు రాజకులమువారు తెలుసుకొని శ్రీరంగమునందు శ్రీరంగనాయకుల సన్నిధిని బంధువులందఱు వినునట్లు చెప్పిరి. వీరలకు మహాబంధువులనియును, పాండ్య రాజ్యశేఖరులనియును, కులశ్రేష్ఠులనియును, ప్రచార నామములు కలవు. వీరికి నాలుగు తెగలవారగు బంధువుల యందును ప్రథమ మర్యాదచేయుట కలదు. వీరి స్త్రీలు మెట్టెలను ధరింపరు.

వీరల నివాస స్థలములు

శ్రీ జగన్నాథము, విజయనగరము, రాజమహేంద్రవరము, సింహాచలము, దక్షిణమథుర, కొత్తకోట, పెరియకుళం, శ్రీహనుమత్పురియును, హనుమత్పట్టివాడి, అరుం దాణి. ఇవి నివాసములని యెఱుంగనగును.

గోష్ఠిబంధుజన కూటస్థుల గృహనామాది వివరణము.

1. పైడిపాటివారు
2. తోటవారు
3. గట్టువారు
4. గుడిమెట్టివారు
5. గవనాలవారు
6. నాలివారు
7. అయిలివారు
8. అసూరివారు
9. బంజ్యాలవారు
10. అంబివారు
11. కుప్పాలవారు అను కొప్పువారు
12. శీలలవారు
13. కీర్తివారు
14. సాధనవారు
15. పగడాలవారు
16. పోగులవారు
17. ఇండ్లవారు
18. ముత్యాలవారు
19. కమతంబువారు
20. రామాయణమువారు
21. రాజనాయనివారు
22. కొట్టెవారు
23. కోలవారు
24. మాలుసెట్టివారు
25. ఎరసుబ్బువారు
26. ఎరసెట్టివారు
27. చిన్నమసెట్టివారు
28. బాలుసెట్టివారు
29. నిరామువారు
30. బొబ్బిలివారు
31. దళవాయివారు
32. కాటులవారు
33. చంద్రాతువారు
34. చల్లావారు
35. ఆకులవారు
36. నర్రావారు
37. ధనాలవారు
38. తిరుమలసెట్టివారు
39. వేరావసమువారు

40. సుంకరవారు
41. మంకువారు
42. అరుగులవారు
43. బియ్యారపువారు
44. కొలుకులవారు
45. ఛత్రివారు
46. కటకమువారు
47. కనకాలవారు
48. మన్నెంపువారు
49. ఒంటివారు
50. బీగాలవారు
51. కరివారు
52. భోగినివారు
53. పోల్నురాజువారు
54. చందువారు
55. బీసాపత్రివారు
56. అల్లరివారు
57. భండారివారు
58. పాండురంగమువారు
59. రమ్యపురమువారు
60. తేకూరివారు
61. మేడూరివారు
62. నూసూరివారు
63. ములకవారు
64. నేతివారు
65. సామ్ములవారు
66. కొత్తపేటవారు
67. బాలునాయనివారు
68. పున్నావారు
69. బండికోటివారు
70. అలవారు
71. పసుపులేటివారు
72. గానాలవారు

అను యీ 72 గృహముల వారును, వీరి ఆదిసంబంధులను గోష్ఠిబందువులని విజయరంగ చొక్కనాథేంద్రుడు రాజకులము తెలుసుకొని, శ్రీరంగంబున శ్రీరంగనాయకుల సన్ని

ధిని బంధువులందఱు వినచెప్పిరి. వీరిని గోష్ఠి బంధువులనియును, భక్త శ్రేష్ఠులనియును వ్యవహరించెదరు.

వీరి సంఘము నివసించు స్థలములు:— తిరుపతి, చెంగారెడ్డిపల్లె, ధర్మపురి, సత్యదర్శనపురము, శ్రీ దివ్యజ్ఞానపురము, అయోధ్యాపురి మున్నగు గ్రామములని నెఱుంగ నగును.

బహుబంధుజన కూటస్థుల గృహనామాది నిర్ణయము.

1. కావేరివారు లేక జగదేవభుజబలరాయలవారు
2. గునిసెట్టివారు
3. గోవువారు
4. అల్లంవారు
5. ఆకులవారు
6. మహీపతివారు
7. నిజపతివారు
8. మానంవారు
9. సింగంసెట్టివారు
10. లక్కసెట్టివారు
11. బిరుదువారు
12. సుక్కడివారు
13. పెనుకొండవారు
14. జబ్బావారు
15. ఆరణివారు
16. గాజువారు
17. నగులూరివారు
18. శ్రీరామవారు
19. ఆవులవారు
20. అత్తిలివారు
21. చలిపందలివారు
22. పాయసంవారు
23. జక్కావారు
24. బాలేరావువారు
25. తోటవారు
26. పోసంవారు
27. దళవాయివారు
28. నిమ్మలవారు
29. మేడిదవారు

30. గాడివారు
31. కాంకంఠమువారు
32. పాండురంగమువారు
33. భానుసెట్టివారు
34. గంగసెట్టివారు
35. పోలముసెట్టివారు
36. గుత్తాలవారు
37. తూమువారు
38. తిరుపతివారు
39. సింగాణివారు
40. కుమ్మవారు
41. సాయనవారు
42. భజనవారు
33. నగసాలవారు
44. ముత్యాలవారు
45. బోయినవారు
46. అయ్యలవారు
47. అంభీరవారు
48. ముప్పత్తివారు

అను యీ 48 గృహముల వారును వీరి పూర్వులును బహుబంధువులని విజయరంగచొక్కనాథేంద్రుఁడు రాజకులము తెలియనుడివిరి. వీరిని బహుబంధువు లనియును, కాతులనియును, వీరభటులనియును, హస్తినాపురము వారనియును వ్యవహరించెదరు.

వీరి సంఘములు, నివసించు ప్రదేశములు :- వెంకటగిరి, జలకంఠపురి, మన్నారుగుడి, విళక్కుడి, వెంబలకుడి, కోయంబుత్తూరు, ముసిరి, శేలం అని యెఱుంగవలయును. పై నుదహరించిన బంధువులు, మహాబంధువులు, బహుబంధువులు, పరస్పరము సంబంధము చేసుకొనుచున్నారు. ఇతరులైన బలిజవారిని అన్యబంధువులనియు, పేటబలిజవారనియు చెప్పుచున్నారు.

వీరేగాక యింకను మఱికొందఱు వేర్వేరు పేరులతో దక్షిణ ఆర్కాడు జిల్లా ప్రాంతమునందలి బలిజవారని తెలియబడుచున్నారు.

వారినిగూర్చి ఇట తెలుపుచున్నారము :-

1. దాసరికిచ్చి వారు
2. వొల్లి ,,
3. [illegible] ,,
4. [illegible] ,,
5. పుష్పాల ,,
6. విరూపాక్షి ,,
7. పేలము ,,
8. వెంకటగిరినాయుని ,,
9. అదిశెట్టి ,,
10. మొయిలాపేట ,,
11. గజ్జల ,,
12. బంగాళము ,,
13. సకలము ,,
14. నాజరు ,,
15. భువనగిరి ,,
16. చెంగల్పట్టు ,,
17. నల్లవాండి ,,
18 కట్టయాంకుప్పము వారు
19. అనక్కాపేట వారు
20. సంకు ,,
21. అల్లి ,,
22. పుట్టా ,,
23. తిమ్మా ,,
24. సొరుగాయల ,,
25. అరణి ,,
26. కస్తూరి ,,
27. కొండప్ప ,,
28. జడలూరి ,,
29. సంది ,,
30. చేమకోట ,,
31. అళకాద్రి ,,
32. అన్నదానపేట ,,
33. మేడపాక్కం ,,
34. కారతె ,,

35. పుష్పాల ,,
36. తిరుచినాపల్లి ,,
37. చిత్రాల ,,
38. పోర్తుగీసు ,,
39. అస్తూరి ,,
40. వృద్ధాచలము ,,
41. సున్నపు ,,
42. సాగోలు ,,
43 పిసుసు ,,
44. పుదుచ్చేరి ,,
45. నడుకుప్పము ,,
46. తిరుమలనాయని ,,
47. మిట్టపాళెము ,,
48. చెంబేటి ,,
49. దూసి ,,
50. ఒళుక్క ,,
51. కద్పూరి ,,
52. జల్లి ,,
53. గంధపూడి ,,
54. దేవనాయకసెట్టి ,,
55. గొల్లపాళెము ,,
56. నాగపట్టణము వారు
57. తొలసింగము ,,
58. గూడలూరి ,,
59. తొండమానత్తం ,,
60. కొండి ,,
61. పాయసము ,,
62. పగడాల ,,
63. ఉప్పు ,,
64. పట్టణము ,,
65. వేంబు ,,
66. బాలగురు ,,
67. లోకయ్య ,,
68. ఏపూరు ,,
69. వెంకటసుబ్బు ,,
70. ఎకకనాటి ,,
71. కోవిర్లూరు ,,
72. ఎలుమేటి ,,
73. వరదయ్య ,,
74. కొల్లిరుసు ,,
75. బాలముద్ద ,,
76. కుప్పచ్చి ,,

77. చంద్రాల వారు
78. ముద్దురంగము ,,
79. చిత్తూరి ,,
80. కలశపాకము ,,
81. కోనేటి ,,
82. పిల్లాకిగుడి ,,
83. ఓడలపట్టు ,,
84 బిచ్చము ,,
85. ఆలపాకము ,,
86. సుపాయి వారు
87. వెళంగల్పట్టు ,,
88. కందంబాళయం ,,
89. నామాల ,,
90. చిదంబరము ,,
91. పుదుక్కాడ ,,
92. ముద్దు ,,
93. వరవాడి ,,
94. మామిడిమాకు,,
95. తిరువాడివారు

ఈ పైన చెప్పబడినవారు జనకల, (ముద్గల) ముదుగల, పుష్పాల, పైడిపాల, విష్ణు, (కాశ్యప) కాశి, అత్రింతల, గంధమువారి, మోరసగల గోత్రీయులని యెరుంగునది.

మద్రాసు ప్రాంతమునగల బలిజవారి ఇంటిపేరులను వ్రాయుచున్నారము.

1. కేసు వారు
2. సానా ,,
3. కప్పముసానా ,,
4. గొడుగులసానా,,
5. గువ్వలసానా ,,
6. నరహరి ,,
7. దొండపట్టి వారు
8. అరణి ,,
9. గాదెల ,,
10. శతకంచేటి ,,
11. మారిసెట్టి ,,
12. పగడాల ,,

13. సాయంకు వారు
14. రాపూరి ,,
15. తొండాపురి ,,
16. నీలకంఠము ,,
17. ఇరుప్పూరి ,,
18. భూపతి ,,
19. నీలి ,,
20. ఆవుల ,,
21. తొండుల ,,
22. చిలముస్తూరి ,,
23. నెల్లూరి ,,
24. రాజమల్లి ,,
25. కోడంబాకము ,,
26. తెప్పల ,,
27. మిర్యాల ,,
28. తలిసెట్టి ,,
29. గరడి ,,
30. మాచి ,,
31. దొంట్లి ,,
32. ముత్యాల ,,
33. పోకల వారు
34. తోట ,,
35. పొన్నేరి ,,
36. బిరివెళ్ల ,,
37. పొన్నగంటి ,,
38. సనగా ,,
39. కత్తుల ,,
40. ఉడత ,,
41. అరసాపూరు ,,
42. సాదన ,,
43. మెట్టు ,,
44. తూము ,,
45. నాగలాపురము,,
46. కవిజయము ,,
47. పెనుకాపూరి ,,
48. హేరంబిసెట్టి ,,
49. పలుకూరి ,,
50. గడ్డము ,,
51. అల్లము ,,
52. గంగిపట్టి ,,
53. దొండపట్టివారు

వీరందఱును రత్నాల బలిజవారిలో కలసినవారు.

ఈ గృహములవారు జనకల గోత్రము, కాశిగోత్రము, సెట్టి గోత్రము, మల్లెల గోత్రము, అక్షంత గోత్రము, పైడిపాల గోత్రము కలవారు.

ఇంకను కొందఱిని చెప్పుచున్నారము.

1. [illegible]	వారు	6. [illegible]	వారు
2. [illegible]	,,	7. [illegible]	,,
3. [illegible]	,,	8. వెంగవాసి	,,
4. [illegible]	,,	9. [illegible]	,,
5. [illegible]	,,	10. నీలకంఠము	,,

మద్రాసునందలి మూలకమ్మల బలిజవారి గృహనామములు.

1. మోదరపు	వారు	8. ఎనుముల	వారు
2. జగ్గా	,,	9. సాధు	,,
3. పంటల	,,	10. గడుదాసు	,,
4. గ్రంధి	,,	11. జమ్మి	,,
5. పురము	,,	12. దాడి	,,
6. కోట	,,	13. పసుపులేటి	,,
7. పోతుల	,,		

అను గృహనామములు కలవారు.

పెరిక బలిజవారి ఇంటిపేర్లు.

నూతనపాటి, మన్నూరిపేట, కడియం, ముత్తం, పంటల, గోడే, గొట్టే, గొద్దే, దాసరి, పోతము, ఖేరి, తంజావూరి, సైరి, కఠారి, రామధేను, చండిఖంబి, కత్తి, రాజమహేంద్రవరము, సంగం, మెడితము, పట్టే, ఖాను, మున్నగు గృహనామముల గలవారు.

పెరికబలిజవారియందు చాలామంది విశాఖపట్టణము, రాజమండ్రి, బందరు, చిత్తూరు జిల్లాలో సోమలం, చంద్రగిరి మున్నగు కొన్ని ప్రదేశములయందు మాత్రమే యున్నారు.

ఈ పెరిక బలిజవారికి తెలుగు జిల్లాల యందుండు వారికి రాజుగారు, రావుగారు, వజీరుగారు, బాబుగారు, అను బిరుదములు కలవు.

మధుర, తిరునల్వేలి, శ్రీవిల్లిపుత్తూరు, మున్నగు ప్రాంతములందు బలిజవారి గృహనామములను తెలుపు చున్నారము:—

మెండుకుండల, పసుపులేటి, లొండేటి, పెద్దిరెడ్డి, ముళనము, మన్న, కోల, శ్రీపాదము, సాయన, పడవేటి అను గృహనామముల గలవారు.

వీరు కాశ్యప గోత్రము, జనకుల గోత్రము, దశరథ గోత్రములందు కలసినవారు. వీరందఱును 420 సం॥ లకు

పూర్వము విజయనగరమునుండి నాయఁడుగారి సంస్థానము వృద్ధిగానున్న సమయమునవచ్చి చేరిరి. వీరి బంధువు లందఱును ఈ ప్రాంతములలోని వారే.

మధుర, తిరునెల్వేలి, శ్రీ వైకుంఠము, వీరరాఘవపురము, పాలయంకోట, కల్లడకురుచ్చి, మున్నగు ప్రదేశమందలి బలిజవారి ఇండ్లనామములు:—

గంభీరము, మల్లెని, నెడుంగొండము, కోట, పెనుగొండ, గున్న, సురభి, శీతము, కత్తి, చేకత్తి, జగతి, సత్రము, నక్కల, పెరుగు, తోట, పసుపులేటి, పట్టాల, కొండాడు, పసుపుతెక్కల, కొండ, పిండి, పసుపు, మందల అను గృహనామముల గలవారు.

వీరిగోత్రములు:—దశరథగోత్రము, జడపాలగోత్రము, పాలగోత్రము, మత్స్యగోత్రము, జనకలగోత్రము, కూర్మగోత్రము, వరాహగోత్రము, నరసింహగోత్రము, వామనగోత్రములలో చేరినవారని తెలియవలెను.

పాఠకులకు విసుగుజనింప కుండుటకై స్థలముల నిర్దేశింపక గృహనామాదులను మాత్రమే వ్రాయుచున్నారము.

అద్రి, అచ్యుత, అశ్విని, అమరపాల, అరణి, అంగుళి, అంచాలి, అష్టాక్షరము, అనురాధ, అశ్వకల్ప, అంశ, అంజన, హరిదాసు, అంజేటి, అంబారి, ఆలుగంటల, రాజపాల, రంభా, రాజశేఖర, రంగరాయ, ఈను, ఈరు,

ఎఱమచ్చ, ఎలుగుల, ఎయ్యారి, ఏనుగుల, ఏనాది, అయ్యారి, ఐదిండ్ల, ఒప్పారి, ఒరపు, గండభేరుండ, గంధం, గిద్దా, కొప్పము, గరుడ, కాశి, గంభీర, ఖర్జూర, కిరీటము, కోట, గోపాల, కంబుకి, కాళహస్తి, గర్జన, గోష్ఠి, గోకుల, గూని, కంభము, గొబ్బి, గోరస, కుండదేవర, కాతాల, కటకము, కుప్పము, [illegible] కట్టు, కొంగు, కేశిమతము, గుడి, చుట్టు, గంగమ్మ, చక్కి, సింగము, సుందర, చోడపాల, సుకుమార, చేది, స్వయంసేవ, సుగంధ, చతురంగము, సంపన్న, సంతతి, సగోత్ర, సుమంతు, చిల్లా, సాంబ్రాణి, సోము, సంపు, సంఖుల, సిలా, చక్రము, సారథి, సంకు, సురభి, సాక్షి, చల్లా, సోమిశెట్టి, సున్నము, సవరము, చల్లని, సరము, చౌదరి, చంబేటి, బొంది, జమ్ములమడుగు, జీని, జంగమయ్య, జుట్టు, జొన్నల, జోగి, జగన్నాథము, జల్లి, డబేదారు, డమారా, దాడి, తిత్తి, దీపము, దేవతంబూరి, తీర్థము, తులశి, దామర్ల, దేవరాయల, దాది, తూముల, ధూపము, దనవము, నామాల, నోటిబీగము, పత్తి, పాలు, పూసపాటి, పట్టనామము, భోజరాజు, పులోపాలక్షి, బసవ, పండరిపురము, తెల్లము, మరకతము, ముడుకుల, మేడ, మల్లికార్జున, మల్లెని, మన్నెము, మంగి,

మిరపకాయల, మురికినాటి, మున్సూనాటి, రథాల, రాయదుర్గము, వజ్రాల, విన్నపము మున్నగు గృహనామములు కలవారు

ప్రప్రథమమున బలిజవారు వేయియిండ్లవారనియు, అనేకులు నశించిరనియు, ప్రస్తుతము 300 గృహములవారే కలరనియు కొందఱు చెప్పుచున్నారు.

1891 సం॥ మున జనగణన గ్రంథములో మిస్టర్ "[illegible]" గారుగారు బలిజవాండ్రు 650 గృహముల వారు కలరని వ్రాసిరి. అయినను ప్రస్తుతము ఆ ప్రకారముగా కనబడ లేదు.

సామాన్యముగా ఈ బలిజవారి గృహనామములచే ప్రయోజన మేమనగా:— ఆయా కుటుంబీకుల గౌరవమును, వారి ఉద్యోగము, వారున్నప్రదేశము, వారి వ్యాపారము మొదలగునవి స్పష్టమగుట కొఱకేయని తెలియ దగినది.

కొందఱు గృహనామములను తెలిసికొనకనే యున్నారు. అందువలన మిక్కిలి చెడుకలుగు చున్నది. అప్పుడప్పుడు లిఖించునట్టి పత్రములు, దస్తావేజులు మున్నగువాటిలో బాగుగా తమతమ యింటిపేరు, కులము, గోత్రము, సూత్రములను వ్రాసియుంచ వలయును. ఇంతేగాక ప్రతి కుటుంబము వారును తమతమ పూర్వులయొక్క వంశావళిని అవశ్య

ముగా వ్రాసి యుంచవలయును. ఇట్లు వ్రాయకున్న అనేక బలిజలు తమతమ యిండ్లపేర్లే తెలియక యున్నారు. ఇందు వలన శుభాశుభ సమయములలో పురోహితుఁడు యజమానిని కని, ఇంటిపేరు చెప్పుమని యడిగినపుఁడు, ఆ యజమాని మినకరించినచో ఆ పురోహితుఁడే నోటికి వచ్చినట్లు తనకు కనబడుచున్న వస్తువులనుజూచి కర్పూరమువారు, సాంబ్రాణివారు, పుష్పాలవారు, అక్షంతలవారు అని చెప్పి పోవుచున్నాఁడు. కావున యికమీదనైన ఇటువంటి లోపములు రాకుండా చూచుకొన వలయును.

పదునైదవ ప్రకరణము.

బలిజవారి గోత్ర వివరణము.

ప్రప్రథమమున బలిజవారికి కాశ్యప, భారద్వాజ గోత్రము లుండెను. ఆ మీద అత్రి, అంగిరస, మరీచి మొదలగు గోత్రములు కలిగెను దక్షిణ దేశమునందుండు బలిజ వారికి కాశ్యప, చలవ, జనకల, దశరథ, ఓడపాల, కాశి, సెట్ల, మల్లెల, అక్షంతల, పైడిపాల, ముదుగల (ముద్గల), పుష్పాల, గంధము, మోరసాల, జడపాల, మత్స్య, కూర్మ, పరమానరసింహ, మహీపతి మున్నగు గోత్రములను కల్గి యుండిరి.

బలిజవారి సూత్ర వివరణము.

బలిజవారి యందనేకులు బోధాయన, అశ్వలాయన, అపస్తంభ, కాత్యాయన సూత్రముల ననుసరించిన వారుగా కానవచ్చు చున్నారు.

బలిజవారి మత వివరణము.

బలిజవారు ప్రథమమున బౌద్ధులై యుండిరి. తరువాత శైవ, వైష్ణవ, మతస్థులై అనేక శివాలయములను, విష్ణాలయములను కట్టించిరి. ఆ శివకేశవాలయములు నేటికిని ప్రసిద్ధముగా నున్నవి. అయినను ప్రస్తుతము బలిజవారియందు నూటికి 99 మంది వైష్ణవ మతస్థులుగను, ఒక్కడు శైవ మతస్థుడుగను తెలియవచ్చు చున్నది. ఇదిగాక విద్యాధికులు గాని బలిజవారు తమకుతోచిన దేవతల పూజించుచున్నారు. సామాన్యముగా కొందఱు చాత్తాద వైష్ణవుల యొక్క ఆచార వ్యవహారముల ననుసరించు చున్నారు.

బలిజవారియొక్క జాతకర్మాదుల విధి.

శ్రీ చంద్రవంశ క్షత్రియులైన బలిజవారు లేక గౌరవులందు శిశువు మాతృగర్భమునుండి వెడలినతోడనే పురుషుడైనచో బొడ్డునాళమును ఛేదింపక పూర్వమే జాతకర్మముచేసి, తరువాత నాళమునుకోసి, నేయి లేక తేనె యందు తిరుమంత్రమును లిఖించి, ఆ మంత్రమును

చెప్పుచు, శిశువు నాలుకయందు లేపనము చేయవలెను. శిశువు జనించిన 10 లేక 12 వ దినములో భగవన్నామముచే నామకరణము చేయవలయును. శిశువు పుట్టిన 4 వ మాసమున శిశువును బైటకు తీసుకొనివచ్చి సూర్యునకు చూపవలెను. ఇంకను విష్ణ్వాలయములకు పోవలయును. ఆఱవ మాసమున అన్నప్రాశనము చేయవలెను. సంవత్సరాంతమునగాని, లేక మూడవ సంవత్సరమునగాని చౌలకర్మ చేయవలయును. పంచమ వత్సరమున పంచమ మాసమునందు అక్షరాభ్యాసము చేయవలెను. ఎనిమిది లేక పదునొకండవ సంవత్సరమున వడుగు చేయవలెను. మఱియు చక్రాంకణము మున్నగు పంచసంస్కారములను చేయవలయును.

బలిజవారియొక్క వివాహవిధి.

బలిజవారు ప్రథమమున ధర్మశాస్త్రవిధిగా వివాహము చేయుచుండిరి. తంజావూరును, మధురను పాలించు నాయుడుగార్లు వైష్ణవమతస్థులైనందుచే, వీరు వైష్ణవ సంప్రదాయము ననుసరించి తిరుమణింట్లలో వివాహము చేసినందుచే ఎల్లరును అట్లే చేయనారంభించిరి.

వివాహముయొక్క ప్రథమ దినమున

1. వస్త్రకొలచుట:— శ్రీరంగము, నంబెరుమాళ్ సన్నిధికి అని ప్రారంభించి ముఖ్యమగు తిరుమల, పెరుమాళ్

కోవెల, తిరునారాయణపురము, తిరుక్కోవల్లూరు, శ్రీపెరుంబుదూరు, శ్రీవిల్లిపుత్తూరు, అని తమ శక్తి ననుసరించి 12 సన్నిధులకైనను ధాన్యము కొలువవలెను.

2. ముహూర్త స్తంభస్థాపన:— దీనినే పాల స్తంభమని చెప్పెదరు. ఈ స్తంభము వెదురు, అత్తి, మఱ్ఱి, రావి కొమ్మలలో ఏదైనా ఒకటి వుండవలయును. ఈ స్తంభమును శుభముహూర్తమున మంగళవాయిద్యములతో సుమంగల స్త్రీలు పాటపాడుచుండగా స్థాపింపవలయును.

3. నలుగు:— శ్రీరంగనాథునిపై పాటలు పాడుచు నలుగు నిడవలయును.

4. సభాతాంబూలము:— అప్పటికి వచ్చిన పురోహితులు, బ్రాహ్మణులు, బంధువులు, మిత్రులు, మున్నగు వారికి చందనము, పుష్పము, తాంబూలము నీయవలయును.

ద్వితీయ దినమున

1. నలుగు; 2. నిశ్చితార్థము; 3. సభాతాంబూలము.

తృతీయ దినమున

పాణిగ్రహణ సుముహూర్తము:— దేవబ్రాహ్మణ సమారాధనము; శుద్ధిపుణ్యాహవాచనము, సుంకులు, నలుగు, మంగళస్నానము, పెరుమాళ్ తిరువారాధన, అరమనతోరణము, అఖండదీపము, పుణ్యాహవాచనము, నాంది, నామ

కరణము, అన్నప్రాశనము, చౌలము, కుమార భోజనము, రక్షాబంధనము, పాలికపూజ.

ఉపనయనహోమము:- యజ్ఞోపవీతముతో బంగారు వెండి పోగులనుకూడ చేర్చి ధరించుట.

హోమము:- స్థాలీపాకము, చరువుతో హోమము చేయవలయును.

భిక్షబియ్యము:- గంగాయాత్ర.

(గంగాయాత్ర ద్రవ్యమును పురోహితులకు సమర్పించవలయును.)

ఉపనయన సమయములో భిక్షను పెండ్లి కుమారుని తల్లి, తోబుట్టువులు పెట్టిన తరువాత యితరులు పెట్ట వలయును.

(భిక్ష బియ్యమును, ధనమును పెరుమాళ్లకు సమర్పించ వలయును.)

వివాహ పుణ్యాహవాచనము, లాజహోమము, నవగ్రహపూజ, వజ్రభాండపూజ, అరుంధతిపూజ, మహాలక్ష్మీపూజ, వస్త్రదానము, బాసికములు కట్టుట, కత్తి, కటారి గ్రహించుట, మెట్టెలు ధరించుట.

వరపూజ:- కన్యాదానము చేయునపుడు వరునికి అత్తయు, మామయు పాదపూజచేసి, యనంతరమున దత్తము చేయవలెను.

మధుపర్కము:- మహా సంకల్పము, వధూవరుల వంశావళిని చెప్పవలయును.

మంగళపూజ, ఆచార్యదక్షిణ, గృహస్థాశ్రమోపనయనము.

(ఆచార్య దక్షిణను సంస్కారములుచేసిన ఆచార్యులకు అర్పించవలయును.)

ధారాదత్తము:- "కన్యాం కనక సంపన్నాం" అను శ్లోకమును చదివి దత్తము చేయవలెను. అప్పు డెల్లరును "తథాస్తు" అని అనవలయును.

జిలకర బెల్లము:- ఇది వధూవరుల కిద్దరికిని ఈయవలయును.

మాంగల్యధారణము, పాణిగ్రహణము, శేషబియ్యము (తలంబ్రాలు) కొంగుముడి, సప్తఋషిపూజ, ఆనందపాట.

తాళిబొట్టును కూర్మమువలె చేయవలెను. శంఖచక్ర ఊర్ధ్వపుండ్ర శ్రీ చూర్ణములను బొట్టునడుమ కొందఱు చెక్కించుటయు నున్నది.

మంగళ సూత్రము ఏనిమిది దారములలో దూర్చి ముహూర్తమునాడు ధరింప జేయవలయును. ఆ తరువాత వారివారి యింటి ఆచారము ననుసరించి దారమును వేసి శుభముహూర్తమునందు ధరింపవలెను.

మాంగల్యము అనేక విధములుగా నుండును. వాటిలో శ్రీకూర్మాకృతి గలదియే శ్రేష్ఠమయినది. ఎలనన:- శ్రీరంగము శ్రీరంగ నాచ్చియారు, తిరుపతి అలిమేలు మంగమ్మ, కాంచీ పురమున పెరుందేవి తాయారు, మధుర మీనాక్షీదేవి మున్నగు దివ్యస్థలములందుగల తాయార్ల కంఠములలో ధరింపబడియుండు తాళిబొట్టులు శ్రీకూర్మాకృతిగనే యున్నవి.

అరుంధతి దర్శనము, ఫలదానము, మంగళహారతి, లక్ష్మీదర్శనము, అరమనపూజ (పాలికలు, ఔపాసనభాండము లుండు, స్థలమునందు చేయుఅర్చన.)

పాలు పండ్లిచ్చుట, హారతి, కొంగుముడివిప్పుట, ఆశీర్వాదము, సభాతాంబూలము.

నాలుగవ దినమునందు

నలుగు, పూలబంతు లాడుట, టెంకాయలాడుట, (శీర్పాడల్), టెంకాయల నాడునప్పుడు నాచ్చియార్ తిరుమొయిలో "వారణ మాయిరం" అను వైష్ణవ ద్రావిడ ప్రబంధ పాశురములను పురోహితులు, పెద్దలు చెప్పుచుండగా వధూవరు లాడవలయును.

నాచ్చియార్ సంభావన:- టెంకాయలు దొర్లించు ఆటయందు భార్యాభర్తలుగానుండు హాస్యగాండ్ర జతలకును నాచ్చియార్ దక్షిణను సమర్పించ వలయును. ఆ తర్వాత

మాలలు మార్చుకొనుట:- అనగా వరుడును, వధువును ఒకరి మాల నొకరు ధరించుకొనుట. ఆ తరువాత పాన్పు, హారతి, సభాతాంబూలము, కంకణ చౌర్యము. వధువు చేతియందలి కంకణమును వరుడు దొంగలించుకొని పోయిన పిమ్మట వధువును, వధువు తోబుట్టువులును, లేక తోబుట్టువులతో సమానులును కంకణమును వెదకి తీసుకొని వచ్చి మరల కట్టుకొనుట. (ఈ కార్యము 4వ దినము రాత్రి యందే జరుపవలెను.) ఆ పిమ్మట శ్రీరంగనాయక స్వామి మీదను, శ్రీరంగనాయికా దేవిమీదను సంవాద రూపముగు పాటలు పాడుట, పాన్పు, హారతి, సభాతాంబూలము.

ఐదవ దినము - నాకబలి

సుంకులు, నలుగులు, శంఖు, కంకణక్రీడ, మంగళస్నానము, నాకబలి భాండములను అలంకరించుట, పుణ్యాహవాచనము, వస్త్రభాండపూజ, శ్రీరంగనాథపూజ, పంచపాలికాపూజ, వసంతమదనపూజ, గజేంద్రపూజ, గృహారాధన, హోమములు, నీలమణిధారణము, దీపపళ్లెము, భాండతంతు విసర్జనము, దళార్ఘ్యము, గజేంద్ర సంవాదము, మంగళాష్టకము, కంకణ విసర్జనము, రెండవసారి మెట్టెలు ధరించుట, అరుంధతీ దర్శనము, వాహనదానము, వసంతము, రాజాంగము, పాన్పు, విడెము, అడపతాంబూలము,

శిరవనము, పుత్రోత్సవము (బొమ్మనుంచి పుట్టినట్లు భావన) పుత్ర దక్షిణ, (ఈదక్షిణలో సగము పెరుమాళ్లకు, సగము పురోహితులకు) చంద్రదర్శనము (చందమామను చూడడము) ఈడు, బృహస్పతిసంభావన, ఫలదానము, ఆశీర్వాదము, హారతి, పాలు పంక్తిచ్చుట, సభాతాంబూలము, పాలికల ఆరగింపు, భూప్రదక్షిణము, (ఇదే వూరేగింపు), రాత్రి గృహప్రవేశము, మల్లింపు తొల్లింపు మున్నగు కథలు చేయవలయును.

శ్రీ సంప్రదాయ తాంబూల వినియోగ పద్ధతి.

1. శ్రీపెరియ పెరుమాళ్లు, 2. శ్రీపెరియ పిరాట్టియార్ 3. ఎంబెరుమానారు, 4. నమ్మాళ్వారు, 5. నాథముని, 6. ఉయ్యకొండారు, 7. మణక్కాల్ నంబి, 8. ఆళవందార్, 9. పెరియనంబి, 10. తిరుక్కచ్చినంబి. 11. సేవ మొదలియార్, 12. కూరత్తాళ్వార్, 13, ముదలియాండాన్, 14. తిరువరంగత్తముదనార్, 15. ఎంబార్, 16. భట్టర్. 17. నంజీయర్, 18. నంబిళ్లై, 19. వడక్కుత్తిరువీధిపిళ్ళై, 20. పిళ్ళైలోకాచార్యర్, 21. కూరకులోత్తమదాసర్, 22. తిరువాయ్ మొళిపిళ్ళై, 23. శ్రీవేదాంతదేశికర్. 24. మణవాళమహామునికళ్, 25. వానమామలై రామానుజ జీయర్, 26. తిరువేంగడం ఎంబెరుమానార్ జీయర్. 27.

శ్రీ ప్రతివాది భయంకర అణ్ణాల్, 28. పరవస్తు భట్టర్ పిరాన్ జీయర్, 29. శ్రీ ఆంధ్రవిష్ణుమూర్తి, 30. శ్రీరంగ నారాయణ జీయర్, 31. శ్రీ విళిచ్చల్ అర్చా, 32. ఆప్పుళ్ళార్, 33. ధనుర్దాసర్, 34. శ్రీరంగనారాయణ జీయర్, 35. శ్రీ నారదర్, 36. పరాశరర్, 37. శ్రీ వేదవ్యాసర్, 38. పెద్దదాసర్, 39. విజయరంగ చొక్కనాథనాయుడు గారు, 40. విజయరాఘవులునాయుడుగారు ఈ చెప్పబడిన క్రమము ననుసరించి తాంబూలమును వినియోగించవలెను.

ఈ 5 దినములందు 1 వ దినము మొదలు శ్రీవైష్ణవ ద్రావిడ ప్రబంధప్రాశురములను, శ్రీకల్యాణ సంకీర్తనములను, శృంగారరాగసీసపద్యములను పాడవలయును. పెండ్లికి పూర్వముగాని, పిమ్మటగాని శ్రీఆండాళ్ వైభవమును కాలక్షేపము చేయవలెను. అశుభకరములగు పద్యములను, పాటలను శుభకార్యములలో పాడరాదు.

ఈ పైన చెప్పబడిన ఆచారములన్నిటికిని ఆంధ్రవంశ క్షత్రియకులజులగు బలిజవారు అనుసరించినవి. కావున బలిజవారెల్లరును ఈవిధముగనే తమగృహములయందు ఆచరింపవలయును. మధ్యకాలమున వారు వారు అనుసరించుచున్న దుష్ట ఆచారములన్నింటిని సమూలముగా విసర్జింపవలయును.

పదునాఱవ ప్రకరణము.

బ్రహ్మమేధ సంస్కారవిధి.

(పరమపదించు సమయమున జేయవలసినకర్మ.)

చంద్రవంశ క్షత్రియ బలిజవారియందు వివాహానంతరము సంతతికలిగినపుడు, కొడుకులకు క్షత్రియధర్మము ప్రకారము మనుధర్మశాస్త్రము ననుసరించి జాతకర్మ, నామకరణాది కర్మలను చేయువలయును. ఈ మను ధర్మశాస్త్రమందలి సారమును కేశవచంద్రబ్రహ్మానందయోగీశ్వరులు "నవసంహిత" లేక "ఆర్యాచారము" అను గ్రంథరూపమున వ్రాసియున్నారు. ఈగ్రంథమును ఆఱవభాషయందు గూడ ననువదింపబడియున్నది. ఆవిషయము నంతయు నిట గ్రంథవిస్తరభయముచే వ్రాయుటకు వీలు కాకున్నది. కాని యందలి వైకుంఠప్రాప్తి యగునపుడు జేయు కర్మనుగూర్చి మాత్ర మిట సంగ్రహముగా నిరూపించుచున్నారము.

శ్రీప్రపన్నులు పరమపదించు సమయమునందు గృహమును శుద్ధిచేసి, ఇసుక చల్లి దానిపై దర్భలను పఱచి, ఆ పరమపదించునట్టి భాగవతుని దేహమును శుద్ధిజేసి, మడి వస్త్రమును ధరింపజేసి, పన్రెండూర్ధ్వ పుండ్రములనుంచి, వనమాల, తులశిమణిమాలలు మున్నగువాటిని ధరింపజేసి, పెరుమాళ్లకు తిరువారాధనముచేసి, ఆతీర్థమును శ్రీపాద

తీర్థమును, తీర్థవడి తీర్థమును ఒకటిగా కలిపిన తీర్థమును స్వీకరింపజేసి, శ్రీపాద రేణువు, తిరుమాల, చాత్తుపడి ప్రసాదములను స్వీకరింపజేసి, ఆ దర్భాసనమునందు ఉత్తరముగా శిరస్సుండునట్లు పరుండబెట్టి శ్రీప్రపన్నులు వైకుంఠము పోవునపుడు అష్టాక్షర మంత్రమైన తిరుమంత్ర నిత్యానుసంధానమే కర్తము (మార్గభుక్తామృతము) అని అర్చిరాది గతిలో సెలవిచ్చి యుండుటచే ఆ సమయమున జనన మరణాదుల దుఃఖమునకు కారణమైయుండు సంసార సాగర సముద్రమును దాటి మోక్షమునకు హేతువగు అర్చిరాది ప్రబంధానుసంధానమును, "ఎంబెరుమానార్ తిరువడిగళే శరణ" మనెడు దృఢమైన అధ్యవసాయముతోడను ఉండవలెను. ఇంకను వారి కొడుకు లేక శిష్యుడు వీరు ఆ ప్రపన్నునియొక్క శిరస్సును తమ కుడితొడపై నుంచుకొనవలెను. వారు చక్రాంకణాది సంస్కారములుకాని వారైనచో, ఆ సమయమున పంచ సంస్కారమైనవారు దర్భతో శంఖచక్రములను వీరికి లిఖించి వాక్య గురుపరంపరను, తిరుమంత్రమును ఉపదేశించి, ముమ్మారు అనుసంధానము చేయునట్లుచేసి, "ఎంబెరుమానార్ తిరువడిగళే శరణ" మను ధ్యానమును ఉత్తర వాక్యము నుచ్చరించుటతోకూడ మంచి పదములంకరించ వలసినదని చెప్పవలయును. అపుడు అచటనుండు ఆప్తులు, చుట్టములు మున్నగువారు ఏకకంఠముగా ఉత్తర

వాక్యమును ఒక ముహూర్తకాలము అనుసంధానము చేయుచుండ వలయును.

నారాయణ బలివిధానము.

శ్రీ ప్రపన్నులు పరమపదించిన పిమ్మట, పుత్రుడును, బంధుమిత్రులును పాత్రలను గైకొని నదీ తటాకాదులకు పోయి స్నానమాచరించి తిరుమణికాప్పు చేసుకొనవలెను. పుత్రుడు మాత్రము ఒకే వస్త్రమును ధరించవలెను. అందఱును జలము తీసుకొనివచ్చి ముంగిలియందు అలికి ఒంటిముగ్గు పెట్టియుండు ప్రదేశమున ఆ బిందెల నుంచవలయును. కుమారుడు భాగవతులకు నమస్కరించిలేచి, చేతియందు దక్షిణ నుంచుకొని, స్వాములనుజూచి నిలువవలయును. అపుడు స్వాములు కర్మకర్తను జూచి "వేరొన్రుమ్ నానరియేన్" అను పాసురమును అనుసంధానముచేసి, పుత్రుడును చెప్పి అనుజ్ఞబడసి "మమపితుః అక్షయ పరమపదప్రాప్త్యర్థం నారాయణ బలిరూపేణ కర్మకర్తుం యోగ్యతాసిద్ధి మనుగృహాణ" అని కుమారుడు స్వాములనుజూచి ప్రార్థించి, ఆ యనుజ్ఞ దక్షిణను సమర్పించి సంస్కారములు చేసిన ఆచార్యారాధనముచేసి తరువాత ముంగిలిలోగాని, లోపలగాని అలికి ఒంటిముగ్గు పెట్టి పెద్ద యరటియాకువేసి, దానిపై బియ్యముపోసి, యా బియ్యముపై నాలుగు మూలలయందు నాలుగు కలశములను, మధ్యయందొక్క పెద్దకలశమును నూలుదారములు చుట్టి

యుంచి ఆ కలశములందు జలమునుపూరించి, సువర్ణ పుష్పమునుంచి, మామిడియాకునుంచి, టెంకాయనుంచి, వస్త్రమును ధరింపజేసి, పుష్పచందనములచే నలంకరించి, దర్భ కూర్చలనుంచి, కర్తయైనపుత్రుడు తూర్పు ముఖముగను, పురోహితుడు ఉత్తర ముఖముగను ఆసీనులు కావలెను. మిగిలిన భాగవతులెల్లరును పరివేష్టించి యుండవలయును. పురోహితుఁడు కర్తకెదురుగానుండు కలశమునుండి "శ్రీశైలేశ దయాపాత్రం" అని ప్రారంభించి "గురుముఖమనధీత్య" అను శ్లోకము వఱకును చెప్పునట్లుచేసి "నమః" అని ఆళ్వారాచార్యులను ఆవాహనముచేసి, మనస్సున షోడశోపచారములుచేసి, ఆ సమయమున కుచితములగు పాశురములనుచదివి, స్వాములనుసేవించి, కుంభములపై నొక్కమాఱుగనే "సత్తయామి" అని అక్షతలుచల్లి పునఃపూజ చేయవలయును.

తరువాత మరొకచోట శుద్ధమైన పలకనుంచి, ఆచరమవిగ్రహమును ఉత్తరశిరముగానుండునట్లు పరుండబెట్టి కుమారుఁడు మున్నగు అందరు బంధువులును ఒకరొకరుగా నూనెను స్పృశించి, శిరస్సుననుంచి అల్లే శీకాయ నుంచి, పూర్వము తెచ్చిన జలముచేత స్నానముచేయించి, తరువాత నైదు కలశముల తీర్థముచే స్నానము చేయించి, సన్ననిగుడ్డతో తడినద్ది, ద్వాదశోర్ధ్వపుండ్రములను ధరింపజేసి

పెరుమాళ్ సన్నిధి తిరుమాలచాత్తుపడిచేసి, వస్త్రభూషణములచే నలంకరింపజేసి ఐదుకలశములను దక్షిణతోగూడ భాగవతులకు సమర్పించవలయును.

శ్రీచూర్ణ పరిపాలన క్రమము.

ఆపిమ్మట నుత్తరముఖముగానుండు పురోహితుఁడు తూర్పు ముఖముగానుండు కర్తచే "అశేష శ్రీవైష్ణవపాద మూలం సమర్ప్య, ఇమాం........పితుః, అక్షయ పరమపద ప్రాప్త్యర్థం" కోవెల, తిరుమలపెరుమాళ్ కోవెల భాగవతులను, జియ్యంగార్లను, శ్రీవైష్ణవులను "వేంచేసి శ్రీచూర్ణ పాలనము చేయవలయు"నని చెప్పించవలయును. కర్తయు ఆప్రకారమే స్వాములనుకని ప్రార్థించి, నారాయణ బలిచేసిన ప్రదేశమున శుద్ధమైన రోటికిని, రోకలికిని క్రొత్తవస్త్రమును తిరుమణి శ్రీచూర్ణమును ధరింపజేసి, దర్భను, మామిడాకులును కట్టి ఒకదొప్పలో చాదిన తిరుమణిని, మరియొక్కదొప్పలో చాదిన శ్రీచూర్ణమును, ఒక దొన్నెలో నేయి నుంచి కర్త భాగవతులు రోకలిదీసి రామానుజ నూత్తందాదిలో "మొళినైక్కడక్కుం పెరుంపకాళాన్" అను పాశురమును పఠించి రోకటిచేత మూడు సారులు రోటియందు చిన్నగాదంచి, రోకలిని తలక్రిందుగానుంచుట. ఆపిమ్మట కర్తమూడుదొన్నెలను ఒక తట్టలోనుంచి స్వాములకు, బంధువులకు, మిత్రులకు విని

యోగపరుపవలయును. వారును ఒక వ్రేలితో నేతినిస్పృశించి తిరుమణి అద్దుకొని ముఖమున నుంచుకొనవలయును. ఈవిధముగా పుత్రుడు మున్నగు వారెల్లరును ధరించుకొన్న తరువాత పుత్రునిచే చరమవిగ్రహమునకు ధరింపజేసి, చరమ విగ్రహమును వేంచేయు మార్గమున జలమును మూడు మారులు ప్రోక్షించవలయును. సిమ్మాట

అగ్ని సంస్కారవిధి

కర్తస్వాములను జూచి, "మమపితుః అక్షయ పరమపదప్రాప్త్యర్థం, తుష్మాగ్నినా సంస్కారం కర్తుం యోగ్యతాసిద్ధిం అనుగ్రహాణ" అని దక్షిణ సమర్పించి జలమును నెత్తి అగ్నికపసవ్యముగా చతురశ్రముగా ప్రోక్షించి తిరుమంత్రమును "శూయి విశుంపనిముకలై" అను పాశురమును పఠించి, సమిధలనుంచి, అత్తియాకు లేక మామిడి యాకుచేత నేయిని అగ్నియందాహుతిచేసి, దర్భ కూర్చలచే జలమును అపసవ్యముగా ప్రోక్షించి, చరమ విగ్రహమును కుమారుడు రెండు చేతులతో వస్త్రమును కప్పిన తరువాత హోమము చేసిన అగ్నిభాండమును చుట్టకుదురుపైనుంచి యెడమ చేతబట్టుకొని గృహమునుండి చరమ విగ్రహమునకు పురోభాగమున నిలువ వలసినది.

తరువాత చరమ విగ్రహమునకు చక్కగా వస్త్రములనుకప్పి గృహమునుండి పాదములు ముందుగాను, శిరము

వెనుకగాను గోవిందనామము నుచ్చరించుచు వెలుపలికి తీసికొనివచ్చి కటుకుపైనుంచి బాగుగా బంధించి, అగ్నిముందుగను, చరమవిగ్రహము వెనుకను, బంధుమిత్రాదులతో గూడా ముందు వెనుకగను చరమ తిరుమంత్రమును ఉత్తరవాక్యమును, పరమపదసోపానమును పఠించుచు సం[illegible] స్థలమునకుపోయి, ఉత్తరముగా శిరమునట్లుంచి, వెను వచ్చిన బంధువులు తెచ్చిన జలముచే చితిపై ప్రోక్షించి, చరమ విగ్రహమును బంధములు విప్పితీసుకొనిపోయి చితిపై నుంచి అగ్నిస్థాలియందుగల అగ్నిని చితికి పశ్చిమముగా దిగువ క్రుమ్మరించి కొంచెము నిప్పును పిడుకయందు గైకొని తూర్పు ముఖముగానుంచి, చరమ విగ్రహముయొక్క ఱొమ్మునందు పిడుకలతో అగ్నియుంచి. పడమర వఱకును ప్రోక్షించి నమస్కరించి, తీర్థఘట్టమునకు వచ్చి, నగ్నశ్రాద్ధము చేసిన పైని బంధు, మిత్రులు చందన కాష్ఠాదులనుపేర్చి జాగ్రత్తగా దహనము చేయనగును. ఆ తర్వాత ఎల్లరును స్నానమాడి గృహమునకువచ్చి పుణ్యాహవాచనముచేసి. భుజింపవలెను.

రెండవ దినమున సంచయనమును, 11 వ దినమునందు పుణ్యాహవాచనమును, ఆ దినముననే ద్రావిడవేద సేవాకాలమునకు ప్రారంభించి 12 వ దినమున సమాప్తి చేయవలెను. పురుషులకు తిరుమంత్రమును కుడిచెవిలోను, స్త్రీలకు

ఏకను చెవిలోను ఉపదేశించ వలయును. పరమ పదించిన చరమ విగ్రహము యమపురమునకు అడ్డంకులేక పోవుటకై దక్షిణశిరస్సుగా పరుండ పెట్టవలెను. వైతరణీనదిని తరించి సుఖముగా యమలోకము పోవుటకై వైతరణీ గోదానము చేయవలెను. ప్రపన్నులగువారు యివి మున్నగు కర్మలను చేయరు. కారణమేమన వీరికి వైకుంఠలోకమే ప్రాప్తించును. యమలోక సంబంధమైన కర్మలు చేయనేరరు.

శ్రీ వైష్ణవ సన్యాసులకును పూర్వమువలెనే అన్ని కార్యములను చేయుదురు. అయినను కొన్ని భేదములుకలవు. నిర్యాణ కాలమున చరమ విగ్రహమును పద్మాసనములో వేంచేసియుండునట్లుగాచేసి బ్రహ్మరథమున వేంచేపుచేసి పుష్పవృష్టిని వర్షించుచు సంస్కారభూమికి గొనిపోయి. ఎనిమిది అడుగులు వెడల్పు. అంతియే నిడివి అంత లోతుగల గర్తమందు ఉప్పును, కర్పూరమును పఱచి, చరమవిగ్రహమునుంచి బ్రహ్మరంధ్రము భేదించినటుల శిరస్సున టెంకాయలు గొట్టి, తరువాత లవణము మృత్తిక వీనితో తిరుప్పలి చేర్చి, మీదుగా బృందావనము నిర్మింపవలెను. పిమ్మట తిరువారాధనచేసి ఎల్లరును తీర్థ ప్రసాదములను గ్రహింప వలయును.

చంద్రవంశ క్షత్రియులైన గౌరవులను బలిజవారికి ప్రథమమునందు శిఖాయజ్ఞోపవీత ధారణములు కలవు. కొంత

కాలమునకు పూర్వము తిరుక్కోవలూరియందు వేంచేసియున్న ఎంబెరు మానార్ జీయర్ గారు కొందఱిని ప్రపన్నానుష్ఠాన పరులుగను, మఱికొందఱిని కర్మానుష్ఠాన పరులుగను చేసిరి. వారి కందఱికిని ఇప్పటికిని యజ్ఞోపవీతములు వున్నవి. ప్రపన్నులనుజూచి కొందఱు బుద్ధిహీనులై శూద్రులని చెప్పుచున్నారు. జాత్యాది గౌరవములు ప్రపన్నులకు బంధహేతువులు. "సర్వధర్మాన్ పరిత్యజ్య" యనెడి చరమ శ్లోకార్థము తెలియనివారు జాత్యాది గౌరవములను కోరుదురని ఎంబెరుమానార్ జియ్యర్ గారు ప్రపన్నులకు ఉపదేశించిరి.

మరియు శిఖాయజ్ఞోపవీతములు లేనందుచేతనే శూద్రత్వము సంభవించునన్నచో, శంకరాచార్యాదులును శూద్రులే కావలయును. కావున ప్రపన్నులకు శిఖాయజ్ఞోపవీతములు అనావశ్యకములని తెలియవలెను. మరియు యజ్ఞోపవీతమును ధరించియుండు గౌరవులెల్లరును క్షత్రియులనియు యజ్ఞోపవీతము ధరించని గౌరవులందఱును బ్రాహ్మణులనియు, వైష్ణవులనియు, ప్రపన్నులనియు బ్రహ్మచారి స్వాములు వ్రాసియున్నారు.

పదునేడవ ప్రకరణము.

పేటబలిజవారి చరిత్రము.

కోటకు వెలుపలనుండే గ్రామములే పేటలు. విజయనగరముయొక్క కోటకు వెలుపలనున్న బలిజవారికే పేట

యణమునందును శ్రీరాములవారు లంకయందుండి విజయులై అయోధ్యకుపోవునప్పుడు చేసిన నగరశృంగారాది నిర్మాణవిచక్షణ ననుసరించి శ్రీరాములవారి కాలమునకూడా నీయధికారముకలదని తెలియవలెను. 1900 సం॥ "ఇండియన్ రివ్యూ" గ్రంథమున మొదటి సంపుటము 503–505 పుటలలో క్రీస్తుశకము 1011 సం॥ లో పాలించుచున్న రాజరాజేంద్ర చోళుని కాలమునందే యీ దేశాధిపట్టము కలదని చెప్పబడియున్నది.

1. విజయనగర సంస్థానమున నుంచి స్థితియందున్నప్పుడే అప్పుడప్పుడు రాజవిరోధుల నెదిరింపవలసి యుండినది. అందువలన కాలముయొక్క కట్టుదిట్టములను విచారణచేయు నిమిత్తమై పేటబలిజవారియందు రత్నాల బలిజవారికిని, గాజుల బలిజవారికిని దేశాధిశ్రేష్ఠి పట్టమును, కొన్ని బిరుదులును ఇవ్వబడినవి.

2. దక్షప్రజాపతి పుత్రికయగు దాక్షాయణీదేవి భూషణములు లేవని తండ్రితో చెప్పుకొనగా, దక్షుడు బ్రహ్మదేవునితో లాలోచించెను. అపుడు బ్రహ్మదేవుడు యజ్ఞము చేయుమని నుడివెను. అట్లే దాక్షాయణి యజ్ఞముచేయ నందుండి యొక మహాత్ముం డుద్భవించి ఆమెకోరిన చందన, కుంకుమాదులను, కంకణాభరణముల నొసంగెను. బలిః = అనగా యజ్ఞమునందు; జ = జన్మించినవాడు, ఆ మహాపురుషుడు

'బలిజ' అనుపేరు కలవాడాయెను. అప్పటినుండి బలిజ అను శబ్దము వ్యవహరింప బడుచున్నది. తమ మూల పురుషులకు కారణమగు దాక్షాయణినే వీరు యిష్టదైవముగా కలవారు కావున గౌరవులన బడిరి. గౌరీదేవికి రత్నాభరణము లొసంగినందుచే రత్నాల వారనియు, గాజుల వారనియు పేరులు సార్థకము లాయెను.

3. గాజుల బలిజలనుటకు మరియొక హేతువు:—ప్రథమమున యీ బలిజవారు ముత్తైదువులకు కావలసిన వస్తువులను దేశదేశములకు తీసుకొనిపోయి అమ్ముచుండిరి. ఆ విధముగనే ఒకప్పుడు కాంచీపురమునకు వెళ్లి అమ్ముచున్నపుడు వీరికడనున్న దర్పణమును కాంచీపురిరాజగు ధరణీరాజ కుమారి తనకు క్రయమునకిమ్మని యడిగెను. ఆ యద్దము శ్రీకామాక్షీ దేవికి సమర్పించుటకై తెచ్చిన దైనందున యిచ్చుటకు వీలుకాదని చెప్ప, రాజు యీ విషయమును తెలుసుకొని మీరు మాకు సుంకమియ్యవలసినదని చెప్పెను. ఈ బలిజలు సుంకమిచ్చుట లేదని నిరాకరించిరి. అపుడు రాజు బలాత్కారముగా వీరిపై బడి జగడముచేయ ప్రారంభించెను. బలిజవారు అతని ధాటకోర్వలేక శ్రీ కామాక్షీ దేవికడకు పోయి తమ మొఱ విన్నవించిరి. ఆ దేవియు రాజుయొక్క కడుపునుచీల్చి వాని ప్రేగులను గాజుల మలారముగను, తల పుర్రెను గాజుల నతికించు అగ్నికుండముగను, దవడలను పటా

కాలుగను చేసుకొనుడని వారికిచ్చి, చర్మమును కంబళిగా నుంచుకొనుడని యిచ్చెను. మఱియు నాకంబళిని ఎడమకాలి పెద్దవ్రేలిచేత క్రిందనుంచి ఎత్తుకొనవలయుననికూడా అనుగ్రహించెను. అప్పటినుండి వీరు గాజులబలిజవారను నామముతో కామాక్షీదేవిని యిష్టదైవముగా కొలుచుచున్నారు.

గాజులబలిజవారనుటకు మఱియొక హేతువు.

4. పైనచెప్పిన కథనే కొందఱిట్లు చెప్పుచున్నారు :- కాంచీపుర రాజును భగీరథాది బలిజపూర్వులుండుచున్న త్వష్టా కారులను పట్టగా వారు కామాక్షీదేవి పాదములపైబడి మొఱపెట్టుకొనిరి. అంత కామాక్షీదేవి రాజునుజంపి వారిప్రేవులను బలిజవారికి మలారముగా ననుగ్రహించెను.

గాజులవారు కుడిచేయివారు.

పరిమళచోళుని రాజ్యమునకు ఒత్తిచోళుడు వచ్చిన సమయమున క్రమముగా యువరాజ పట్టమును పరిమళచోళునికియ్యక తనకుమారుడగు పాలనచోళుని కిచ్చెను. అందువలన రాజ కుటుంబమున కుడిచేయి, ఎడమచేయి అను రెండు పక్షములు కలిగినవి. అపుడు రాజుప్రక్కన చేరినవారు ఎడమచేయివారని పిలువఁబడిరి. కుడిచేయి పక్షము వారియందు ముఖ్యులు దేశాధిబలిజవారు. మఱియు వీరి కనేక బిరుదులుకలవు. వీరు 18 జాతులవారియందు వ్యాజ్యములు విచారించుచుండిరి.

ఎడమచేయి పక్షమునందు ముఖ్యులు విశ్వబ్రాహ్మణులు. వీరినిగూర్చి "చిత్తూరు అదాలత్ కోర్టుతీర్పు" అను గ్రంథమునందు చక్కగా వివరింపబడియున్నది.

బ్రహ్మాండపురాణము ననుసరించి చెప్పబడు
బలిజల యుత్పత్తి.

బ్రహ్మాండపురాణమున నుత్తరఖండమున గౌరీపుత్రుల యుత్పత్తినిగూర్చి చెప్పబడియున్నది. దానినే "గౌరీపుత్ర పురాణము" అందురు. జనమేజయుఁడు వైశంపాయనునితో కుంతీదేవియే యుద్ధమునకు ముఖ్యకారణమనెను. దానికి వైశంపాయనుఁడు జనమేజయునింజూచి యిట్లుపలికెను. "కుంతీదేవి కారణముకానేరదు. పూర్వము పార్వతిని శివునికిచ్చి వివాహముచేయ నిశ్చయించి పర్వతరాజు సకలదేవతలను పిలిపించియుండెను. వచ్చిన దేవతలలో బ్రహ్మదేవుఁడు పార్వతినిజూచి మోహించెను. ఆసమయమున శివుఁ డెరింగి వానితలను ఖండించెను. ఆ కపాలము శివుని హస్తమున నతుకుకొనిపోయెను. అపుడు శివుఁడు ఖేదమునొంది విష్ణువుతో మొఱబెట్టుకొనెను. అపుడు విష్ణువు ఓ శివుఁడా! నీవు కాశికింపోయి 16000 సంవత్సరములు బ్రహ్మదేవుని కపాలమునందు భిక్షాన్నము గ్రహించి కాలముగడుపుచున్నచో ఇది హస్తమును విడచిపోవుననెను. శివుఁడును అట్లే కాశికింబోయి భిక్షాన్నముచే 16000 ఏండ్లు కాలము

కొరుగను చేసుకొనుడని వారికిచ్చి, చర్మమును కంబళిగా నుంచుకొనుడని యిచ్చెను. మఱియు నా కంబళిని ఎడమకాలి పెద్దవ్రేలిచేత క్రిందనుంచి ఎత్తుకొనవలయుననికూడా అనుగ్రహించెను. అప్పటినుండి వీరు గాజులబలిజవారను నామముతో కామాక్షీదేవిని యిష్టదైవముగా కొలుచుచున్నారు.

గాజులబలిజవారనుటకు మఱొక హేతువు.

4. పైనచెప్పిన కథనే కొందఱిట్లు చెప్పుచున్నారు :- కాంచీపుర రాజును ధరణికోట బలిజఖాళోయందున్న త్వష్టాచారులను బలికగా బలి కామాక్షీదేవి పాదములపైబడి మొఱపెట్టుకొనెను. అంత కామాక్షీదేవి రాజానుజంపి వారి ప్రేవులను బలిజవారికి మలాధనముగా ననుగ్రహించెను.

గాజులవారు కుడిచేయివారు.

పరిమళచోళుని రాజ్యమునకు కరికాలచోళుడు వచ్చిన సమయమున క్రమముగా యువరాజ పట్టమును పరిమళచోళునికియ్యక తనకుమారుడగు బాలచోళునికిచ్చెను. అందువలన రాజకుటుంబమున కుడిచేయి, ఎడమచేయి అను రెండు పక్షములు కలిగినవి. అప్పుడు రాజుప్రక్కన చేరినవారు ఎడమచేయివారని పిలువబడిరి. కుడిచేయి పక్షమువారియందు ముఖ్యులు దేశాయిబలిజవారు. మరియు వీరికనేక బిరుదులుకలవు. వీరు 18 జాతులవారియందు వ్యాజ్యములు విచారించుచుండిరి.

ఎడమచేయి పక్షమునందు ముఖ్యులు విశ్వబ్రాహ్మణులు. వీరినిగూర్చి "చిత్తూరు అదాలత్ కోర్టుతీర్పు" అను గ్రంథమునందు చక్కగా వివరింపబడియున్నది.

బ్రహ్మాండపురాణము ననుసరించి చెప్పబడు
బలిజల యుత్పత్తి.

బ్రహ్మాండపురాణమున నుత్తరఖండమున గోత్రపుత్రుల యుత్పత్తినిగూర్చి చెప్పబడియున్నది. దానినే "గోత్రపుత్రి పురాణము" అందురు. జనమేజయుడు వైశంపాయనునితో కుంతీదేవియే యుద్ధమునకు ముఖ్యకారణమనెను. దానికి వైశంపాయనుడు జనమేజయునింజూచి యిట్లుపలికెను. "కుంతీదేవి కారణముకానేరదు. పూర్వము పార్వతిని శివునికిచ్చి వివాహముచేయ నిశ్చయించి పర్వతరాజు సకల దేవతలను పిలిపించియుండెను. వచ్చిన దేవతలలో బ్రహ్మదేవుడు పార్వతినిజూచి మోహించెను. అపుడయము శివుడెరింగి వానితలను ఖండించెను. ఆ కపాలము శివుని హస్తమున నతుకుకొనిపోయెను. అపుడు శివుడు ఖేదమునొంది విష్ణువుతో మొఱబెట్టుకొనెను. అపుడు విష్ణువు ఓ శివుడా! నీవు కాశికింబోయి 16000 సంవత్సరములు బ్రహ్మదేవుని కపాలమునందు భిక్షాన్నము గ్రహించి కాలముగడుపుచున్నచో ఇది హస్తమును విడచిపోవుననెను. శివుడును అట్లే కాశికింబోయి భిక్షాన్నముచే 16000 పండ్ల కాలము

గడిపెను. అప్పుడా చివరి సంవత్సరమున కాశియందు మాధవస్వామి సన్నిధికిపోయి భిక్షాన్నము వేడెను. లక్ష్మీదేవియు భిక్షనిడునపుడు కొన్ని మెతుకులు క్రింద పడెను. ఆమెతుకుల నేర్పరచుటకై అపుడు శివుని చేయివదలి క్రిందికి జారెను. శివు డిదే సమయమని పారిపోయెను. ఆ కపాలము శివునింగానక ఎల్లెడల సంచరింపుచు లోకమును దహించుచుండెను. అపుడు విష్ణువు ప్రసన్నమై కపాలమును గాంచి "ఓ బ్రహ్మకపాలమా! 16000 వత్సరములు భిక్షాన్నమునుదినియు నీకు తృప్తిలేదా?" యనెను. అపుడు కపాలము "స్వామీ! రక్తపానముచేగాని నాకు తృప్తికలుగ"దనగా, విష్ణువు ద్వాపరమున క్షత్రియులు యుద్ధముచేసెదరు. ఆరక్తమును నీవు పానముచేయుము. అంతవఱకును లోకములను పీడింపకుండు మనెను. కాని కపాలము ఒప్పుకొనలేదు. అపుడు అచటనున్న ఋషులం దొకడగు మార్కండేయు డిట్లనియెను. పూర్వము గౌరీదేవి చేసిన యజ్ఞములో గౌరీపుత్రుడనువాడు పుట్టి లోకమునగల ముప్పైదువుల కెల్లరికిని వలయు చందన, కుసుమ కుంకుమాదుల నొసంగుచున్నాడు. వాడే యీకపాలమును భరింపగలడనెను. అంత విష్ణువు గౌరీపుత్రుని పిలిపించి వానిచేతికి కపాలమునిచ్చెను. వాడా కపాలమునుభరించెను. అంత దేవతలందరును మిక్కిలి సంతసించి యా గౌరీపుత్రునకు 'పట్టుపుసెట్టిగారు' అను బిరుదము నొసంగిరి. బలిజవారు, జాంద్రమువారు, భోగమువారు, జనపవారు, ఈడిగవారు, సినియరువారు, మంగళవారు, ఏనాదివారు, ఎఱుకులవారు, బోయవారు, పండివారు, ఒడ్డెవారు, ఉప్పరవారు, లంబాడివారు, దేవరవారు అను 18 జాతులకును అధికారి యగునట్లుగాకూడా ననుగ్రహించిరి.

అపుడు విష్ణ్వాది దేవతలు గరుడధ్వజ, హంసధ్వజాది అనేక ధ్వజములను, కోలాహలాది వాయిద్యములను అనుగ్రహించిరి. ఈ విధముగా గౌరీపుత్రుడు దేవతలచే యివ్వబడిన గౌరవ బిరుదములనొంది కులధర్మమున పాలించు కాలమున ద్రుపదమహారాజు యజ్ఞముచేయ ప్రారంభించెను. ఆయజ్ఞములో ఈ కపాలము పడిపోయి ఆహుతియాయెను. ఆయగ్నియే ద్రౌపదియాయెను. ఈ విషయము నెఱింగి ధర్మరాజు కృష్ణునిబంపి గౌరీపుత్రుని బిలిపించి అనేక మర్యాదలు చేసెను. అపుడు కృష్ణమూర్తియు, పంచపాండవులును, పాండవ బంధువులును, తమతమ అర్హతనుబట్టి బిరుదుల నిచ్చి గౌరవించిరి. కావునద్రౌపదీ దేవియే యుద్ధమునకు కారణము. కుంతీదేవిగా నేరదని వైశంపాయనుడు జనమేజయునకుం జెప్పెను.

ఆంధ్రదేశమున దేశాహిశ్రేష్ఠుల గౌరవముల తెలుపు శాసనాలు

ఈ శాసనములు మంత్రిభాస్కరుని కాలములో కలిగినవి.

క్రింద వివరింపబోవు శాసనము శ్రీ గురుజాడ శ్రీరామ మూర్తిగారి "రాయనిభాస్కరమంత్రిచరిత్రము" నుండి క్రోడీకరించితిమి.

మహారాజశ్రీ అలంగరు పాదుషాగారు మంత్రి మహా నాటివారికి దయచేయించిన ఫర్మానా.

స్వస్తి సమస్త త్రిభువన విపులజ్ఞాన వీర వీరా వతారులున్నూ, దేశింగురాయ రాజ్యస్థాపనాచార్యులున్నూ, అంగ, వంగ, కళింగ, కాశ్మీర, కాంభోజాది చప్పన్న దేశా ధీశులను, వైడూర్య గోమేధిక, పుష్యరాగాదినవరత్నాధి కారులున్నూ, హరిహర గురుభక్తి పరాయణులున్నూ, పర నారీసహోదరులున్నూ, మాలి పట్టభద్రులున్నూ, అయిన స్వస్తిసమస్త కలానామాంక మాకాద ప్రశస్తధారులున్నూ, విక్రమముఖ్యులైన రాయనిమంత్రి భాస్కరులు మొదలైన సాలుమూల సమయపెక్కండ్రను, శ్రీమహా కళ్యాణా ధారులున్నూ అయిన మంత్రి మహానాటివారికి దయచేయిం చిన పట్టాపాదుషా ఫర్మానా.

అలంగరు పాదుషా సౌరాష్ట్రిదుర్గాలు సాధించి అశ్వపతి, నరపతి, గజపతి, ముగ్గురు రాజులున్నూ, సౌరాష్ట్రి దుర్గాలవారున్నూ, చప్పన్న దేశాధీశ్వరులున్నూ, ఈ దేశాల మంత్రిమహానాడున్నూ, ముప్పదియిద్దరు సరదారులున్నూ, అంతా గోలుకొండలో పాదుషాగారు కూర్చుని సమస్తమైన

వారున్ను కొలువుదీర్చియుండగా దేశాలు అన్ని సాధించి వస్తిమిగదా? దేశాలవారికి గెలుపుతాంబూలము యిప్పించ వలయును. సౌరాష్ట్రిదుర్గాలవారున్ను, చప్పన్న దేశాల వారున్ను, ముప్పదియిద్దరు సరదారులున్ను రావలసినది గనుక, వీరిని సముఖమునకు బిలుపించుమని ఆజ్ఞయిస్తే, సమస్తమైనటువంటివారు సముఖమునకువచ్చి, తాంబూల మందక సమయము కట్టినందువల్ల అందులో తగు మంత్రుల బిలపించి పాదుషాగారు అడిగిన్న యుత్తరము మిమ్మును పిలి పిస్తే యిందువచ్చిన తాంబూలము పుచ్చుకోక సమయము కట్టిన కారణమేమని అడిగితే మంత్రులు విన్నపముచేసిన మాట:— సౌరాష్ట్రిదుర్గాలవారు (౫౬) యేబదియారు దేశాలమంత్రి మహానాడున్ను, (౩౨) ముప్పదియిద్దరు సర దారులున్ను యేకముగా పాదుషాగారితో విన్నపముచేయ మనయుత్తరము.

మైగాలపు బెజ్జనీడు, కనకాల సల్లపాత్రుడన్ను కంచి కామాక్షమ్మవద్ద వరప్రసాదాలు, మహా సత్యసంపన్ను లున్ను యితని సత్యమువలన అమ్మవారు ప్రమంత్రి భాస్క రుఁడు, బెజ్జనీఁడు, సమయముకట్టిన మహానాటివారు అంతా కూడుదామని కూర్చుండియున్నవారు. వారిని పిలిపిస్తేనే గాని మరియెవ్వరు తాంబూలముపట్టరు. వారు సత్యసంధు లైన వరప్రసాదులు. అతని తండ్రి మైగాలపృథ్వీశెట్టి,

అతని తాత బిజ్జనీడు, వర్ణాశ్రమములయొక్క పద్ధతులు యెక్కువ తక్కువలు నడుస్తూవున్న వారనిన్నీ.

1. చాపకుపన్ను, 2. కుంచములపన్ను, 3. గంటాలకుపన్ను, 4. బూడిదెకట్నము, యిటువంటి వాటికి పన్నుకట్టి పుచ్చుకుంటూయున్నారు. అటువంటి అప్రతిష్ఠలు దేశాలవెంబడి చాలాఉదాసీనము ఆక్షేపణలు పొందుతూ వున్నారు. ఈ పద్ధతి మానిపించవలసిన దనిన్ని సౌరాష్ట్రి దుర్గాలవారు, చప్పన్న దేశాలవారు మంత్రి మహానాటివారు యీ యుదాసీనపు పన్నులు పుచ్చుకోకుండా విడచి రక్షాయించమని మంత్రిమహానాటివారు నేలిన వారితో విన్నపము చేస్తారు అనిమంత్రులు విన్నపము చేస్తే, పాదుషాగారు మాకువచ్చే అర్థముచాలా నష్టమువస్తుంది అని సెలవుయిస్తే, అపుడు మంత్రి భాస్కరుడు, బిజ్జనీడు, కనకాల నల్లాపాత్రుడు, యెదుటనుండి పాదుషాగారితో విన్నపము చేసేలాగున సెలవు దయచేయిస్తే దేశాలవెంబడి సంతలు సాగించి సాయలుగట్టించి దివాణమునకు అర్థము బర్తీచేస్తాము. అన్నపిమ్మట అశ్వపతి, నరపతి, గజపతి ముగ్గురు రాజులును, సౌరాష్ట్రి దుర్గాలవారున్ను, చప్పన దేశాలవారున్ను, సరదార్లున్ను, మంత్రి మహానాడున్ను సమ్మతించినమీదట బిజ్జనీడుని, నల్లాపాత్రుని పాదుషాగారు మీరు అడిగినట్లు జరిగిస్తాముకదా, మాకు నజరు ఏమి

యిస్తారు అనిఅడిగితే అడిగిన నజరుకు అర్థము దేశాల వెంబడిని పంపినిచేసిన పక్షమున కీర్తి, పౌరుషములు భూమి యందు కావలయునని కంచికామాక్షమ్మను ప్రార్థనచేసి, కామాక్షమ్మ వరప్రసాదిరైన బిజ్జనీడు అమ్మవారితో మనవిచేసిన యుత్తరము:- పాదుషాగారు అడిగినచోట్లల్లా కొండంత మహాలుచుట్టు అనుగు తప్పించి అనుగునకు (౧౨) పంక్రోంచు కనకాలద్రవ్యము నాపించవలసినదని కోరుకుంటే, కోరిన ప్రకారము కామాక్షమ్మవరమిచ్చిన తరువాత, పాదుషాగారిని బిజ్జనీడు మహాలుచుట్టూ త్రవ్వించుకొనమని మనవిచేసెను. ఆ ప్రకారము త్రవ్విస్తే పైన చెప్పిన ప్రకారము కనబడెను. ఈ ప్రకారమే ఎప్పటికి యిప్పించమని అడిగితే, కామాక్షమ్మ వరము ఆ ప్రకారము లేదని బిజ్జనీడు చెప్పిన తరువాత, సరదారులున్ను, సౌరాష్ట్రి దుర్గాలవారున్ను, ౫౬ (యేబదియారు) దేశాల వారున్ను, మంత్రిమహానాటివారున్ను, అందరు ఏక వాక్యముగా సమ్మతించినందుమీదట, అలంగరుపాదుషా సంతోషించి అందలము, పల్లకీ, పక్రవాలపు సుబ్బగోడుగు, అంగి, అలవట్టము, సురటీ, వింజామర, వేత్రహస్తాలు జనవంశకర బిరుదు మొదలగు పంక్రెండు (౧౨) బిరుదులు, భేరిమృదంగ వాద్యములతో చప్పన్న దేశాలయందున్ను, నిండు మ్రోవ బాకాలతో ట్టు సుభాన పెత్తనము నడిపించుమని వర్ణాలవారివల్ల రక్షి

తేజో పాష్ఠనములు, పుత్రపౌత్ర పారంపర్యం అనుభవిస్తూ, బ్రాహ్మణ, క్షత్రియ, శూద్ర, వైశ్యులు మొదలగు వర్ణములతో రాయనమంత్రి భాస్కరుడు బిజ్జనీడుతో చెప్పిన యుత్తరము. మిగిలిన పెక్కండ్రు జాతులలోనున్న యేమి తగవులున్నా నీవే తీరుగడ చేయవలసినది. ముందర గంధ, తాంబూలము మహానాటి వారిలో నడిపించుకోనేది. కులాలలో నేమి తప్పున్నా, ద్రోహమున్నా తప్పు పుచ్చుకొని వారిని నివారించి తీరుగడ చేసేది. అని సమస్తమయిన వారి అనుమతిని తాంబూలమును పాదుషాగారిచ్చిన తరువాత, ముప్పది యిద్దరు సరదారులున్నా, సూత్రము కోకలు యిస్తే పుచ్చుకొన్నారు. సౌరాష్ట్ర మర్గాలవారికి తాంబూలము యిప్పిస్తున్నాము. ఏ దుర్గానికి మునుపుగా విలియూ తాంబూలము యియ్యవలయునని అడిగితే కొత్తపల్లి (కొండపల్లి కా వచ్చును). దుర్గానికి ముందుగా విలియా తాంబూలము యియ్యవలయునని చెప్పిన తరువాత, భట్టుకవిరాజు పాదుషా గారికి ఖునిసలాముచేసి అదినియోగినిక్షైన రాయనిమంత్రి భాస్కరునితో అడిగినయుత్తరం; నీవు అయితే అది నియోగివేకాని యీ పంచాననమువారు సంకిను, దాగటిని, నాగటి మీజను సుత్తిపని చేస్తూవున్నారు కనుక యిది సమయము; మను మనుమరి జాతులవారిలో అన్నమునో కాదో అడిగిన పిమ్మట; పంచాననము వారు మహానాటివారితో దిరుగ బాటుగా చెప్పిన

యుత్తరము; మేము కులాలలోకి విశ్వకర్మ సంతతివారము. భూలోకమందు పాడి, మేడి వస్త్ర వాహనాదులు చేయక మీకు జరుగవుగదా మేమున్నచోటికి మీరు రావలయును గాని, మీరున్నచోటికి మేము రావడములేదు. అని తిరస్కరించి యుత్తరము చెప్పినమీదట పాదుషాగారికి కోపము వచ్చి పంచాననమువారు దేవతల శాపముచేత సభా[illegible] గారని శాపమిచ్చిరి. మహానాటివారు [illegible] రము :- నాడు అగస్త్యమహామునివారి శాపము[illegible] మమ్ములను కులములలో కలయనిచ్చినారు కారు గనుక మా సమయములో కలియనివ్వలేదు, సరిగదా మీరు మీ మీ కులాలలో నొకరికొకరు పొందక ద్వంద్వయుద్ధముగా అఘోరింతురు అని మహానాటివారు శాపముపెట్టిరి. శాపమాతృమ్మ వరప్రసాదమువలన వచ్చిన శాపముచేతనున్న, కులభేదములాయెను. నాడు కలియకుండా చేసిన హేతువుచేతను నప్పుడున్న కలియనియ్యవలసిన ప్రసక్తిలేదు. అనిన మగ్గ భాస్కరుని భట్టుకవిరాజు బహుజన సింహాసన స్థాపనాయి, భయాకులధీశ్వరుడవోయి, మహానాటికి కీర్తి తెచ్చిన వాడవోయి, జయవిజయీభవ, అని పాదుషాగారి సమ్ముఖమందు కైవారముచేసెను. తరువాత ముగ్గురు రాజులు సౌరాష్ట్రిలవారు, యేకాదియాలు దేశాలవారు, ముప్పది యిద్దరు సరదారులున్నా, బిజ్జనీడిని నల్లామల్లా పాత్రుని విశ్వే

షముగా బహుమతిచేసి మెప్పించిరి. తరువాత పాదుషాగారి సముఖమునందు సమస్తమయిన వర్ణాలవారి వివాహములు మొదలయినశుభకార్యములందు బెజ్జీనీకు, నల్లామల్లా పాత్రుడు మొదలయిన మహానాటివారి తాంబూలములు, కట్నములు యివ్వవలసినందుకు నిర్ణయించిన పద్ధతుల నైన ముసూన్నా వాహనములు మొదలయినవి నడిచే ప్రకారమున్ను యీ క్రింద వ్రాయడ మయినది,

1. బ్రహ్మ, క్షత్రియులు రెండు వర్ణములవారికి వివాహ కాలములయందు పల్లకీలు, తురంగములు, మొదలయిన సమస్త వాహనములు నడుచును.

2. దేవ తెలుకులవాళ్ళకు కపిల మహాముని శాపము చేతను, తిలలయొక్క తైలం తీసినందున అరోగ్యత పట్టినది. వీరు మనువంశజులైన క్షత్రియులు గనుక వీరికి వివాహ కాలములయందు పల్లకీలుమాత్రము నడుచును, మహానాటి వారికి తాంబూలము యిచ్చుకోవలసినది.

3. వైశ్యుల పెండ్లిండ్లకు పాలకీలు, తురంగములు నడుచును. వీరి మహానాటివారికి తాంబూలము యిచ్చుకోవలసినది.

4. శూద్రుల పెండ్లిండ్లకు పాలకీలు, తురంగములు మొదలగు వాహనములు నడుచును. ఈ శూద్రరత్నంబులు మంత్రులకు సమయమంత్రి కట్నము యియ్యవలసినది. ఈ

శూద్రరత్నంబులు వ్యవహారరీతులును యితర వర్ణాలకుచేసే నిర్ణయము.

5. సాలీల పెండ్లికాలములందు మూడు కట్టల తమలపాకులు, సేరుపోకచెక్కలు, రూపాయి కట్నము మహానాటివారికి తాంబూలము యివ్వవలసినది. సాలీలు భావనాఋషి సంతతివారు గనుక పాలకీలు, తురంగములు నడుచును.

6. కుమ్మరుల పెండ్లికాలములయందు మూడుకట్టల ఆకులు, సేరుపోకలు, ఆఱురూపాయలు మహానాటివారికి తాంబూలము యివ్వవలసినది. కుమ్మరులు శాలివాహనుని సంతతివారు గనుక పాలకీలు నడుచును.

7. కైకాలవాండ్ల పెండ్లికాలములందు మూడు కట్టల ఆకులు, సేరుపోకలు, ఆఱురూపాయలుకట్నము మహానాటి వారికిని తాంబూలము యిచ్చుకోవలసినది. కైకాలవాండ్లు షోడ చక్రవర్తి సంతతివారు గనుక పల్లకీలు నడుచును.

8. కరిణీలు (కరిణీబస్తులు) పెండ్లికాలమందు మూడు కట్టల ఆకులు, సేరుపోకలు, ఆఱురూపాయలు, మంత్రులకొక సెల్లా యీ ప్రకారము మహానాటివారికి యివ్వవలసినది. కరిణీలు మాండవ్యముని సంతతివారు గనుక పల్లకీలు నడుచును.

9. గొల్లవాండ్ల పెండ్లిండ్ల కాలమందు ఒక కట్ట ఆకులు, పావుసేరు పోకలు, రెండు రూపాయలు కట్నము

మహానాటివారికి యివ్వవలసినది. వీండ్లు యాదవ సంతతి గనుక పల్లకీలు నడుచును.

10. నటకులు (భోగమువాండ్రు) పెండ్లిండ్ల కాలములందు తాంబూలము, రెండురూపాయలు కట్నము యియ్యవలసినది. వీండ్లు రంభసంతతిగనుక పాలకీలునడచును.

11. సానివాండ్ల పెండ్లికాలములయందు తాంబూలము రెండు రూపాయల కట్నము యియ్యవలసినది. వీండ్లు ఊర్వసి సంతతిగనుక పల్లకీలు నడుచును. నవకోటి సిద్ధులలో ఏమి తప్పులున్నా ఆ తగవులు తప్పులు నిర్ణయించి నేరగొంటి తాంబూలము పుచ్చుకొనవలెను.

12. దాసరివాండ్ల పెండ్లిండ్ల కాలమునందు తాంబూలము అర్ధరూపాయి కట్నము యియ్యవలసినది. దాసర్లకు గుఱ్ఱములు నడుచును.

13. ఊడిగవాండ్ల పెండ్లిండ్ల కాలమునందు తాంబూలము, అర్ధరూపాయి యియ్యవలసినది. వీండ్లు తెలియ మహాముని సంతతివారు గనుక పాలకీలు నడుచును.

14. గమండ్లవాండ్ల పెండ్లిండ్ల కాలమునందు మాలవాండ్లువచ్చి గమండ్ల మందిరాలమీదపడి తోరణములు తెంచి, కామధేనువు శల్యములు కట్టించి, పందిలిపాకలు అన్ని విరగగొట్టించి, వీధిలోవేసి, తగలబెట్టించి, వాహనములు విరగగొట్టించి కూడా వేసి కట్టి మహానాటివారి సెలవు ప్రకా

రము నడువక వ్యతిరేకముగా సంచరించినందున వాండ్లకు వాహనములు మొదలగునవి జరుగవు.

15. మంగలవాండ్ల పెండ్లిండ్లకు మహానాటివారికి తాంబూలము యియ్యవలసినది. వీండ్లకు గుఱ్ఱములునడుచును.

16. చాకలవాండ్ల పెండ్లిండ్ల కాలమునందు మహానాటివారికి తాంబూలము యియ్యవలసినది. వీండ్లకు గుఱ్ఱములు నడుచును.

17. ఎరుకలవాండ్ల పెండ్లిండ్లకాలములందు తాంబూలము అర్ధరూపాయి యియ్యవలసినది.

18. మేదరవాండ్ల పెండ్లిండ్ల కాలమునందు తాంబూలము, అర్ధరూపాయి యియ్యవలసినది.

19. కొండవాండ్లు, కోయవాండ్లు, కోములవాండ్లు యీ మూడువర్ణములవాండ్లు తాంబూలము, అర్ధరూపాయి చొప్పున కట్నము యియ్యవలసినది.

20. శిల్పకారులు, పంచాణమువాండ్లు, యీ వర్ణములవారికి దేవతలనాటికి శాపమున్నది గనుకను, మహానాటివారి సమయములోనివారు కానందున పలకీ మొదలగునవి నడువవు. శుభకార్యములు వచ్చినప్పుడు కొమ్మతోరణము కట్టకూడదు. మహానాటివారి సమ్మతిని అనుమతిని చొప్పతోరనము కట్టుకోవలసినది. గోడకువెల్ల వేయకూడదు. మూడుచెంగుల యిల్లడము పట్టవలసినది.

21. మాలవాండ్లు, మొగవాండ్లకు మహానాటివారికి తాంబూలము, అర్ధరూపాయి కట్నము యియ్యవలసినది. గ్రామములో ఆడపడుచు పెండ్లికి పావలా కట్నము యియ్యవలసినది. తెల్లగుఱ్ఱము, తెల్లగొడుగు పట్టమునడుమ నాలుగు వీధులా వూరేగడమున్నూ కలదు. ఇదిగాక మహానాటివారికి సంకురాత్రికట్నము, ఇంటికిమూండేసి కుంచములు వరిగలు యియ్యవలసినది.

22. మాదిగవాండ్లు పెండ్లికి మూడు స్తంభముల పందిరి బొట్టు మోపుగా నొక రాట నిల్పుకొనేది. మూడుచెంగుల యుల్లసము పట్టవలసినది. తుడుము, తప్పెట్లు, దొడ్డికొమ్ము, యుముడు యొక్క వాహనముకలదు. ఊరికి ఉత్తరమున వూరేగింపు కలదు. విడి మూరెడు పసుపుతో తడిపిన పసుపు పోత్తి; ఉత్తరము, దక్షిణము, తూర్పు యిండ్లుకట్టరాదు. పడమరయిల్లుగోడ మట్టికట్టుట, నక్షత్ర వీధి కనిపించేలాగున విడిచిపెట్టవలసినది. ఇండ్లకు మేలుముద్దులేదు. బోయులు కానకుండా అవి లేదు కలదు. యెండిన కుండయందు వాళ్లు వెల్లలీసేది. కత్తివంకషిల్లు, విచ్చుకత్తి, విసనకఱ్ఱ, సింధుపత్రిక, దొప్పతోరణము, అరుంధతీదేవి శాపమువల్ల యీ ప్రకారముగా నడిచే మర్యాదలు. పెండ్లికి మహానాటి వారికి కట్నము యియ్యవలసినది. ఇదిగాక సంకురాత్రి పండుగ క్రింద కత్తికి బేడ, గూటమునకు బాతిక, అరెకు దుగులము,

కులాచార ధర్మములు చెడుగొట్టక యీచొప్పున నిచ్చుకొవలసినది. ఈ పద్ధతికియింద్రైన వ్రాసిన జాతులలోను వ్యవహార పద్ధతుల చొప్పున ఒప్పుకున్న కులాలవారికి యెవరి పద్ధతులచొప్పున వారికి నడిపించవలసినది.

23. ఈ జాతులలో పుస్తి ముడుపుకట్టుకొనే నష్టములకు ముడుపు 1కి మూడు రూపాయలు చొప్పున తప్పు యిచ్చుకోవలసినది.

1. బ్రాహ్మణుల పెండ్లిండ్లకు అందలములు, పల్లకీలు, తురంగములు.
2. క్షత్రియులు " " " "
3. వైశ్యులు " " " "
4. శూద్రుల పెండ్లిండ్లకు పై విధముగనే నడుచును.

ఈ శూద్రజాతుల వ్యవహారమే ఇతరజాతులకు నిర్ణయము.

5. పల్లెవాళ్లు పెండ్లిండ్లకు పల్లకీలు, తురంగములు.
6. అరవకులం గొల్లవారి " " "
7. కుమ్మరి గుండమ్మా సంతతి " " "
8. పంచాంగం ఆయుదు విధములవారికి దీవెగలు బుషులు శాపమున్నందున నొప్పలేదు. " "
9. సాలెవారి పెండ్లిండ్లకు పల్లకీలు తురంగములు.
10. తెలుకులవారి " " "
11. చాకలి } వారి " లేదు లేదు
12. మంగలి }
13. భిక్షుజంగమువారి " " "

14. చిత్రకారులు శోభనాలకు సరఫరాయిచ్చిన పంచవన్నెలు, మహానాటి వారికిచ్చిన తెల్లగుఱ్ఱము, పేటిరుమాల, సుల్తాను భాషికము గలదు.

		పల్లకీలు	తురంగములు.
15. ఎఱుకలవారి	పెండ్లిండ్లకు	లేదు	లేదు.

16. మాలవాండ్ల పెండ్లిండ్లకు తురంగము – లేదు.

17. మాదిగవాండ్ల పెండ్లిండ్లకు యముకుమొక్క వాహనముగలదు. మూడు కొంగుల పుల్లడకలదు. మూడు స్తంభముల పందిలికలదు. బొమ్మ తప్పెటకలదు. ఊరికి పుత్తరపువైపున ఊరేగింపుకలదు. భూమిమీద అవిరేణి కలదు.

ఈ పద్ధతి పదునెనిమిది జాతులలో జన్మమైనవారి కెల్లా కలదు. యీ ప్రకారాన యీ హద్దులు మహానాటిలో ముగ్గురు రాజులును, ఏబదియారు దేశాలును మంత్రి మహానాడు కులాల హద్దునుతీర్చిన తీర్పును, యీ ప్రకారాన నోట్లు, సీమశాలతో చేసిన హద్దులు. యీ హద్దులుతప్పి యే దేశమందు ఎవరునడచినా ఆ దేశానికి అనర్థమువచ్చును.

ఇందుకు వ్యతిరేకముగా జరిగించే పక్షమున మహానాటివారు ఏ చొప్పున జరిగించినా, అందుకు అడ్డముపెట్టే అధికారులులేరని తెలియవలసినది. పై వ్రాసిన ప్రకారము కులాచారములచొప్పున జరిగించగలందులకు యీ ఫర్మనా

వ్రాయించి దయచేయించడమయినది. అక్షయనామ సంవత్సర చైత్ర॥ శు॥ ౧౦ ఇందువాసరము.

పార్షీ మొహరున్నది – పాదుషాగారి పారషీ దస్కతున్నది.

పై శాసనముల యాధారమువలన 15 శతాబ్దములందు ఈ తెనుగు దేశమునందు జనులలో ఏవిధమైన కట్టుబాటులు వుండినవో కొద్దికొద్దిగా తెలియుగలము.

ఈ బలిజవారియందు ఆంధ్రదేశస్థులు బలిజవారనియు, ద్రవిడదేశస్థులు గౌరవులనియు విభజింపఁబడియున్నారు. ఈ రెండు తెగలవారును ఒక్కటేయని తెలియుచుండ నీవిధముగా విభజింపఁబడుట అతి ప్రసంగమని యొక్కి చెప్పఁగలము. ఇకనైనను మన ప్రభుత్వమువారు ఈ విషయమై దిద్దుకొందురుగాక!

పందొమ్మిదవ ప్రకరణము.

పేట బలిజవారి యందుగల శాఖలనుగూర్చి వ్రాయుచున్నారము:—

లింగబలిజలు (లింగాయితులు) వీరు ఆదిలో శైవులుగా నుండిరి, తరువాత వైష్ణవులైరి. ఈ విధముగా వైష్ణవులుగా శ్రీరంగపట్టణము, మైసూరు మున్నగు ప్రదేశము

లందుండు కాలములో, అచ్చుట నాసమయము ప్రబలముగా నున్న శైవులనుజూచి తిరిగి శైవులైరి. ఈ మతస్థులందు లింగ పూజ చేయువారికి జంగములనియు, కృషి చేయువారికి రెడ్లు అనియు, వర్తకము చేయువారికి ఖండమువారనియు, ఉద్యోగము చేయువారికి నాయుడు అనియు నామములు కలవు. ఈ లింగబలిజలు గడ్డమును, శిరమును క్షౌరము చేసుకొనరు. బ్రాహ్మణుల గృహములలో సున్నమైనను తినరు.

మరియొక విధమెట్లనగా:— చంద్రవంశ క్షత్రియ ఆంధ్రచాళుక్య విజ్జలరాజు తన మంత్రియగు బసవయ్య చెల్లెలు పద్మావతిని వరించెను. ఈ పద్మావతి పుత్రులందరును లింగాయిత మతస్థులే యగుచుండిరి. అప్పటినుండి ఈ మతము వృద్ధియైనదని కొందరు చెప్పుచున్నారు. తండ్రియైన విజ్జలరాజు జైనమతమును, పుత్రులు మేనమామయైన బసవయ్య స్థాపించిన లింగాయిత మతమును అవలంబించిరని తెలియుచున్నది. ఇది అకాలమున సహజముగనే యుండును. ఈ కాలమందును శూద్రులందుకూడ శైవమతస్థులు కొందఱు వైష్ణవ మతస్థులైన శూద్రులతో సంబంధము చేయుచునే యున్నారు. దీనికంటె మఱొక అన్యాయము కలదు:— అదేదన సిలోన్ (లంక) నివాసులందనేకులు క్రైస్తవులుగను, హిందువులుగ నున్నారు. వీరియందును ఒకరొకరికి పరస్పరము సంబంధములు గలవు.

ఈ విధముగనే ఆ కాలమునకూడ జైన, బౌద్ధ, శైవ వైష్ణవ, మతస్థులందనేకులు పరస్పరము సంబంధములు చేయుచుండిరని స్పష్టమగుచున్నరి. ప్రతాపరుద్రుడు కూడా తండ్రి యనుసరించిన జైనమతమునువిడచి తల్లి యనుసరించిన వైష్ణవమతము నవలంబించెననియును, చాళుక్య విమలాదిత్యుడు చోళరాజపుత్రిని వివాహము చేసుకొనెననియును, తంజావూరి అచ్యుతప్ప నాయుడు పాండ్యరాజపుత్రిని పరిణయమాడెననియును, నీగ్రంథమునందే తెలిపియున్నారము. కావున నట్లు పరస్పరము సంబంధములు చేసికొనుట ఆశ్చర్యముకానేరదు.

ఖండిబలిజవారు.

మధురను పరిపాలించిన విశ్వనాథనాయుడుగారి పుత్రుడు కృష్ణప్పనాయుడుగారు లంకమీదికి దండెత్తి ఆదేశము నోడించి ఖండియందు తమ సంస్థానమును స్థాపించిరి. అప్పటినుండి వీరికి ఖండిబలిజవారని నామముకలిగెను. వీరు తంజావూరు మున్నగు ప్రదేశములందుండి కన్యకలను గైకొనుచుండిరి. వీరి గృహనామము చింతలపురియట. వీరు కాశ్యపగోత్రీయులు. వీరెల్లరును క్షత్రియులవలెనే యజ్ఞోపవీతమును ధరింతురు. వీరి స్త్రీలెల్లరును అంతఃపురమందేయుందురు. వీరియందనేకులు తిరునల్వేలి, మధుర, నాగపట్టణము, తంజావూరు, తిరుచినాపల్లి, మున్నగుప్రాంతములలో గలరు. వీరివంశమువారి కందరికిని ''సింహళమహారాజు'' అను బిరుదముగలదు. వారి వారి నామముల చివర

వచ్చుచుండును. వీరియందనేకులు సర్కారువారిచ్చు ఉపకార వేతనములను పొంది బ్రతుకుచున్నారు. కృష్ణగిరి, కావేరిపట్నము, డెంకణికోట, పెణ్ణాగరం, వేలూరు, కాయకోట, కుందనపల్లి, ఈరోడ్డు, సత్యమంగలం, కోయముత్తూరు, ముద్దనూరు మున్నగు స్థలములందు నివసించుచున్నారు.

ఒప్పన బలిజవారు.

ఈ ఒప్పనబలిజవారు విజయనగరపు సంస్థానపు భుజబల రాయలవంశమున చేరినవారు. ఈ సంస్థానము శ్రీరంగపట్టణమునకు పోయినతర్వాత బైటి పరగణాలయందు కిస్తీ వసూలుచేయు (ఒప్పనము) ఉద్యోగమునందు వీరు సత్యముగా ప్రవర్తించుచుండిరి. అప్పటినుండి వీరికి యీపేరు కల్గెను. వీరియందనేకులు యోధులు. అందువలన వీరికి రాతులనికూడా పేరుకల్గెను. వీరెల్లరును ప్రథమమున విద్యాబుద్ధులుగలవారై మంచిస్థితియందుండిరి. వీరి స్త్రీలందఱును రాణివాసముండేయుండిరి, వీరియందలిస్త్రీలకు పగటియందైనచో పరపురుషులు చూచెదరని రాత్రియందే వివాహములు చేయుచుండిరి. కొందఱిపుడును వివాహసమయములందు భుజబలరాయలు, కృష్ణదేవరాయలు, మున్నగు తమ పూర్వులను కులదైవముగా భావించి పూజించుచున్నారు. వీరియందనేకులు విద్యావిహీనులైనందుచేత తమకుల గోత్రములనైన నెరుగక పత్రము మున్నగువానిలో రాతుజాతి, రాతుకులము అని వ్రాసెదరు. ఇప్పుడు కోయముత్తూరు,

సేలం, శెవ్వాపేట, ముసిరి, పుదుకోట, నిమ్మలగుడి, మన్నారుగుడి, కుంభకోణము, శ్రీవిల్లిపుత్తూరు, మధుర మున్నగు ప్రదేశములలో నివసించుచున్నారు.

చిత్రాల బలిజవారు.

వీరు విజయనగర సంస్థానములందు చిత్రపటములు వ్రాయుచు, వస్త్రములకు రంగుచేయుచు, శిల్పవిద్యానిపుణులై యుండిరి.

ముసుకు బలిజవారు.

విజయనగరమున మహమ్మదీయులు ప్రవేశించిన కాలమున వీరి స్త్రీలు ముసుకు బెట్టుకొని రహస్యముగా దాగియుండిరి, అందువలన వీరికీ పేరుకల్గెను. వీరెల్లఱును విజయనగర సంస్థానాధిపతియగు జగదేవరాయల వంశమువారు. వీరు తమ పూర్వచంద్ర వంశాచార ప్రకారముగనే శుభాశుభ కార్యములను నిర్వహించుచున్నారు. పెండ్లి సమయమున ముఖమునకు బాషికములను గట్టక పుష్పబాషికములనే కట్టుచున్నారు. వీరియందు మూతకమ్మల బలిజవారని ఇంకొక తెగవారు కలరు. వేక మ్రానితో జేసిన కమ్మలను ధరించుటవలన ఈపేరు వీరికి కల్గినది.

వీరియందు రాణావారు, కూలియమువారు, రఘురాతువారు, కుప్పాలవారు, బండివారు, కఠారివారు, సెల్లంకలవారు, మడికలవారు, ఆకులవారు, సామిసెట్టివారు, మేడిసెట్టివారు, అంకిసెట్టివారు, గొల్లువారు, పుంకాలవారు, శ్రీగిరివారు, రాజులవారు, బియ్యపువారు, చాగరపువారు,

అరిగిరివారు, సింగమువారు, కుంపిణివారు, మంత్రివారు అను గృహనామములగలవారు శ్రేష్ఠులు.

వీరు పాలగోత్రము, అక్షంతలగోత్రము, విష్ణువర్ధన గోత్రము మున్నగు గోత్రములందు కలసినవారు.

వీరు చిత్తూరు, గూడలూరు, సేలం, ధర్మపురి మున్నగు స్థలముల నున్నారు.

ఇరువదవ ప్రకరణము.

పెరిక బలిజవారు.

కమ్మవారు పంటబెట్టు ధాన్యమును పెరికయందు వేసి విక్రయించెడివారు. కావున వారికీపేరు వచ్చినది. ప్రథమమున క్షత్రియకుల సంహారియగు పరశురామునకు భయపడి తలదాచు కొనుటకై దక్షిణ దేశమునకు పారివచ్చినవారు కావున వీరికి పిరికివారని పేరుగల్గినదని కొందఱు అనుచున్నారు. వీరు వివాహ కాలమున పెరికయందు కసువును పూరించి ఆ సంచిపైగా విచిత్రములుగా వ్రాసి దానికి పూజించిన పిమ్మటనే వివాహము చేసెదరు. వీరికి సప్తపది లేదు. వీరు ప్రథమమున ఉప్పు మున్నగునవి పెరికలపైగా వేసికొని విక్రయించుచుండి క్రమముగా జమీందారులైరి. విశాఖ పట్టణములోని గజపతి రాయలను బిరుదుగలవారును, మఱికొందఱు జమీన్ దార్లును పెరికబలిజ వంశమువారే. వీరికి తెనుగు జిల్లాయందు బాబుగారు, వజీరుగారు, రావుగార్లు మున్నగు పట్టపుపేర్లు వున్నవి. చెన్నపురి మున్నగు స్థలములలో ఈ శాఖవారికి నాయుడుగారను పట్టపుపేరు కలదు.

పత్తి బలిజవారు.

వీరు ప్రథమమున విజయనగరములోనుండి దక్షిణ దేశమునకు వచ్చిరి. అధికముగా పత్తి వ్యాపారము చేయుచుండువారగుటచే పత్తిబలిజ వారైరి.

కన్నడ బలిజవారు.

వీరును ఆదిలో విజయనగర సంస్థానమునుండి వచ్చిరి. వీరిది మొదట వైష్ణవమతము. కాని వీరువచ్చినచోట అధికముగా నున్న శైవమతమునే అవలంబించిరి. వీరు బళ్లారి, మైసూరు మున్నగు ప్రాంతములలో కలరు. వీరు కన్నడమును మాటలాడుటచే కన్నడ బలిజలైరి. వీరిలో ఎద్దు కన్నడి, ఎనుమ కన్నడి మున్నగు శాఖలుగలవు.

ఉప్పు బలిజవారు.

వీరును ప్రథమమున విజయనగరము మున్నగుచోట్లనుండి దక్షిణమునకువచ్చినవారు. ఉప్పునమ్మువారు కాన ఉప్పుబలిజవారైరి. చెన్నపురి, చెంగల్పట్ మున్నగు స్థలములలో కలరు.

జనప బలిజవారు.

వీరు విజయనగర సంస్థానమువారికి కావలసిన వస్త్రములను తెచ్చి యిచ్చుచుండిరి. అందువలన వారికాపేరు కల్గెను. వీరికి పుష్పాల బలిజవారనే మరొక పేరుకూడ కలదు. జనపనారచే గోతములు చేయుటచేతనే వారికి జనప వారను పేరువచ్చెను. దక్షిణమున కొందరు అరవమునే సంభాషించు చున్నారు. ఇప్పటికిని వీరు తక్కువస్థితిలో నున్నారు. వీరికి శలువు సెట్టి వారను ఇంకొక పేరుగలదు.

ఓడ బలిజవారు - వలస బలిజవారు.

విజయ నగర సంస్థానమువారికి ఓడలను సిద్ధముచేసి నదిని దాటించు చుండువారు కావున వీరికాపేరు గల్గెను. వీరియందు వలసబలిజలని యొక శాఖగలదు. వారు యితర దేశములకుబోయి అచ్చటి వస్తువులను తీసుకొనివచ్చి సంస్థానము వారి కిప్పించు చుండువారగుటచే వారి కాపేరు కలిగినది.

కోయిలడి బలిజవారు.

పూర్వము విజయనగర ప్రభువు చేవప్ప నాయఁడుగారు తంజావూరుకు వచ్చినపుఁడు వారితోఁడ వచ్చినవారు. వీరు దక్షిణ దేశమున నుండుటచే అఱవభాష మాటలాడువారైరి. దానికి తగినటులనే ఆచార వ్యవహారములను కూడా మార్చుకొనిరి.

పూందమల్లి బలిజవారు.

వీరు పూర్వము విజయనగర రాజులకు ప్రతినిధులై దక్షిణదేశమునకు వచ్చినవారు. ఇపుడు వీరు తోటపైరు పెట్టి బ్రతుకుచున్నారు

శెట్టిబలిజవారి ఆదిచరిత్ర.

వీరు 24 గు రింట్లవా రనుచుందురు ఎట్లన:—పృథ్వీశుఁడను రాజు అంధకాసురుని బాధకోర్వలేక శివునికడకు బోయి మొఱబెట్టుకొనెను. అపుడా శివుఁడు అంధకాసురుని చంపి రాక్షసుని కపాలమును త్రాసుతట్టగాను, వెన్ను ఎముకను త్రాసుకోలగను, నరములను దారములుగను చేసి

యిచ్చి వ్యాపారముచేసి జీవించుమని చెప్పెను. అట్లు పృథ్వీశుఁడును వ్యాపారము చేయుచుండెను. వీరికి సంతానము లేనందుచే పుత్రకామేష్టి యాగము చేయగా నందువలన సీతనిభార్యయగు సుజనాథకు 23 పుత్రులు కలిగిరి. వీరియందు ఇద్దరు దేశాధిపతులైరి. మిగిలిన 22 గురును మంత్రులైరి. ఈ విధముగా రాజ్యము చేయు సమయమున చోళరాజు వీరిని చూచి మీరు ఓడలను సిద్ధముచేసుకొని మళయాళమునకు పోయి వ్యాపారముచేయుఁడని చెప్పెను. వీరు నట్లెయని ఓడలను సిద్ధముచేసికొని దక్షిణ సముద్రమార్గమున మళయాళమునకు చేరి వ్యాపారము చేయుచుండ- దేశపుచేరరాజు చంపబడెను. తరువాత చేరరాజు కూతురగు "శిరోమణి" రాజ్యమునకు వచ్చెను. ఇంతేగాక పాండ్యరాజుచే తరుమగొట్టబడినట్టి కాపులను ఈ సెట్టిబలిజలు రక్షించుచుండిరి. దానికి పాండ్యుడు ఓర్వలేక వీరి తలలను నరికించెను. కామాక్షీ దేవియొక్క వరముచే తిరుగా వారికి వారి శిరము లతుకుకొనినవి. ఎల్లరును జీవించిరి. పిమ్మట గుజరాతి దేశమునకుపోయి గురుగోవిందునితో నెదిరించి యుద్ధముచేసి గురుగోవిందుని సంహరించి వానిపుత్రికల నుంపుడుకత్తెలగా నుంచుకొని స్వదేశమునకు వచ్చిరి. వారి పత్నులు మనసొప్పక నగ్నిప్రవేశమైరి. పిమ్మట కామాక్షీ దేవి యనుగ్రహముచే మరల బ్రతికిరి. ఈ హేతువు వలననే కామాక్షీ దేవి వీరికి కులదైవమైనది, ఇంతేగాక చోళుఁడు వీరికన్యకను అడుగగా, వీరు బంగారుతో నొక విగ్రహమును

చేయించి కామాక్షీదేవి ప్రసాదముచే జీవమును కలిగించి దానిని చోళునికిచ్చిరి. అందువలననే వీరికి కామాక్షీదేవి కులదైవ మైనది.

ఉపసంహారము

ఈ విధముగా మాకు లభించిన గ్రంథములు పరిశీలించి సాధ్యమైన వరకును వివరముగా వ్రాసితిమి. ఈ గ్రంథమునకు ఏవైన విమర్శకులైనను దీని కుపయుక్తములగు గ్రంథములుకాని, శాసనములుకాని, తమకు దొరకిన వంశావళులగాని పంపగోరుచున్నారము. ఇంకను చేర్పవలసినవి యున్నచో మీరు పంపు విషయములను సేకరించి ద్వితీయ ముద్రణమున వాటిని ప్రకాశింప చేయుదుము. ఇక నీ లేఖిని నుపసంహరించు కొనుచున్నారము.

బలిజ వంశేతిహాసము

సమాప్తము.



This "Balija Vamsethihasam"

history book written and publised in 1951,

by Sri Alanduru Rajamannaru Nayudu garu,

Deepak patrikadipathi,

Nellore.

copy collected by

polisetty sathi rayudu,

challapalli,

East Godavari District